

నోరెత్తితే నోటీస్
పంపించడమే కూటమి పాలన

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక



"నా కుటుంబ సభ్యులపై బీఆర్ఎస్
అనేక ఆరోపణలు చేసింది.

సంపుటి : 03 సంచిక : 273 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, శనివారం 15-11-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## ఇప్పటి వరకు
# రూ.12వేల కోట్ల పెట్టుబడులు

### మేము సిద్ధం.. మీరూ రండి: జగన్‌కు మంత్రి కందుల సవాల్

పర్యాటకంలో 98
సంస్థలతో ఒప్పందాలు

రాష్ట్రంలో సీఎం చంద్రబాబు చేతులు
మీదుగా పలు అభివృద్ధి
కార్యక్రమాలకు శ్రీకారం
చుడుతున్నారు.

పేదల కోసం నిర్మించిన
3 లక్షల ఇళ్లకు గృహ ప్రవేశాలు
నిర్వహించారు.



రాష్ట్రంలో సీఎం చంద్రబాబు చేతులు మీదుగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారు. పేదల కోసం నిర్మించిన 3 లక్షల ఇళ్లకు మిగతా 2లో

### చంద్రబాబు ఒక విజనరీ సీఎం.. ఏపీలో పుట్టిన ప్రతి బిడ్డ అదృష్టవంతుడే



గ్లోబల్ ట్రేడ్ గేట్‌వేగా విశాఖపట్నం అభివృద్ధి చెందుతోందని ప్రశంస

ఢిల్లీలోని 'భారత్ మండపం' తరహాలో 'ఆంధ్రా మండపం' నిర్మాణానికి సిద్ధం

2047 నాటికి స్వర్ణాంధ్ర, సుసంపన్న భారత్ లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని వెల్లడి

విశాఖ వేదికగా జరుగుతున్న సీఐఐ భాగస్వామ్య సదస్సులో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయెల్ ప్రసంగించారు. ఏపీ సీఎం చంద్రబాబు కేవలం రాష్ట్ర అభివృద్ధి గురించి మిగతా 2లో

# ఇది ప్రజా విజయం

### బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ జగన్

నియోజకవర్గాల్లో నిరసన
ర్యాలీలకు విశేష స్పందన

వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు,
మాజీ సీఎం వైఎస్ జగన్

మెడికల్ కాలేజీల
ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా
ప్రజల చరిత్రాత్మక ఉద్యమం



నేడు బాలల దినోత్సవం. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్.. బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వైఎస్ జగన్ ట్విట్టర్ వేదికగా..'నాణ్యమైన విద్య, ప్రపంచానికి పరిచయంతో మిగతా 2లో

# రిగ్గింగ్ చేసి గెలిచిన కాంగ్రెస్



- జూబ్లీహిల్స్‌లో రౌడీయిజంతో ఉప ఎన్నిక జరిగిందని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత ఆరోపించారు.
- ప్రజాస్వామ్యంలో అప్రజాస్వామ్యంగా జరిగిన ఎన్నిక ఇది అని ఆమె అభివర్ణించారు.
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపొందారు

జూబ్లీహిల్స్‌లో రౌడీయిజంతో ఉప ఎన్నిక జరిగిందని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత ఆరోపించారు. మిగతా 2లో

జూబ్లీహిల్స్‌లో బీజేపీ, బీఆర్ఎస్ కలిసి పనిచేశాయి.

గాంధీభవన్‌లో హస్తం నేతల సంబరాలు

24,658 ఓట్ల మెజార్టీతో నవీన్ యాదవ్ ఘన విజయం

తొలి రౌండ్ నుంచి చివరి రౌండ్ వరకు కాంగ్రెస్ ఆధిపత్యం

ఈసీ నుంచి వెలువడాల్సిన అధికారిక ప్రకటన

జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించారు. ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ 25వేల మెజార్టీతో విజయం సాధించింది.

ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత రెండో స్థానంలో నిలిచారు.

ఇక, మూడో స్థానంలో ఉన్న బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి డిపాజిట్ కోల్పోయారు.

ఎన్నికల కౌంటింగ్ ప్రారంభమైన సమయం నుంచి నవీన్ యాదవ్ ముందంజలోనే కొనసాగడం విశేషం.

జూబ్లీహిల్స్ గెలుపుతో సీఎం రేవంత్ రెడ్డి ఇమేజ్ పెరిగింది.

జూబ్లీహిల్స్‌లోని అన్ని డివిజన్లలో రేవంత్ రెడ్డి విస్తృతంతా ప్రచారం చేశారు.




### మాగంటి సునీతపై నవీన్ యాదవ్ జయకేతనం
### కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు 25వేల మెజార్టీ
### బీజేపీ అభ్యర్థి దీపక్‌కు డిపాజిట్ గల్లంతు
### తగ్గేదేలే 2028లో 100కు పైగా సీట్లు అంటూ ప్లకార్డులు

జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించారు. ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ 25వేల మెజార్టీతో విజయం సాధించింది. ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత రెండో స్థానంలో నిలిచారు. ఇక, మూడో స్థానంలో ఉన్న బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి డిపాజిట్ కోల్పోయారు. ఎన్నికల కౌంటింగ్ ప్రారంభమైన సమయం నుంచి నవీన్ యాదవ్ ముందంజలోనే కొనసాగడం విశేషం. మరోవైపు.. జూబ్లీహిల్స్ గెలుపుతో సీఎం రేవంత్ రెడ్డి ఇమేజ్ పెరిగింది. మిగతా 2లో

### రాజ్యాంగ భద్రత కల్పించాకే 'స్థానికం' నిర్వహించాలి



- బీసీలకు కల్పించిన 42శాతం రిజర్వేషన్లను రాజ్యాంగ బద్ధంగా అమలు చేసిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ జేఏసీ చైర్మన్, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు.
- పార్టీల పరంగా 42శాతం రిజర్వేషన్లు బీసీలకు అవసరం లేదని చట్టబద్ధంగానే అమలు చేయాలని ఆయన కోరారు.
- రిజర్వేషన్లను అడ్డుకుంటే బీసీ వ్యతిరేకులకు తగిన గుణ పాఠం చెబుతామని ఆయన హెచ్చరించారు

హైదరాబాద్: బీసీలకు కల్పించిన 42శాతం రిజర్వేషన్లను రాజ్యాంగ బద్ధంగా మిగతా 2లో

### ఉక్రెయిన్ రాజధాని కీవ్‌పై రష్యా క్షిపణుల వర్షం



కీవ్‌లోని దాదాపు
అన్ని జిల్లాలపై
క్షిపణుల వర్షం

విద్యుత్, నీటి
సరఫరాకు తీవ్ర
అంతరాయం

ఉక్రెయిన్ రాజధాని కీవ్‌పై రష్యా మరోసారి విరుచుకుపడింది. ఉదయం నగరంపై క్షిపణులు, డ్రోన్లతో భీకర దాడికి పాల్పడింది. ఈ 'భారీ దాడి'లో కీవ్‌లోని దాదాపు మిగతా 2లో

### భారత్‌కు అమెరికా అవసరం లేదు: మార్కో రూబియో

దేశ రాజధాని ఢిల్లీలోని
ఎర్రకోట బాంబు
సంచలనంగా మారింది

తాజాగా ఢిల్లీ పేలుళ్ల ఘటనపై
అమెరికా విదేశాంగ మంత్రి
మార్కో రూబియో సంచలన
వ్యాఖ్యలు చేశారు.



దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట బాంబు సంచలనంగా మారింది. తాజాగా ఢిల్లీ పేలుళ్ల ఘటనపై అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో సంచలన వ్యాఖ్యలు చేశారు. మిగతా 2లో

### 'బంగ్లా'లో మళ్లీ హింస.. భయం గుప్పిట్లో ఢాకా

పొరుగుదేశం బంగ్లాదేశ్
బాంబులతో దద్దరిల్లుతోంది.

ఇది 2024లో
చోటుచేసుకున్న విద్యార్థి
నిరసనలను తలపించింది.



ఢాకా: పొరుగుదేశం బంగ్లాదేశ్ బాంబులతో దద్దరిల్లుతోంది. పదవీచ్యుత రాలైన ప్రధాని షేక్ హసీనాపై కోర్టు నుంచి కీలక తీర్పు వెలువడనున్న నేపథ్యంలో గత రెండు రోజులుగా బంగ్లాదేశ్.. కాల్పులు, దేశీయ బాంబు దాడులు చోటుచేసుకుంటున్నాయి. మిగతా 2లో

### 'ఎందుకీ ఆరోపణలు.. ఆధారాలు ఉంటే సిట్ ప్రకటించవచ్చు కదా?'



- తిరుమల లడ్డూ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, వ్యాఖ్యలు ఆధారాల్లేని ఆరోపణలేనని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత వెల్లంపల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు.
- దేవుడ్ని కూడా రాజకీయాల్లోకి లాగటం మంచిది కాదని ఆయన హితవు పలికారు.

తిరుమల లడ్డూ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, మిగతా 2లో

పెట్టుబడుల ఆకర్షణలో ఏపీని అగ్రస్థానంలో నిలుపుతామన్న సీఎం చంద్రబాబు

ఒక్కరోజులో 15కి పైగా సమావేశాలకు హాజరైన చంద్రబాబు

విశాఖ ఆర్థిక రాజధాని అని, ఈ విషయాన్ని సమైక్య రాష్ట్రంలోనే చెప్పామని సీఎం చంద్రబాబు తెలిపారు.

విశాఖలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాము అధికారంలోకి వచ్చి 18 నెలలు అవుతోందని, రూ.8 లక్షల 87 వేల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని ఆయన తెలిపారు.

రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని అధికారంలోకి రాకముందు చెప్పామని, ఇప్పుడు చేసి చూపిస్తున్నామని చంద్రబాబు పేర్కొన్నారు.

20 లక్షల కోట్ల పెట్టుబడులతో 20 లక్షల ఉద్యోగాలు వస్తాయన్నారు.

టూరిజం పరంగా విశాఖ చాలా అభివృద్ధి చెందిందని గుర్తు చేశారు.

దుబాయ్, సింగపూర్ మాదిరిగా విశాఖ డెవలప్‌మెంట్ కావాలని కోరుకున్నారు. ఇది ఆరంభం మాత్రమే.. సాధించాల్సింది చాలా ఉందన్నారు.

నెంబర్ వన్ ఆర్థిక వ్యవస్థగా భారత్ 2047 నాటికి మారుతుందని చంద్రబాబు స్పష్టం చేశారు.

తన విజన్ 2020 ఫలితాలు కనిపిస్తున్నాయన్నారు.

అభివృద్ధి పోటీల్లో తాము ఎప్పుడూ ముందు వరుసలో ఉంటామని చంద్రబాబు పేర్కొన్నారు.

## విశాఖ పెట్టుబడుల సదస్సుకు ముందే
# భారీగా ఒప్పందాలు

### ప్రధాని మోదీ 'వికసిత భారత్' దార్శనికతకు ప్రజలు పట్టం కట్టారు.
### వేగమే వేదంగా పనిచేస్తున్నాం
### గత ప్రభుత్వ హయాంలో వెళ్లిపోయిన కంపెనీల పునరాగమనం



నెంబర్ వన్ ఆర్థిక వ్యవస్థగా భారత్ 2047 నాటికి మారుతుందని చంద్రబాబు స్పష్టం చేశారు. తన విజన్ 2020 ఫలితాలు కనిపిస్తున్నాయన్నారు. అభివృద్ధి పోటీల్లో తాము ఎప్పుడూ ముందు వరుసలో ఉంటామని చంద్రబాబు పేర్కొన్నారు.

విశాఖ ఆర్థిక రాజధాని అని, ఈ విషయాన్ని సమైక్య రాష్ట్రంలోనే చెప్పామని సీఎం చంద్రబాబు తెలిపారు. విశాఖలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాము మిగతా 2లో

### అభివృద్ధి పనులను చూసి జగన్ జీర్ణించుకోలేకపోతున్నారు



- మెడికల్ కాలేజీల వ్యవహారంపై మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి రాద్ధాంతం చేస్తున్నారని మంత్రి సత్యకుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు.
- పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలను నిర్మించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వైసీపీ వ్యతిరేకిస్తూ ధర్నాలు, నిరసనలు, విమర్శలు చేస్తున్న విషయం తెలిసిందే.

మెడికల్ కాలేజీల వ్యవహారంపై మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి రాద్ధాంతం చేస్తున్నారని మంత్రి సత్యకుమార్ మిగతా 2లో

అఖండ భూమి

శనివారం 15-11-2025

## ఉక్రెయిన్ రాజధాని కీవ్‌పై రష్యా క్షిపణుల వర్షం

అన్ని జిల్లాలు లక్ష్యంగా మారాయని, కీలక మౌలిక వసతులు, నివాస భవనాలు ధ్వంసమయ్యాయని నగర మేయర్ విటాలీ క్లిట్ష్కో తెలిపారు. ఈ ఘటనలో కనీసం 11 మంది గాయపడ్డారు.గాయపడిన వారిలో ఐదుగురిని ఆసుపత్రికి తరలించామని, వీరిలో ఒక గర్భిణి కూడా ఉన్నారని అధికారులు వెల్లడించారు. ఒకరి పరిస్థితి అత్యంత విషమంగా ఉందని తెలిపారు. రష్యా దాడుల్లో నగరంలోని తాపన వ్యవస్థలకు (హీటింగ్ నెట్‌వర్క్‌లు) తీవ్ర నష్టం వాటిల్లిందని, దీంతో ఈశాన్యంలోని డెస్న్యాన్స్కీ జిల్లాలోని కొన్ని భవనాలకు తాత్కాలికంగా హీటింగ్ సరఫరా నిలిచిపోయిందని మేయర్ క్లిట్ష్కో వివరించారు. విద్యుత్, నీటి సరఫరాకు కూడా అంతరాయం కలగవచ్చని ఆయన హెచ్చరించారు. కీవ్‌లోని దాదాపు ప్రతి జిల్లాలోనూ ఎత్తైన భవనాలు దెబ్బతిన్నాయని నగర సైనిక పరిపాలన అధిపతి తైమూర్ తకచెంకో సోషల్ మీడియాలో పేర్కొన్నారు.2022లో పూర్తిస్థాయి యుద్ధం ప్రారంభించిన రష్యా, ఇటీవలి నెలల్లో ఉక్రెయిన్‌లోని ఇంధన సౌకర్యాలు, రైల్వే వ్యవస్థలతో పాటు నివాస ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని దాడులను తీవ్రతరం చేసింది.

## భారత్‌కు అమెరికా అవసరం లేదు: మార్కో రూబియో

ఇది ముమ్మాటికి ఉగ్రదాడే అని తెలిపారు. ఈ ఘటనపై దర్యాప్తు నిర్వహించడంలో భారత్‌కు ఎవరి సాయం అవసరం లేదు.. అధికారుల పనితీరు ప్రశంసనీయం అని కొనియాడారు.అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో బుధవారం కెనడాలో జరిగిన జీ-7 విదేశాంగ మంత్రుల సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం మార్కో రుబియో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన.. పేలుడుకు సంబంధించి దర్యాప్తునకు సాయం చేసేందుకు తాము ముందుకొచ్చామని, కానీ ఆ అవసరం భారత్‌కు లేదని వ్యాఖ్యానించారు. భారత అధికారులు అసాధారణమైన వృత్తి నైపుణ్యంతో దర్యాప్తు చేస్తున్నట్లు కనిపిస్తోంది అంటూ వ్యాఖ్యలు చేశారు.ఇక, కెనడాలో జరగుతున్న జీ-7 సమావేశాల సందర్భంగా భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, మార్కో రూబియోతో భేటీ అయ్యారు. ఇరువురి మంత్రులు అనేక ద్వైపాక్షిక, ప్రపంచ సమస్యలపై చర్చించారు. ఢిల్లీ పేలుడు విషయం కూడా వారు చర్చించినట్లు.. రూబియోతో భేటీ గురించి జైశంకర్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు.ఇదిలా ఉండగా.. ఢిల్లీలోని ఎర్రకోట పేలుడు ఘటనలో 12 మంది మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో గాయపడిన మరో 17 మందికి లోక్ నాయక్ జయప్రకాశ్ నారాయణ్ ఆస్పత్రి (%ాచీఖీ% హాస్పిటల్) ఆస్పత్రిలో చికిత్స అందుతోంది. ప్రధాని నరేంద్ర మోదీ, ఢిల్లీ సీఎం రేఖా గుప్తా.. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించిన విషయం తెలిసిందే.

## ‘బంగ్లా’లో మళ్లీ హింస.. భయం గుప్పిట్లో ఢాకా

ఇది 2024లో చోటుచేసుకున్న విద్యార్థి నిరసనలను తలపించింది. నాడు జరిగిన హింసాకాండలో 500 మందికి పైగా విద్యార్థులు, ప్రజలు మృతిచెందారు.రాజధాని ఢాకా గురువారం పటిష్టమైన కోటగా మాదిరిగా మారింది. హసీనాకు చెందిన ‘అవామీ లీగ్ ’ ఢాకా లాక్‌డౌన్‌కు పిలుపునివ్వడంతో అటు పోలీసులు, ఇటు బోర్డర్ గార్డ్ బంగ్లాదేశ్ (బీజీబీ) సభ్యులు పెద్ద సంఖ్యలో మోహరించారు. ఢాకా ఎంట్రీ పాయింట్ల వద్ద బహుళ చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. పోలీసులు ప్రజా రవాణాను అణువణువునా తనిఖీ చేస్తున్నారు. స్థానిక మీడియా నివేదికల ప్రకారం ఢాకాలోని రద్దీగా ఉండే రోడ్లలో నిశ్శబ్దం నెలకొంది.బంగ్లాదేశ్ మాజీ ప్రధాని హసీనా, ఆమె సహాయకులపై మానవత్వానికి వ్యతిరేకంగా జరిగిన నేరాల కేసులో నేడు (నవంబర్ 13)న అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ (ఐసీటీ) తీర్పు వెలువరించనుంది. ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్‌లో భద్రతను కట్టుదిట్టం చేశారు. గత ఏడాది ఆగస్టులో భారతదేశానికి చేరుకున్న హసీనా పలు అభియోగాలను ఎదుర్కొంటున్నారు. వాటిలో హత్య, కుట్రతో పాటు పలు ఆరోపణలున్నాయి.కాగా తాజాగా జరిగిన అల్లర్లలో నిరసనకారులు బ్రహ్మన్‌బారియాలోని ఒక గ్రామీణ బ్యాంకు శాఖకు నిప్పంటించి, అక్కడి ఫర్నిచర్ ధ్వంసం చేశారు. పేదలకు మైక్రో క్రెడిట్ అందించడానికి 1983లో ముహమ్మద్ యూనస్ ఈ గ్రామీణ బ్యాంకును స్థాపించారు. నిరసనకారులు రాజధానితోపాటు చుట్టుపక్కల ప్రాంతాలలో పలు బస్సులను తగులబెట్టారు.

## రిగ్గింగ్ చేసి గెలిచిన కాంగ్రెస్

ప్రజాస్వామ్యంలో అప్రజాస్వామ్యంగా జరిగిన ఎన్నిక ఇది అని ఆమె అభివర్ణించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపొందారు. ఈ నేపథ్యంలో మాగంటి సునీత తనదైన శైలిలో స్పందించారు. ప్రజలను భయపెట్టి ఓట్లు వేయించుకున్నారంటూ కాంగ్రెస్ పార్టీ నేతలపై ఆమె మండిపడ్డారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని విమర్శించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రిగ్గింగ్ చేసి గెలిచిందంటూ తీవ్ర విమర్శలు చేశారు. ఈ ఉప ఎన్నిక నిర్వహణలో ఎన్నికల సంఘం (ఈసీ) విఫలమైందన్నారు. కాంగ్రెస్‌ది అసలు గెలుపే కాదని.. నైతికంగా తానే గెలిచానని ఈ సందర్భంగా మాగంటి సునీత స్పష్టం చేశారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్.. 24, 658 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ప్రతి రౌండ్‌లోనూ కాంగ్రెస్ ఆధిక్యాన్ని ప్రదర్శించింది. ఇక ఈ ఉపఎన్నికలో బీజేపీ డిపాజిట్ గల్లంతయింది.

## రాజ్యాంగ భద్రత కల్పించాకే ‘స్థానికం’ నిర్వహించాలి

అమలు చేసిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ జేఏసీ చైర్మన్, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. పార్టీల పరంగా 42శాతం రిజర్వేషన్లు బీసీలకు అవసరం లేదని చట్టబద్ధంగానే అమలు చేయాలని ఆయన కోరారు. రిజర్వేషన్లను అడ్డుకుంటే బీసీ వ్యతిరేకులకు తగిన గుణ పాఠం చెబుతామని ఆయన హెచ్చరించారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ నీలా వెంకటేష్ ఆధ్వర్యంలో గురువారం బర్కత్‌పుర అరుణా స్టూడియో నుంచి విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. బీసీ సంఘాల నేతలు సి.రాజేందర్, టి.రాజ్‌కుమార్, పగిళ్ల సతీష్, శివయాదవ్, వంశీకృష్ణ, బానాల అజయ్ తదితరులు పాల్గొన్నారు.42శాతం బీసీ రిజర్వేషన్ల సాధనకు ఈ నెల 16న ఇందిరాపార్కు వద్ద న్యాయసాధన దీక్ష నిర్వహిస్తున్నట్లు బీసీ జేఏసీ చైర్మన్, ఎంపీ ఆర్ కృష్ణయ్య పేర్కొన్నారు. గురువారం కాచిగూడ లో 14 బీసీ సంఘాల సమావేశం నిర్వహించారు.

## ‘ఎందుకీ ఆరోపణలు.. ఆధారాలు ఉంటే సిట్ ప్రకటించవచ్చు కదా?’

వ్యాఖ్యలు ఆధారాల్లేని ఆరోపణలేనని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత వెల్లంపల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు. దేవుడ్ని కూడా రాజకీయాల్లోకి లాగటం మంచిది కాదని ఆయన హితవు పలికారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం నుంచి మాట్లాడిన వెల్లంపల్లి.. ‘ లడ్డూ విషయంలో ఏమీ జరగక పోయినా జరిగినట్టు ప్రచారం చేస్తున్నారు. నిజంగా లడ్డూలో కల్తీ జరిగిన ఆధారాలు ఉంటే సిట్ ప్రకటించవచ్చు కదా?, పదేపదే చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ ఎందుకు ఆరోపణలు చేస్తున్నారు?, సిట్‌ను కూడా పక్కదారి పట్టించేలా లోకేష్ ట్వీట్ లు పెడుతున్నారు. రాజకీయాలలోకి దేవుడ్ని లాగవద్దని సుప్రీంకోర్టు కూడా హెచ్చరించింది. అయినా చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ బుద్ధి మారలేదు. ఆలయాల్లో అపచారాలు చేసి హిందూ భక్తుల మనోభావాలను దెబ్బ తీయవద్దు. చంద్రబాబు సర్కార్ పాలనలో భక్తులకు రక్షణ లేదు. ఆలయాలకు వెళ్తే తొక్కిసలాటలో చనిపోతున్నారు. టీటీడీలోనైతే గతంలో జరగనన్ని అపచారాలు జరుగుతున్నాయి.

## అభివృద్ధి పనులను చూసి జగన్ జీర్ణించుకోలేకపోతున్నారు

ఆగ్రహం వ్యక్తం చేశారు.పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలను నిర్మించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వైసీపీ వ్యతిరేకిస్తూ ధర్నాలు, నిరసనలు, విమర్శలు చేస్తున్న విషయం తెలిసిందే. అయితే వైసీపీ విమర్శలకు మంత్రి సత్య కుమార్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను చూసి జగన్ జీర్ణించుకోలేకపోతున్నారని తెలిపారు. కూటమిని విడగొట్టి రాజకీయపబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు.కూటమిని విడగొట్టడం వైసీపీకి ఈ జన్మలో జరగని పని అని హెచ్చరించారు. జగన్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని వ్యాఖ్యానించారు. జగన్ పాలనలో అవినీతి, భూ ఆక్రమణలు, నకిలీ మద్యం దందా కేసుల్లో వైసీపీ నేతలు ఒక్కొక్కరుగా జైలుకు వెళ్తున్నారని మంత్రి సత్యకుమార్ తెలిపారు.

## నోరెత్తితే నోటీస్ పంపించడమే కూటమి పాలన

నోరెత్తితో నోటీస్ పంపడం, ప్రశ్నిస్తే జైల్లో పెట్టడం, నచ్చకపోతే పోలీసులతో కొట్టించడం.. పోలీసులను అడ్డం పెట్టుకుని కూటమి నాయకులు రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్నారని మాజీ మంత్రి సాకె శైలజానాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నో అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఏడాదిన్నరలోనే పూర్తిగా విఫలమైందన్నారు.ఈ ప్రభుత్వం ఐదేళ్ల పాటు కొనసాగడం కష్టమనే నిర్ణయానికి ప్రజలు వచ్చేశారని.. కానీ 15 ఏళ్ల పాటు మేమే అధికారంలో ఉంటామని చెప్పుకునే చంద్రబాబు, పవన్.. పదే పదే ప్రజలను మోసం చేయడం సాధ్యం కాదనే విషయాన్ని వారు గుర్తుంచుకోవాలని హితవు పలికారు. చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో సంపద ఆవిరైపోయిందని, ప్రజల కొనుగోలు శక్తి పడిపోయిందని కాగ్ చెప్పిన మాటలనే ఏడాదిగా వైయస్సార్‌సీపీ చెబుతూ వస్తోందన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయకుండా నెలనెలా రూ. 10 వేల కోట్లు అప్పులు చేస్తున్నార

## “నా కుటుంబ సభ్యులపై బీఆర్ఎస్ అనేక ఆరోపణలు చేసింది.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించారు. గెలుపుపై నవీన్ యాదవ్ స్పందిస్తూ.. తన మీద ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానన్నారు. సీఎం దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కరిస్తానని తెలిపారు. “నా కుటుంబ సభ్యులపై బీఆర్ఎస్ అనేక ఆరోపణలు చేసింది. పదేళ్లలో చేసింది ఏమిలేక...ఏం చెప్పుకోలేక మాపై ఆరోపణలు చేశారు” అని ఆయన వ్యాఖ్యానించారు.“నేను కక్షపూరిత రాజకీయాలు చేయను. అధిక నిధులు తీసుకొచ్చి జూబ్లీహిల్స్‌ని మరింత అభివృద్ధి చేస్తా. అభివృద్ధే నా అజెండా. జూబ్లీహిల్స్ ప్రజలు నన్ను భారీ మెజారిటీతో గెలిపించారు. జూబ్లీహిల్స్ ప్రజలకు పాదాభివందనం” అంటూ నవీన్‌యాదవ్ చెప్పుకొచ్చారు. నన్ను నా కుటుంబం, వ్యక్తిత్వంపై దెబ్బతిస్తూ ఓట్లు ఆడిగారు. అందుకు జూబ్లీహిల్స్ ప్రజలు గట్టి సమాధానం ఇచ్చారు. రిగ్గింగ్,దౌర్జన్యం అనేవి తప్పుడు మాటలు. అధిక బడ్జెట్‌తో జూబ్లీహిల్స్‌ని మరింత అభివృద్ధి చేస్తానని నవీన్ యాదవ్ అన్నారు.

# జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ ఘన విజయం..







జూబ్లీహిల్స్‌లోని అన్ని డివిజన్లలో రేవంత్ రెడ్డి విస్తృతంగా ప్రచారం చేశారు. ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న రేవంత్ రెడ్డి డివిజన్ స్థాయిలో ప్రచారం చేయడం ఏంటని విమర్శలు చేసిన ఆయన పట్టించుకోలేదు. ముఖ్యమంత్రి అయిన తర్వాత రేవంత్‌కు ఇది రెండో విజయం. ‘చివరి నాలుగు రోజులు రేవంత్ ప్రచారంతో కాంగ్రెస్ విజయ అవకాశాలు మరింత మెరుగైనట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అన్ని ప్రధాన పార్టీలు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో అధికార కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ తన సమీప ప్రత్యర్థి, బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై 24,658 ఓట్ల భారీ ఆధిక్యంతో జయకేతనం ఎగురవేశారు. ఎన్నికల సంఘం నుంచి దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.ఓట్ల లెక్కింపు ప్రారంభమైన తొలి రౌండ్ నుంచే నవీన్ యాదవ్ స్పష్టమైన ఆధిక్యాన్ని కనబరిచారు. రౌండ్ రౌండ్‌కూ మెజార్టీని పెంచుకుంటూ తిరుగులేని విజయం దిశగా సాగారు. ఓట్ల లెక్కింపులో ఏ దశలోనూ బీఆర్ఎస్ అభ్యర్థి ఆధిక్యంలోకి రాలేకపోయారు. మొదటి నుంచి చివరి వరకు ఏకపక్షంగా సాగిన ఈ పోటీలో కాంగ్రెస్ అభ్యర్థి విజయం సునాయాసంగా ఖరారైంది.ఈ గెలుపు తెలంగాణలో అధికారంలో ఉన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు నూతనోత్సాహాన్ని ఇచ్చింది. పార్టీ కార్యకర్తలు, నాయకులు సంబరాల్లో మునిగిపోయారు. నవీన్ యాదవ్ గెలుపు దాదాపు ఖాయం కావడంతో కౌంటింగ్ కేంద్రం వద్ద సందడి వాతావరణం నెలకొంది.హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఘన విజయంతో గాంధీ భవన్‌లో సంబరాలు మిన్నంటాయి. కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు మిఠాలు పంచుకుని, బాణాసంచా కాల్చి హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు

# విశాఖ పెట్టుబడుల సదస్సుకు ముందే భారీగా ఒప్పందాలు

అధికారంలోకి వచ్చి 18 నెలలు అవుతోందని, రూ.8 లక్షల 87 వేల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని ఆయన తెలిపారు. రాష్ట్రాన్ని పునర్మిస్తామని అధికారంలోకి రాకముందు చెప్పామని, ఇప్పుడు చేసి చూపిస్తున్నామని చంద్రబాబు పేర్కొన్నారు. 20 లక్షల కోట్ల పెట్టుబడులతో 20 లక్షల ఉద్యోగాలు వస్తాయన్నారు. టూరిజం పరంగా విశాఖ చాలా అభివృద్ధి చెందిందని గుర్తు చేశారు.దుబాయ్, సింగపూర్ మాదిరిగా విశాఖ డెవలప్‌మెంట్ కావాలని కోరుకున్నారు. ఇది ఆరంభం మాత్రమే.. సాధించాల్సింది చాలా ఉందన్నారు. నెంబర్ వన్ ఆర్థిక వ్యవస్థగా భారత్ 2047 నాటికి మారుతుందని చంద్రబాబు స్పష్టం చేశారు. తన విజన్ 2020 ఫలితాలు కనిపిస్తున్నాయన్నారు. అభివృద్ధి పోటీల్లో తాము ఎప్పుడూ ముందు వరుసలో ఉంటామని చంద్రబాబు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించడంలో కూటమి ప్రభుత్వం సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. విశాఖలో పెట్టుబడుల భాగస్వామ్య సదస్సు ప్రారంభం కావడానికి ఒక రోజు ముందే రాష్ట్రానికి పెట్టుబడుల వరద పారింది. ఈ క్రమంలో గురువారం ఉదయం నుంచి రాత్రి వరకు ముఖ్యమంత్రి చంద్రబాబు 15కు పైగా సమావేశాల్లో పాల్గొని, సుడిగాలి పర్యటన చేశారు. తైవాన్, ఇటలీ రాయబారులతో పాటు పలు జాతీయ, అంతర్జాతీయ కంపెనీల ప్రతినిధులతో వరుస భేటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, “పెట్టుబడుల సదస్సుకు ముందే ఈ స్థాయిలో స్పందన రావడం సంతోషకరం. పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన ప్రతి పారిశ్రామికవేత్తకు ధన్యవాదాలు. రాష్ట్రాన్ని పెట్టుబడుల్లో నంబర్ 1 స్థానంలో నిలపడమే మా ధ్యేయం. వేగమే వేదంగా పనిచేస్తున్నాం” అని తెలిపారు.రాష్ట్రంలో ఉన్న అవకాశాలను వివరిస్తూ, “ఏపీకి వెయ్యి కిలోమీటర్ల సుదీర్ఘ తీరప్రాంతం, పోర్టులు, మెరుగైన రోడ్డు, రైలు కనెక్టివిటీ ఉన్నాయి. దీంతో ఏపీ లాజిస్టిక్స్ రంగానికి కేంద్రంగా మారుతుంది. గ్రీన్ ఎనర్జీ, హార్టికల్చర్, ఆక్వా కల్చర్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో అపార అవకాశాలున్నాయి. ఆలోచనలతో వచ్చేవారికి అన్ని విధాలా అండగా ఉంటాం. ‘ఒక కుటుంబం-ఒక వ్యాపారవేత్త’ నినాదంతో ముందుకెళుతున్నాం. ‘స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్’ విధానంతో అనుమతుల్లో ఎలాంటి జాప్యం ఉండదు” అని చంద్రబాబు పారిశ్రామికవేత్తలకు భరోసా ఇచ్చారు.

### గత ప్రభుత్వంలో వెళ్లిన కంపెనీలు వెనక్కి

గత ప్రభుత్వ విధానాలు నచ్చక రాష్ట్రం విడిచి వెళ్లిన రెన్యూ పవర్ వంటి పలు ప్రముఖ సంస్థలు తిరిగి ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడం విశేషం. కూటమి ప్రభుత్వం కల్పిస్తున్న పారిశ్రామిక అనుకూల వాతావరణానికి ఇది నిదర్శనమని విశ్లేషకులు భావిస్తున్నారు. రెండు రోజుల సదస్సులో మొత్తం రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని ప్రభుత్వం అంచనా వేస్తుండగా, తొలిరోజే మూడో వంతుకు పైగా లక్ష్యం నెరవేరడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఇదే కార్యక్రమంలో, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ల కోసం బాలాజీ యాక్షన్ బిల్డ్‌వేర్ సంస్థ రూ.1 కోటి విరాళం చెక్కును ముఖ్యమంత్రికి అందజేసింది.

# ఇప్పటి వరకు రూ.12వేల కోట్ల పెట్టుబడులు

గృహ ప్రవేశాలు నిర్వహించారు.ఇద్దరు లబ్ధిదారులతో కలిసి చంద్రబాబు సైతం గృహ ప్రవేశాల కార్యక్రమంలో పాల్గొన్నారు. అయితే ఆ గృహాలు తమ హయాంలో ప్రారంభమయ్యాయని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. అంతేకాదు సీఎం చంద్రబాబు నాయుడు క్రెడిట్ చోర్ చేస్తున్నారంటూ విమర్శలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వైసీపీ నేతల విమర్శలకు మంత్రి కందుల దుర్గేశ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇ,చ్చారు.క్రెడిట్ చోరీపై జగన్‌తో చర్చకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. CII సమ్మిట్‌లో కీలక ఎంవోయూలు జరగబోతున్నాయని తెలిపారు. బడ్జెట్ ఫ్రెండ్లీ టూరిజంపై దృష్టి పెట్టామని మంత్రి కందుల దుర్గేశ్ పేర్కొన్నారు.పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా, నూతన పర్యాటక పాలసీ 2024-29తో పెట్టుబడిదారులు పెద్ద సంఖ్యలో ముందుకు వస్తున్నట్లు రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేశ్ చెప్పారు. ఇందులో భాగంగా విశాఖలో జరుగుతున్న పెట్టుబడిదారుల భాగస్వామ్య సదస్సులో, ఒక్క పర్యాటక రంగంలోనే 98 సంస్థలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకోనున్నట్టు వెల్లడించారు. సదస్సులో పాల్గొనడానికి గురువారం విశాఖపట్నం వచ్చిన ఆయన గ్రీన్‌పార్క్ హొటల్‌లో విలేకరులతో మాట్లాడారు. విశాఖపట్నం, విజయవాడ, తిరుపతిల్లో ప్రాంతీయ పెట్టుబడిదారుల సదస్సులు పెట్టి ఔత్సాహికులను ఆహ్వానించామన్నారు. ఇప్పటివరకూ సుమారు రూ.12వేల కోట్ల విలువైన పెట్టుబడులు సాధించినట్లు తెలిపారు. సముద్రతీరాన వెల్‌నెస్ సెంటర్లు, ఎకో టూరిజం పార్కుల ఏర్పాటు అంశాల్లో సమూల మార్పులు తీసుకువస్తున్నామని చెప్పారు. మెగా, ఆల్ట్రా మెగా ప్రాజెక్టులతో స్టార్ హొటళ్లు రానున్నాయని మంత్రి తెలిపారు.మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మండల పరిధిలోని గంధసిరి గ్రామంలో వేంచేసి ఉన్న కాకతీయుల కాలం నాటి శ్రీ సుందర మౌలేశ్వరస్వామి పురాతన ఆలయ పునర్నిర్మాణ పనులకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రెండు కోట్ల నిధులు మంజూరు చేశారు.ఈ సందర్భంగా గురువారం గంధసిరి గ్రామంలో ఏర్పాటు చేసిన శంకుస్థాపనకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఆలయ నిర్మాణా శంకుస్థాపన కు వచ్చిన భట్టి విక్రమార్క కు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. గ్రామస్తులు నిర్వహించిన ర్యాలీలో పాల్గొని గుడి వద్దకు చేరుకొని భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. నేను ఆనాడు చేసిన పీపుల్ మార్చ్ పాదయాత్రలో భాగంగా గంధసిరి గ్రామానికి చేరుకోగానే కొంతమంది నాయకులు ఇక్కడ ఉన్న కాకతీయుల కాలం నాటి శ్రీ సుందర మౌలేశ్వరస్వామి పురాతన ఆలయం గురించి చెప్పారు.నేను ఆరోజు మాట ఇచ్చా మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ గుడికి కావలసిన ఏర్పాట్లు చేస్తా అని చెప్పా ఇచ్చిన మాట ప్రకారమే ఈరోజు 2 కోట్లు నిధులు మంజూరు చేశాను. కాంగ్రెస్ పార్టీ వచ్చిన దగ్గర నుంచి ప్రజలకు ఇచ్చే పథకాల గురించి ప్రజలకు మరోసారి వివరించారు. మహిళలు కూరగాయలకు మార్కెట్ కి వెళ్ళాలి అన్నా ఉచిత బస్సులోనే ప్రయాణిస్తున్నారు. ఆనాడు టిఆర్ఎస్ పెద్దలు మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కరెంట్ ఉండదు టిఆర్ఎస్ ఉంటేనే కరెంట్ ఉంటుంది అన్నారు. అసలు రాష్టంలో కరెంటు ఉత్పత్తి చేసిందే కాంగ్రెస్ పార్టీ, రైతులకు ఉచిత కరెంట్ ఇచ్చిందే కాంగ్రెస్ పార్టీ, నిరుపేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత కరెంట్ ఇచ్చిందే కాంగ్రెస్ పార్టీ, టీఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాల పాలనలో నిరుద్యోగులకు చేసింది ఏమీ లేదు.కానీ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే గ్రూప్ 1,గ్రూప్ 2 ఇతర ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్ ఇచ్చి వారికి నియామక పత్రాలు అందజేసింది. రాష్ట్రవ్యాప్తంగా 70 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కల్పించాం. అందుకే నేను చాలా ధైర్యంగా చెప్పగలను ఇవన్నీ కూడా ప్రజా సంక్షేమం కోసం చేసిన కార్యక్రమాలే, మధిర నియోజకవర్గం వ్యాప్తంగా ఎలాంటి సమస్య వచ్చినా మీ బిడ్డగా నేను నిలబడతానని ప్రజల హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,కమిషనర్ ఆఫ్ పోలీస్ సునీల్ దత్, లోకల్ బాడీ కలెక్టర్ శ్రీజ,%ణ=ణూ% పిడి సన్నాసయ్య, అధికారులు, నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.మధిర నియోజకవర్గ వ్యాప్తంగా విద్యాశాఖ మరియు ఇందిరా మహిళా డెయిరీ పై సంబంధిత అధికారులకు సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, కమిషనర్ ఆఫ్ పోలీస్ సునీల్ దత్, లోకల్ బాడీ అడిషనల్ కలెక్టర్ శ్రీజ, అధికారులు పాల్గొన్నారు.మండల పరిధిలోని గంధసిరి గ్రామంలో వేంచేసి ఉన్న కాకతీయుల కాలం నాటి శ్రీ సుందర మౌలేశ్వర స్వామి పురాతన ఆలయ పునర్నిర్మాణ పనులకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రెండు కోట్ల నిధులు మంజూరు చేశారు.ఈ సందర్భంగా గురువారం గంధసిరి గ్రామంలో ఏర్పాటు చేసిన శంకుస్థాపనకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఎలిఫడ్లో ఆలయ నిర్మాణా శంకుస్థాపనకు వచ్చిన భట్టి విక్రమార్కకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. గ్రామస్తులు నిర్వహించిన ర్యాలీలో పాల్గొని గుడి వద్దకు చేరుకుని భూమి పూజ నిర్వహించారు. ఆయన వెంట ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, కమిషనర్ ఆఫ్ పోలీస్ సునీల్ దత్, అధికారులు, నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇది ప్రజా విజయం

పిల్లలు పెద్ద కలలు కనేలా ప్రేరేపిస్తాయి. మనం వారిని ఆ మార్గంలో నడిపించాలి. శక్తివంతమైన, ప్రగతిశీల భారతదేశం కోసం ఆ కలలను సాకారం చేసుకోవడంలో వారి పూర్తి సామర్థ్యాన్ని అన్‌లాక్ చేయాలంటే అందుకు వారికి అధికారం కల్పించాలి’ అని పోస్టు చేశారు. చంద్రబాబు సర్కారు ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రజలు, విద్యార్థులతో కలిసి వైఎస్సార్‌సీపీ నిర్వహించిన ర్యాలీలు గ్రాండ్ సక్సెస్ కావడంపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ర్యాలీలను విజయవంతం చేసిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అన్ని వర్గాల ప్రజలు, ప్రజా సంఘాలు, భావసారూప్య పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇది ప్రజా విజయం అని అన్నారు. ప్రజాభిప్రాయాన్ని గౌరవించి తక్షణమే మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సీఎం చంద్రబాబును డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం రాత్రి సామాజిక మాధ్యమం ‘ఎక్స్’లో పోస్టు చేశారు. ఆ పోస్టులో వైఎస్ జగన్ ఏమన్నారంటే..‘ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు గళమెత్తారు. 175 నియోజకవర్గ కేంద్రాల్లో నిర్వహించిన ర్యాలీల ద్వారా ప్రజలు తమ ఆగ్రహాన్ని, ఆవేదనను, సంకల్పాన్ని స్పష్టంగా వ్యక్త పరిచారు. ర్యాలీల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం.. ప్రభుత్వ రంగంలో విద్య, వైద్య వ్యవస్థలను కాపాడుకోవాలన్న వారి సంకల్పానికి నిదర్శనం. ఆ సంకల్పంతో స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన ప్రజలందరితోపాటు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంస్థలు, మిత్రపక్షాలు.. వివిధ ప్రజా సంఘాలకు హృదయ పూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ ఉద్యమం ప్రజల నిబద్ధతను, సామాజిక న్యాయంపై ఉన్న విశ్వాసాన్ని ప్రతిబింబిస్తోంది. ప్రజలు స్వలాభం కోసం కాకుండా, సమాజ భవిష్యత్తు కోసం నిలబడ్డారు. ‘ తమ బాధ్యత మరిచి, ప్రభుత్వ పెద్దల మాటలు మాత్రమే వింటున్న పోలీసులు నిరసన ర్యాలీలను అడ్డుకోవడానికి అన్ని విధాలుగా ప్రయత్నించినా, ఎక్కడా ప్రజలు ఒక్క అడుగు కూడా వెనక్కు వేయలేదు. ధైర్యంగా, శాంతియుతంగా ర్యాలీల్లో పాల్గొన్నారు. ఇది రాష్ట్రంలో ప్రజాస్వామ్య స్ఫూర్తికి అద్దం పట్టింది. బలవంతంగా ప్రజల గొంతు నొక్కలేమని ప్రజా ఉద్యమ ర్యాలీ మరోసారి నిరూపించింది. ‘ చంద్రబాబు గారూ.. ఇకనైనా ప్రజల మనోభావాలు గుర్తించి, వైద్య కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోండి. ప్రజల సంకల్పాన్ని తక్కువగా అంచనా వేయడం రాష్ట్ర భవిష్యత్తుకు ప్రమాదకరం అవుతుందన్న విషయాన్ని గుర్తించండి. ఈ చారిత్రక ఉద్యమాన్ని విజయవంతం చేసిన అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలతో పాటు, విద్యార్థులు, అన్ని వర్గాల ప్రజలకు మరోసారి నా హృదయ పూర్వక ధన్యవాదాలు. పైగా ఆయనకు అధికారంపైనే తప్ప ప్రజలపై మమకారం లేదు. బిహార్‌కు ఇప్పుడు కొత్త తరహా ఆలోచనలు అవసరం.”.. ఎన్నికల ప్రచారంలో ప్రతిపక్షాల నుంచి ప్రధానంగా వినిపించిన విమర్శలు ఇవి. అయితే ఆ విమర్శలకు ఆయన గ్రాండ్ విక్టరీతోనే చెంప పెట్టులాంటి సమాధానం ఇచ్చారు. నితీశ్ పాలనతో బిహారీలు విసిగిపోయారని.. అందుకే ఆయన్ని తప్పించాలని బీజేపీ తీవ్రంగా ప్రయత్నిస్తోందని, ప్రధాని మోదీ వేరుగా ర్యాలీలు నిర్వహించమే అందుకు నిదర్శనమని.. రాజకీయ ప్రచారం విస్తృతంగా సాగింది ఎన్నికల ప్రచారం సమయంలో. అయితే ఇలాంటి ప్రచారాలను, తనపై వచ్చిన విమర్శలను నితీశ్ కుమార్ ఏనాడూ తిప్పి కొట్టింది లేదు. అయితే.. 74 ఏళ్ల వయసులో ప్రచారంలో చురుకుగా పాల్గొనడం ద్వారా హుందాగా ఆయన వాళ్ల నోళ్లు మూయించారు. టైగర్ అబీ జిందా హై(పులి పని ఇంకా అయిపోలేదు).. తనను తక్కువ అంచనా వేయొద్దంటూ ప్రతిపక్షాలను హెచ్చరిస్తూ వచ్చారు. అంతేకాదు.. ప్రజలే నిజమైన తీర్పు ఇస్తారంటూ ఓ వ్యాఖ్య చేశారు. అదే సమయంలో.. బీజేపీ వ్యవహారంలోనూ ఆయన ట్రిగ్ అయిన దాఖలాలు కనిపించలేదు. అందుకు కారణం లేకపోలేదు. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో జేడీయూ సాధించిన సీట్లు 43. బీజేపీ కంటే 31 సీట్లు తక్కువే. అయినప్పటికీ ప్రాంతీయత, అనుభవం పేరిట నితీశ్‌కుమార్‌కే సీఎం పగ్గాలు అప్పగించింది బీజేపీ. ఆ తర్వాత బీజేపీకి కటీఫ్ చెప్పినా.. మళ్లీ కొంతకాలానికి జట్టు కట్టి సీఎం అయ్యారు. ఈ పరిణామాలన్నీ దృష్టిలో ఉంచుకుని బీజేపీతో ఆయన స్నేహపూర్వకంగా మెదులుతూ వచ్చారు. బీజేపీ చివరిదాకా నితీశ్‌ను సీఎం అభ్యర్థిగా ప్రకటించపోయినా ఆయన నొచ్చుకోలేదు. ఈలోపు.. ఇటు బిహార్ ఓటర్లు మహాఘట్ బంధన్‌లో కీచులాటను సునిశితంగా గమనించారు. చివరకు సుదీర్ఘ నాయకత్వాన్ని గౌరవమిస్తూ ‘సుశాసన్ బాబు’కే ఓటు వేశారు.

## చంద్రబాబు ఒక విజనరీ సీఎం.. ఏపీలో పుట్టిన ప్రతి బిడ్డ అదృష్టవంతుడే

మాత్రమే కాకుండా యావత్ భారతదేశ ప్రగతి గురించి ఆలోచించే దార్శనిక నాయకుడు (విజనరీ సీఎం) అని ప్రశంసించారు. చంద్రబాబు వంటి నాయకుడు ఉన్న ఏపీలో పుట్టిన ప్రతి బిడ్డ అదృష్టవంతుడని, వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని ఆయన కొనియాడారు. ‘స్వర్ణాంధ్ర విజన్ 2047’తో ఆంధ్రప్రదేశ్ సాంకేతికంగా, ఆర్థికంగా మరింత బలోపేతం అవుతుందని పీయూష్ గోయెల్ విశ్వాసం వ్యక్తం చేశారు. విశాఖపట్నం ఒక ‘గ్లోబల్ ట్రేడ్ గేట్‌వే’గా నిలుస్తోందని, స్టీల్ ఉత్పత్తి, ఆక్వా రంగాల్లో ఈ ప్రాంతం ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిందని గుర్తుచేశారు. వాణిజ్య ప్రదర్శనలు, సదస్సుల కోసం ఢిల్లీలో నిర్మించిన ‘భారత్ మండపం’ తరహాలో ‘ఆంధ్రా మండపం’ నిర్మించడానికి కేంద్రం సిద్ధంగా ఉందని ఆయన ప్రకటించారు.2047 నాటికి భారతదేశాన్ని ఒక సుసంపన్న దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని, సాంకేతిక పరిజ్ఞానం ద్వారానే ఈ ప్రగతిని సాధిస్తామని గోయెల్ తెలిపారు. ‘టెక్నాలజీ డెమొక్రటైజేషన్’ విధానంతో టెక్నాలజీని అందరికీ చేరువ చేస్తున్నామని చెప్పారు. భారత్ ప్రవేశపెట్టిన డిజిటల్ చెల్లింపుల విధానాన్ని నేడు అనేక దేశాలు అనుసరిస్తున్నాయని పేర్కొన్నారు. 30 బిలియన్ డాలర్ల పెట్టుబడులతో దేశంలో సెమీ కండక్టర్ పరిశ్రమలను ఏర్పాటు చేస్తున్నామని, 104 శాటిలైట్లను ఒకేసారి ప్రయోగించి సాంకేతిక సత్తా చాటామని అన్నారు.‘వసుధైక కుటుంబం’ అనే భారతీయ భావనకు అనుగుణంగా, కోవిడ్ సమయంలో 110 దేశాలకు వ్యాక్సిన్లు సరఫరా చేసి భారత్ తన గొప్పతనాన్ని నిరూపించుకుందని గుర్తుచేశారు. 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకుని ఆ దిశగా పనిచేస్తున్నామని వివరించారు. స్వేచ్ఛా వాణిజ్యం కోసం వివిధ దేశాలతో ఒప్పందాలు చేసుకుంటూ వాణిజ్య బంధాలను బలోపేతం చేస్తున్నామని, జీఎస్టీ వంటి సంస్కరణలతో ఆర్థిక అభివృద్ధి దిశగా పయనిస్తున్నామని తెలిపారు.ఇదే సమయంలో బీహార్ ఎన్నికల ఫలితాలపై కూడా ఆయన స్పందించారు. వస్తున్న ఫలితాలు ప్రధాని నరేంద్ర మోదీపై ప్రజలకు ఉన్న అపారమైన విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. మోదీ నాయకత్వంపై నమ్మకం ఉంచి, ఎన్డీఏకు మద్దతుగా నిలుస్తున్న బీహార్ ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అత్యంత పారదర్శకమైన వాణిజ్య విధానాలను తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, సీఐఐ వంటి సదస్సులతో సరికొత్త పెట్టుబడులు, ఆవిష్కరణలు రావడం అభినందనీయమని పీయూష్ గోయెల్ పేర్కొన్నారు.విద్యారంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తున్నదని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.బాలల దినోత్సవం సందర్భంగా పిల్లలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుడు, దేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూను స్మరించుకున్నారు. నెహ్రూ జయంతిని పురస్కరించుకుని నిర్వహించే జాతీయ బాలల దినోత్సవం ఘనంగా జరుపుకోవాలని సూచించారు.

## ప్రపంచ మధుమేహ దినోత్సవం, అవగాహన ర్యాలీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాలు




**రాజమహేంద్రవరం నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా స్థానిక జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి కె. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, ఈ సంవత్సరం దినోత్సవం "మధుమేహం ముప్పు %-% అందరికీ ఉందని చెప్పు" అనే నినాదంతో ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. మధుమేహం చాలా ప్రమాదకరమైన వ్యాధి అయినప్పటికీ, చాలా మందికి ఈ వ్యాధి ఉన్న విషయం కూడా తెలియకుండా పోతుందని, దీని ప్రభావం శరీరంపై పలువురు ఆరోగ్య సమస్యలకు దారితీస్తుందని తెలిపారు. అందువల్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి, ఆరోగ్య పరీక్షలు క్రమం తప్పకుండా చేయించుకోవాలని, ఆహారపు అలవాట్లు మార్చుకోవాలని సూచించారు. మధుమేహం నిర్ధారణ అయిన వెంటనే వైద్యులు సూచించిన మందులను నియమితంగా వాడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా, జిల్లా వ్యాప్తంగా ప్రతి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం, ప్రైమరీ హెల్త్ సెంటర్, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లలో కూడా మధుమేహంపై అవగాహన సదస్సులు నిర్వహించడంతో పాటు, సిబ్బందికి షుగర్ పరీక్షలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ బి. శ్రీదేవి, %చీజణ% ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ హరిచంద్ర ప్రసాద్, డాక్టర్ షమ్మీ కుమార్, డిప్యూటీ డెమో సత్యవతి, %జనూ% శర్మ తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా రాజమహేంద్రవరం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లోని జిల్లా సత్వర చికిత్స కేంద్రాన్ని సందర్శించిన

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ మరియు సివిల్ జడ్జ్ శ్రీమతి ఎన్. శ్రీ లక్ష్మీ



**రాజమహేంద్రవరం: నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** ఈ సందర్భంగా చికిత్స పొందుతున్న బాలలతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. చిన్నపిల్లల్లో ఎదురయ్యే ఆరోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి సమయానుకూలమైన వైద్య సేవలు అందిస్తే వారు ఆరోగ్యవంతమైన, సంతోషకరమైన జీవితాన్ని గడపగలరని శ్రీమతి ఎన్. శ్రీలక్ష్మి పేర్కొన్నారు. జిల్లా సత్వర చికిత్స కేంద్రం అందిస్తున్న వైద్య సేవలను ఆమె ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ పీడియాట్రిక్స్ విభాగ హెచ్ఓడి డాక్టర్ మోహనకృష్ణ, ఆర్‌బీఎస్‌కే జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ హరిచంద్ర ప్రసాద్, జిల్లా సత్వర చికిత్స కేంద్రం పీడియాట్రిషన్ డాక్టర్ ఇంద్రజ, వారి బృంద సభ్యులు మరియు పీఎల్‌వీలు పాల్గొన్నారు.

## పుష్కర కాలవ గట్టున పరమశివుడి కుమారుల ఆలయం వద్ద కార్తీక మాస అన్న సమారాధన

7000 మంది భక్తులు హాజరై అన్న ప్రసాదం స్వీకరణ హాజరైనతుమ్మలపల్లి రమేష్, ఎస్వీఎస్ అప్పలరాజు




**కాకినాడ జిల్లా జగ్గంపేట నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** పవిత్ర కార్తీక మాసం పురస్కరించుకుని స్థానిక గుర్రంపాలెం రోడ్ లోని పుష్కర కాలవ గట్టున ఆ పరమశివుడి కుమారులు వినాయకుడు, అయ్యప్ప స్వామి, కుమారస్వామి, నాగేంద్ర స్వామి ఆలయం వద్ద కార్తీక మాస అన్న సమారాధన కార్యక్రమం గణేష్ యూత్ ఆధ్వర్యంలో కోనరాజు పర్యవేక్షణలో జగ్గంపేట పుర ప్రముఖులు, భక్తుల సహకారంతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో 7,000 మంది భక్తులు హాజరై అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ అన్న సమారాధన కార్యక్రమంలో జగ్గంపేట జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్, రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి దర్శనం చేసుకుని అన్న ప్రసాదం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కోనరాజు మాట్లాడుతూ పుష్కర కాలవ గట్టున 100 మందితో ఈ అన్న సమారాధన కార్యక్రమం ప్రారంభమై గత సంవత్సరం 5000 మందికి ఈ సంవత్సరం 7000 మందికి ఇలా సంవత్సరం, సంవత్సరం పెంచుకుంటూ జగ్గంపేట నియోజకవర్గం నాయకుల సహకారంతో భక్తుల సహకారంతో, దాతల సహకారంతో, గ్రామ పెద్దల సహకారంతో, వైభవంగా ఈ అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండ్రోతు శ్రీను, పప్పుల శ్రీను, పల్లా నాని, కొండ్రోతు మారుతి, కొండ్రోతు సాయి, నీలాద్రి అప్పన్న, దేవర కిట్టయ్య, కుండల పండు, ప్రసాద్, కృష్ణ, గణేష్ యూత్ కమిటీ సభ్యులు, వేలాది మంది భక్తులు పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.

## శ్రీ ప్రజ్ఞ విద్యా సంస్థ లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు... హాజరైన మండల టిడిపి అధ్యక్షులు జీనుమణి బాబు




**జగ్గంపేట, నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** భారత తొలి ప్రధాని చాచా నెహ్రూ జయంతి,బాలల దినోత్సవం సందర్భంగా జగ్గంపేట శ్రీ ప్రజ్ఞ విద్యా సంస్థల చైర్మన్ బండారు నాగబాబు అధ్యక్షతన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికిజగ్గంపేట మండల టీడీపీ అధ్యక్షులు,జే వి ఆర్ గ్రూప్స్ అధినేత జీను మణి బాబు %శ్రీ%ముఖ్య అతిథిగా హాజరయ్యారు.తొలుత పండిట్ జవహర్లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ నాగబాబు మాట్లాడుతూ భారత స్వతంత్ర ఉద్యమం లో నెహ్రూ పాత్ర కీలకమైనదనీ,గాంధీజీ కి తోడుగా ఉంటూ ఉద్యమాన్ని ముందుకు నడిపిన మహనీయుడని,బాలలతో ఎక్కువ సమయాన్ని గడిపేవారని అందుకే ఆయన జన్మ దినాన్ని బాలల దినోత్సవం గా జరుపుకుంటున్నామని నాగబాబు తెలిపారు. మణిబాబు మాట్లాడుతూ క్రమ శిక్షణతో ఉత్తమ విద్యను అభ్యసించి ఉన్నత స్థాయి కి వెళ్లాలని పుట్టిన దేశానికి మంచి పేరు తీసుకురావాలని బాలలకుతెలియజేశారు .అనంతరం చిన్నారుల ప్రదర్శించిన ప్రాజెక్టులు, వేషధారణలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను, తల్లిదండ్రులను ఆకర్షించాయి. ఆటల పోటీలలో గెలుపొందిన వారికి జీను మణిబాబు ,విద్యా సంస్థల డైరెక్టర్ తుమ్మల శ్వేత బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్ కె అభి,స్కూల్ ప్రిన్సిపాల్ అడపా సాయి దీప్తి, ఇంచార్జ్‌లు కొల్లా శ్రీనివాస్, పులిగ పవన్, అడపా ఆనంద్ ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## దివ్యాంగుడికి ట్రై సైకిల్ అందజేసి మానవత్వం చాటుకున్న ఎరిక్షన్ బాబు



**యర్రగొండపాలెం నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలోని శుక్రవారం ప్రజా దర్బార్ లో పట్టణానికి చెందిన షేక్ మాబు సుభాని అనే దివ్యాంగుడికి పక్షవాతంతో బాధపడుతున్నానని, తనకు ట్రై సైకిల్ అందించాలని యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు కి అర్జీ అందజేశారు. దీంతో వెంటనే స్పందించి పంచాయతీ సెక్రెటరీ రామసుబ్బయ్య కి చెప్పి అందుబాటులో ఉన్న ట్రై సైకిల్ ను తెప్పించి ఎరిక్షన్ బాబు దివ్యాంగుడైన షేక్ మాబు సుభాని కి అందజేశారు. ఈ సందర్భంగా అతనికి తక్షణమే సమస్య పరిష్కారం చేసినందుకు ఎరిక్షన్ బాబు కి ధన్యవాదములు తెలిపారు. ఎరిక్షన్ బాబు తక్షణ సాయంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ రామ సుబ్బయ్య, యంపి టిసి గుమ్మా. యల్లయ్య,మ్యాక్స,చిట్యాల. వెంగళ్ రెడ్డి,పమిడి మర్రి. కిశోర్, కంచర్ల సత్యనారాయణ,మంత్రు నాయక్, వేగినాటి. శ్రీను తదితరులు పాల్గొన్నారు

# కనీస వేతనం 35000రూ అమలు చేసే వరకు పోరాటం ఆగదు

ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు రావులపల్లి రవీంద్రనాథ్ పిలుపు

..నవంబర్ 26న రైతు,కేంద్ర కార్మిక సంఘాల నిరసన...

**రాజమండ్రి, నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా ఉమ్మడి ఏఐటీయూసి జిల్లా విస్తృతస్థాయి సమావేశం రాజమహేంద్రవరంలో స్థానిక సిపిఐ కార్యాలయంలో శుక్రవారం ఉదయం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కే.సత్తిబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ రావుల పల్లి రవీంద్రనాథ్, రాష్ట్ర కోశాధికారి, జిల్లా ఇంచార్జ్ బీ.వీ.వి కొండలరావు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఉపాధ్యక్షులు తాటిపాక మధులు హాజరయ్యారు. రావులపల్లి రవీంద్రనాథ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పెరుగుతున్న నిత్యవ అవసర అధిక ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు 35 వేల రూపాయలు ఈ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని, అమలు చేసే వరకు ఈ పోరాటం ఆగదని రావులపల్లి రవీంద్రనాథ్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం బిజెపి అధికారంలో వచ్చిన నాటి నుండి నేటి వరకు కార్మిక సంఘాలను నిర్వీర్యం చెయ్యాలని కుట్రలోనే భాగంగానే 44 ఉన్న కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చిందని, భారత రాజ్యాంగాన్ని కేంద్ర ప్రభుత్వం సవరణ చేసే విధంగా మొండు వైఖరి ప్రదర్శిస్తుందని ఆయన అన్నారు. కార్పొరేట్లు, బడా పారిశ్రామిక వేత్తలకు ఊడిగం చేసేందుకే కార్మికుల శ్రమను వారికి ధారధత్వం చేసి దోచిపెట్టినందుకు 8 గంటల పని దినాలను 12 పని దినాలు పెంచనున్నదని,ఏ రాష్ట్రంలోని ఇంకా అమలు చెయ్యకపోయినా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రంలో అమలు చేసేందుకు క్యాబినెట్లో పెట్టి ఆమోదం పొందిందని, 8 గంటల పని దినాల అమలుకు అమెరికాలో చికాగో నగరంలో కార్మికుల ఆందోళనలో నిరసనలు నిర్వహిస్తే అమెరికా పోలీసులు జరిపిన దాడులలో అనేకమంది మరణించడంతో మరణించిన వారి రక్తంలో పుట్టినది ఎర్రజెండా అని, అప్పటినుండే ఎనిమిది గంటల పని దినాలు అమలు జరిగినవిఆయన అన్నారు. రైతులు, రైతు వ్యతిరేక 3 నల్ల చట్టాలకు రద్దు చేయాలని సంవత్సరం కాలం పాటు ఉద్యమం చేయడంతో దేశ ప్రధాన నరేంద్ర మోడీ రైతులకు క్షమాపణ చెప్పాడని, రైతులు చేసిన పోరాట స్ఫూర్తిని తీసుకుని పని గంటల పెంపుదలను వ్యతిరేకించి, కార్మిక, ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో ఉవ్వెత్తిన ఉద్యమాలు చేపట్టాలని, నవంబర్ 26వ తేదీన జరగనున్న కేంద్ర కార్మిక సంఘాల, రైతు సంఘాల సమన్వయ కమిటీలు ఆధ్వర్యంలో జరిగే నిరసన ఆందోళనకు రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు, ఉద్యోగులు పాల్గొవాలని ఆయన పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి కార్యదర్శి బీవీ కొండలరావు మాట్లాడుతూ ఏఐటియుసి 2026 నవంబర్లో బెంగళూరులో జాతీయ మహాసభలు జరగనున్నాయని అదే క్రమంలో 2026 మార్చిలో రాష్ట్ర మహాసభలు జరగనున్నాయని ఈ రాష్ట్ర మహాసభలకు ముందు జిల్లా మహాసభలు ఏఐటీయూసీ అనుబంధ ప్రజా సంఘాల మహాసభలు మండల మహాసభలు పూర్తి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఏఐటిసి అనుబంధ ప్రజా సంఘాలను మరింత బలపరిచే విధంగా సంఘాలను పట్టిష్ట పరచాలని కార్మికుల ఉద్యమాలు నిర్మించాలని యువత ముందుకు రావాలని భవన నిర్మాణ కార్మిక సంఘాల పోరాట అనేది మొదటినుంచి ఏఐటీయూసీ సాధనలోనే జరిగిందని భవన నిర్మాణ సంక్షేమ బోర్డు కూడా అమలు చేసే వరకు పోరాటాలు







నిర్వహించాలని ఆయన అన్నారు ఈ సమావేశం అనంతరం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఏఐటీయూసీ అనుబంధ ప్రజా సంఘాల తరఫున సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ తాటిపాక మధు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు ఎన్నికైన రావులపల్లి రవీంద్రనాథ్ వారిద్దరికీ సత్కారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, జట్లు లేబర్ యూనియన్ అధ్యక్షులు కే రాంబాబు,ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు %జ%. సత్తిరాజు, పెద్దరెడ్ల సత్యనారాయణ,బి.స్వామి బాబు, సప్ప రమణ, తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ లాల్ నెహ్రూ సేవలు చిరస్మరణీయం..



-మెయిన్ రోడ్ లో కాంగ్రెస్ నాయకుల ఘన నివాళులు




**రాజమహేంద్రవరం నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ ప్రధాని, భారత రత్న, నవభారత నిర్మాత జవహరలాల్ నెహ్రు జయంతి సందర్భంగా స్థానిక మెయిన్ రోడ్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా పాత కూరగాయలు మార్కెట్ వద్ద గల నెహ్రూ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు టీకే విశ్వేశ్వరరెడ్డి, పిసిసి ఉపాధ్యక్షుడు మార్టిన్ లూథర్ ముఖ్య అతిథులుగా విచ్చేసారు. బాలేపల్లి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత అభివృద్ధి పథంలో నడిపించడానికి పంచవర్ష ప్రణాళికలు, పెద్ద డ్యామ్ లు నిర్మాణం చేసిన ఘనత నెహ్రూకే దక్కుతుందన్నారు. మంచి పరిపాలనాదక్షుడిగా దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించిన అటువంటి నాయకుడిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. పంచవర్ష ప్రణాళికలు అమలు చేసి దేశాన్ని అన్ని రంగాల్లో ప్రగతి బాటలో నడిచేలా కృషిచేసిన మహనీయుడు నెహ్రూ అన్నారు. టీకే మాట్లాడుతూ ప్రధాని మోదీ పదే పదే నెహ్రూపై విమర్శలు చేస్తున్నారని, నెహ్రూ దేశానికి చేసిన అభివృద్ధి నేటికి కూడా కళ్లకు కట్టినట్టుగా కనిపిస్తోందన్నారు. పంచవర్ష ప్రణాళికలు, భారీ నీటి పారుదల ప్రాజెక్టులు నిర్మాణం చేసి రైతులు పంటలు పండించి దేశానికి ఆహారం అందించేలా చేసిన ఘనత నెహ్రూకే దక్కుతుందన్నారు. అటువంటి మహానాయకుడి పై మోదీ విమర్శలు చేయడం సిగ్గు చేటన్నారు. నెహ్రూ మార్క్ పాలన చేయలేక దేశాన్ని అప్పుల పాలు చేసిన మోదీ దేశాన్ని ముందుకు నడిపించడంలో విఫలమయ్యారని విమర్శించారు. ఇంకా కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి బెజవాడ రంగారావు, ఉ పాధ్యక్షుడు మార్టిన్ లూథర్ మాట్లాడుతూ నెహ్రూ దేశానికి చేసిన సేవలను చిరస్మరణీయమని కొనియాడారు. అనంతరం బాలలకు పుస్తకాలు, పెన్నులు, స్వీట్స్ పంపిణీ చేసారు. ప్రచార కమిటీ అధ్యక్షులు డాక్టర్ వడయార్, జిల్లా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ దేవత సుధాకర్, అధికార ప్రతినిధి అడుసుమిల్లి రమేష్, మచిలీపట్నం జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ చంద్రశేఖర్, సిటీ కాంగ్రెస్ సెక్రెటరీ పట్నాల శ్రీనివాస్, ఎస్సీ సెల్ బత్తిన చంద్రరావు, డాక్టర్స్ సెల్ అధ్యక్షులు డాక్టర్ రాజశేఖర్, జిల్లా లింగ్విస్టిక్ చైర్మన్ కిషోర్ కుమార్ జైన్, కేకేసి జిల్లా చైర్మన్ దొంతమళ్ల రామ్ కుమార్, తాడి హరిబాబు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా రాచపల్లి ప్రసాద్

- కష్టపడినవారికి కూటమి ప్రభుత్వంలో తగిన గుర్తింపు
- బలహీనవర్గాలను గౌరవించేది టీడీపీయే
- ఉత్తర్వులు అందజేసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు
- బాధిత పీడిత వర్గాలకు అండగా నిలిచి... మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్ష




**రాజమహేంద్రవరం నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్(పిపి) గా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ ఉపాధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ రాచపల్లి ప్రసాద్ నియమితులయ్యారు. ఈ మేరకు జారీ అయిన ప్రభుత్వ ఉత్తర్వులను ఆయనకు రాజమహేంద్రవరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అందజేసారు. రాచపల్లి ప్రసాద్ గతంలో ఎస్సీ సెల్ జిల్లా ప్రెసిడెంట్, లీగల్ సెల్ జిల్లా ప్రెసిడెంట్, కార్పొరేటర్, ఫ్లోర్ లీడర్ గా బాధ్యతలు నిర్వర్తించారు. ప్రస్తుతం ఆయన లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఉన్నారు. శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే కార్యాలయంలో ఉత్తర్వులు అందించిన తరువాత ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ పేదప్రజలు, బలహీన వర్గాలు నివసిస్తున్న 49వ వార్డు ప్రాంతంలో ప్రజలకు సేవ చేస్తూ, గతంలో కార్పొరేటర్ గా సేవలు అందించడమే కాకుండా ఒక న్యాయవాదిగా ఇటు పార్టీకి, అటు పేద ప్రజలకు సేవలు అందిస్తున్న రాచపల్లి ప్రసాద్ ని పిపిగా నియమించడం అభినందనీయమని అన్నారు. కష్టపడి పనిచేసేవారికి కూటమి ప్రభుత్వంలో తగిన గుర్తింపు లభిస్తుందని, ముఖ్యంగా బలహీన వర్గాలకు టిడిపి మొదటి నుంచి పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే వాసు అన్నారు. పిపి పదవికి ఎవరిని నియమించాలనే విషయం ఆలోచనకు వచ్చినపుడు అందుకు తగిన వ్యక్తి రాచపల్లి ప్రసాద్ అని గుర్తించి నియమించినట్లు తెలిపారు. పిపిగా పేద ప్రజలకు, పీడిత వర్గాలకు అండగా నిలవాలని ఆయన ఆకాంక్షిస్తూ, అభినందనలు తెలిపారు. రాచపల్లి ప్రసాద్ ను పిపి పదవిలో నియమించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటి - విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, న్యాయ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ లకు అలాగే సహకరించిన న్యాయవాదులకు ఎమ్మెల్యే వాసు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కనక విశ్వేశ్వర రావు, నామా సత్యనారాయణ, కొమ్మర్తి బాబ్జి, తుంపాల శారదా, నూకల శ్రీనివాస్, పూడి నవీన్, దక్షిణ మూర్తి, పి ఎల్ ఎన్ ప్రసాద్, సాయి ప్రశాంత్, సి హెచ్ గురు కిషోర్, ఈ సత్యనారాయణ, ఎన్ ఎస్ వి ప్రసాద్, బి శ్రీనివాస్, రాణి తదితరులు పాల్గొన్నారు.

# విశాఖపట్నం సీఐఐ సమ్మిట్ సక్సెస్ పై మంత్రి కందుల దుర్గేష్ హర్షం



విశాఖపట్నం సీఐఐ సమ్మిట్ లో టూరిజం స్టాల్ ను సందర్శించి ప్రారంభించిన మంత్రి కందుల దుర్గేష్



**రాజమహేంద్రవరం నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** టూరిజం స్టాళ్ల వివరాలను మంత్రి దుర్గేష్ కి తెలిపిన స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, టూరిజం ఎండీ ఆమ్రపాలి, టూరిజం అధికారులు రాష్టంలో ఎక్కడెక్కడ ఏయే పర్యాటక ప్రాంతాలున్నాయో తెలుసుకునేలా టచ్ క్యూయోస్ మెషిన్ ప్రారంభించిన మంత్రి దుర్గేష్ టెక్నాలజీ ద్వారా పర్యాటకులకు అరకు, గండికోట తదితర పర్యాటక గమ్యస్థానాల అనుభవాలను, సాహస పర్యాటక అనుభవాలను అందించే మెషిన్ ను పర్యాటక అనుభవాలను ప్రారంభించిన మంత్రి దుర్గేష్ లేపాక్షి హస్త కళలు, ఏటికొప్పాక, కొండపల్లి బొమ్మలతో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించిన మంత్రి దుర్గేష్ ఏపీ క్రాఫ్ట్స్ కౌన్సిల్ ఏర్పాటు చేసిన ఖాదీ వస్త్రాలను పరిశీలించి తయారీ విధానం తెలుసుకున్న మంత్రి దుర్గేష్ అరకు కాఫీని టేస్ట్ చేసి అద్భుతంగా ఉందన్న మంత్రి దుర్గేష్.. అరకు కాఫీకి ప్రపంచవ్యాప్తంగా ప్రమోషన్స్ కల్పిస్తున్నామని వెల్లడి బీన్ బోర్డు నిర్వాహకులు ఏర్పాటు చేసిన ఇండియన్ ఫస్ట్ రోబోటిక్ కేఫ్ ను పరిశీలించిన మంత్రి దుర్గేష్.. రోబో పనితీరు అడిగి తెలుసుకున్న మంత్రి ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ట్రీ టూ బార్ చాక్లెట్, ఇంటర్నేషనల్ చాక్లెట్ సెలూన్, కోకోనట్ కేఫ్ సందర్శన.. ఈ సందర్భంగా కొబ్బరితో తయారైన సంబంధిత తిను బండారాలను టేస్ట్ చేసిన మంత్రి దుర్గేష్ మంగళగిరి, పెడన, వెంకటగిరి, ఉప్పాడ, ధర్మవరం, చీరాల తదితర 34 చేనేత వస్త్రాలను పొందుపరిచిన స్టాల్ సందర్శన సీఐఐ సదస్సు ద్వారా విశాఖ, అమరావతి, తిరుపతిలో పర్యాటక రంగంలో పెట్టుబడులు రానున్నాయి: మంత్రి దుర్గేష్ సీఐఐ సమ్మిట్ లో పర్యాటక రంగంలో దాదాపు 100 అవగాహన ఒప్పందాలు చేసుకుంటున్నాం:మంత్రి దుర్గేష్ విభిన్న పర్యాటక ప్రక్రియలను పరిచయం చేస్తూ అన్ని పర్యాటక విభాగాలను సద్వినియోగం చేసుకుంటున్నాం: మంత్రి దుర్గేష్ అన్ని వర్గాల వారికి అందుబాటులో పర్యాటకం ఉంటుంది.. పర్యాటక రంగం బాగుంటే ఆర్థిక పురోభివృద్ధి, ఉపాధి కల్పన, సాంస్కృతిక మార్పిడి జరుగుతుంది: మంత్రి కందుల దుర్గేష్



కైలాసగిరి పై త్రిశూల్ ప్రాజెక్టును త్వరలోనే అందుబాటులో తీసుకొస్తాం: మంత్రి కందుల దుర్గేష్

దేశంలోనే అతి పొడవైన గ్లాస్ బ్రిడ్జి ని త్వరలోనే ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నాం : మంత్రి దుర్గేష్

గత ప్రభుత్వం పర్యాటక రంగాన్ని కుదేలు చేస్తే మేము తిరిగి పునరుద్ధరిస్తున్నాం :మంత్రి దుర్గేష్

విశాఖ సిఐఐ సమ్మిట్ పర్యాటక రంగానికి వేలాది కోట్ల పెట్టుబడులు తీసుకొస్తుందని ఆశిస్తున్నాం:మంత్రి దుర్గేష్

గత ప్రభుత్వ తీరుతో నమ్మకం కోల్పోయిన పెట్టుబడిదారుల్లో నమ్మకం కలిగించి పెట్టుబడులను ఆహ్వానిస్తున్నామన్న మంత్రి దుర్గేష్

పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదాతో పునరుత్తేజం వచ్చింది.. నూతన పర్యాటక పాలసీపై ఇన్వెస్టర్స్ ఆసక్తి చూపుతున్నారు: మంత్రి దుర్గేష్

త్వరలోనే పర్యాటక రంగం మరింత పురోభివృద్ధి సాధిస్తుందని భావిస్తున్నాం: మంత్రి దుర్గేష్

రాష్ట్ర పర్యాటక రంగానికి కేంద్ర సహకారం, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల ప్రత్యేక శ్రద్ధతో భారీగా పెట్టుబడులు వస్తున్నాయి: మంత్రి దుర్గేష్

15 నెలల కాలంలో పర్యాటక రంగంలో దాదాపు 12 వేల కోట్లు పెట్టుబడులు ఆకర్షించాం: మంత్రి దుర్గేష్

విశాఖ సీఐఐ సమ్మిట్ కు అద్భుత స్పందన వచ్చింది.. కూటమి ప్రభుత్వంపై విశ్వాసంతో దాదాపు 70కి పైగా దేశాల నుండి ప్రతినిధులు వచ్చారు:మంత్రి దుర్గేష్

విశాఖపట్నం సీఐఐ సమ్మిట్ లో మంత్రి నారా లోకేష్ సహా పలువురు మంత్రులను కలిసిన మంత్రి కందుల దుర్గేష్

# గిరిజన గురుకుల నాన్ టీచింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఉద్యమ వేళ৲ రంపచోడవరం డివిజన్ సమావేశంలో కీలక నిర్ణయాలు





**రంపచోడవరంనియోజకవర్గం, నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల విద్యాలయ సంస్థ నాన్ టీచింగ్ అసోసియేషన్ రంపచోడవరం డివిజన్ ఆధ్వర్యంలో మారేడుమిల్లి జూనియర్ కళాశాలలో ఈరోజు జరిగిన సమావేశంలో ఉద్యోగుల సమస్యలు, పరిష్కారాలపై విస్తృతంగా చర్చ జరిగింది. జిల్లా అధ్యక్షుడు పండ సూర్యారావు, కార్యదర్శి త్రిమూర్తులు సమావేశానికి అధ్యక్షత వహించారు. సమావేశంలో ముఖ్యంగా చర్చించిన అంశాల్లో రంపచోడవరం గ్రాముస్తుల గౌరవీయులు సొర్ల బొజ్జి రెడ్డి ఈ నెల 17వ తేదీన ఆంధ్రప్రదేశ్ ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించనున్న విషయం ప్రాధాన్యత సాధించింది. చైర్మన్ బాధ్యతలు స్వీకరించిన తరువాత ఆయన రంపచోడవరం పర్యటనలో గిరిజన గురుకుల నాన్ టీచింగ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న అన్యాయాలను అధికారికంగా తీసుకెళ్లాలని అసోసియేషన్ నిర్ణయించింది. ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ విధానంలో పనిచేస్తున్న కొంతమంది ఉద్యోగులకు కోర్టు తీర్పుల ద్వారా న్యాయం లభించినా, మరికొందరికి అదే హక్కు అందకపోవడం విచారం కరమని సభ్యులు అభిప్రాయపడ్డారు. అరకొర జీతాలతో సతమతమవుతున్న ఉద్యోగుల పరిస్థితిని వెంటనే సరిచేయాలని చైర్మన్ దృష్టికి తీసుకెళ్లాల ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు నాయకులు తెలిపారు. చైర్మన్‌తో పాటు ఎస్టీ కమిషన్ సభ్యులను కూడా కలిసి నాన్-టీచింగ్ ఉద్యోగుల హక్కుల కోసం గళమెత్తాలని అసోసియేషన్ సభ్యులకు పిలుపునిచ్చారు. త్వరలో సమావేశ తేదీ, సమయాన్ని నిర్ణయించి అందరికీ తెలియజేస్తామని నాయకత్వం వెల్లడించింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మనోహర్ రెడ్డి, రాజన్న దొర, రామయ్య, వెంకటేశ్వర్లు, ది. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ సత్యనారాయణ సన్నిధ్యంలో సమావేశం విజయవంతంగా ముగిసింది.

## శ్రీ సరస్వతి విద్యానికేతన్ లో చిన్నారుల దినోత్సవ ఆనంద హేళ




**చర్ల, నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** చాచా నెహ్రూ గారి జన్మదిన సందర్భంగా చిన్నారుల దినోత్సవం శ్రీ సరస్వతి విద్యానికేతన్ లో చాలా ఘనంగా జరుపుకోవడం జరిగింది. చిన్నారుల దినోత్సవం సందర్భంగా కార్టూన్ మరియు లైఫ్ గోల్ రోల్స్ థీమ్ పార్టీ ఏర్పాటు చేయడం జరిగింది. థీమ్ పార్టీలో చిన్నారుల దినోత్సవం సందర్భంగా విద్యార్థి విద్యార్థులందరూ కార్టూన్స్ మరియు డాక్టర్ లాయర్ పోలీస్ వంటి రకరకాల వేషధారణతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ లిఖిత చిన్ననాటి నుండే లక్ష్యాల్ని నిర్ధారించుకోవాలని అప్పుడే పెద్దయ్యాక కచ్చితంగా వాటిని సాధించగలుగుతారని, అందుకని చిన్నారుల దినోత్సవం రోజు పాఠశాల ఆవరణలో విద్యార్థులు ఏమవుదాం అనుకుంటున్నారో ఆ వేషధారణలతో ర్యాంప్ వాక్ చేయించడం జరిగింది, అలానే పిల్లలందరికీ కార్టూన్స్ అంటే చాలా ఇష్టం కొంతమంది విద్యార్థులు కార్టూన్ వేషధారణలో వచ్చి అందర్నీ అలరించారు, కార్టూన్స్ లో హీరోలు చేసే మంచి పనులను వారితోనే డ్రామా ప్రదర్శన చేయించడం జరిగింది. ఈ ప్రోగ్రామ్స్ వల్ల చిన్నారులు అందరూ కూడా ఎంతో ఆనందంగా ఎంజాయ్ చేసి చిన్నారుల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారని వివరించారు. కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు....




**ఆలేరు నవంబర్ 14. (అఖండభూమి న్యూస్):** చాచా నెహ్రూ దినోత్సవం సందర్భంగా నిర్వహించే బాలల దినోత్సవ వేడుకలను శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో గల ప్రగతి పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యాపకులు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని, వారికి చిన్నతనం నుండే దేశభక్తి, దేశ సాంస్కృతి పట్ల అవగాహన కల్పిస్తూ, స్వయం శక్తితో ఉన్నత శిఖరాలను చేరేందుకు అనేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు....

## అధికారానికి ఎదురు నిలిచిన సోషల్ మీడియా సైనికుల కృషి మరువలేనిది....

*బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్....*



**హైదరాబాద్ నవంబర్ 14.(అఖండభూమి న్యూస్):** రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ఎదురు నిలిచి హైదరాబాదులోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన మాగంటి సునీత గోపీనాథ్ కు మద్దతుగా విస్తృత ప్రచారం నిర్వహించిన బిఆర్ఎస్ సోషల్ మీడియా సైనికుల కృషిని ఏమిచ్చిన తీర్చుకోలేమని బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితాలతో పార్టీ శ్రేణులు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని చెప్పారు. ప్రభుత్వాన్ని నిలదీసి, ప్రజా క్షేత్రంలో నిలబెట్టడంలో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధించిందని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ శ్రేణులు సన్నద్ధమై, పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. సామాజిక మాధ్యమాలలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై అభిమానంతో స్వచ్ఛందంగా పనిచేస్తే పార్టీ శ్రేణులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జాతీయస్థాయిలో కాంగ్రెస్ పరిస్థితి రోజురోజుకు దిగజారుతుందని అన్నారు. గత శాసనసభ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తూ, జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో రాష్ట్ర మంత్రివర్గం మొత్తం పనిచేయడం వల్లనే ఈ విజయం సాధించిందని ఆరోపించారు. జూబ్లీహిల్స్ ప్రజలు ముమ్మాటికి మాగంటి సునీత గోపీనాథ్ పక్షం ఉన్నారనే దానికి ఈ ఎన్నిక నిదర్శనమని అన్నారు.....

## బాల్యవివాహాల నిర్మూలన పై విస్తృత ప్రచారం చేయండి

*- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్*



**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పిలుపునిచ్చారు యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్ )సంస్థ ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలనకై వందరోజుల ప్రచార ఉద్యమ గోడ పత్రికను ఆయన తన చాంబర్లో ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యవివాహాలు లేని తెలంగాణ లక్ష్యం లో భాగంగా భద్రాద్రి జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లా గా తెలంగాణలో కీర్తికెక్కెలా అధికారులు స్వచ్ఛంద సంస్థలు జిల్లా ప్రజలు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు . స్వయం సహాయక బృందాల వారు అంగన్వాడీలు ఆశా కార్యకర్తలు మహిళలు ఈ బాల్య వివాహ నిర్మూలన ప్రచారోద్యమంలో కీలక భూమిక పోషించాలని మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధిస్తారని ఆయన పిలుపునిచ్చారు. ఆడపిల్లల సర్వతో ముఖాభివృద్ధికి బాల్య వివాహాలు అడ్డుగోడలు కాకూడదని, ఎవరైనా బాల్యవివాహాలను చేయడానికి ప్రయత్నించిన సహకరించిన చట్ట ప్రకారం శిక్ష అర్హులవుతారని హెచ్చరించారు బాలల యొక్క సమస్యలను 24 గంటలు పని చేసే చైల్డ్ లైన్ 1098 కి ఫోన్ చేసి తెలపాలని కోరారు. జిల్లా బాలలందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు సంతోషకరమైన ఆహ్లాదకరమైన వాతావరణంలో బాలలందరూ ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ వి రాజేష్ టీం సభ్యులు అశ్వాపురం మండలం సీతారామపురం కు చెందిన దండా మౌనిక, మాన్సింగ్, జ్యోతి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎన్.ఎస్.యు.ఐ ఆధ్వర్యంలో ఘనంగా బాలల దినోత్సవం - అజ్మీర సురేష్ నాయక్

*- నేటి బాలలే రేపటి పౌరులు*

*- భారతదేశ మొదటి ప్రధాని చాచా నెహ్రూ గారి జయంతి శుభాకాంక్షలు తెలియజేసిన అజ్మీర సురేష్ నాయక్*

*- పిల్లలందరికీ పుస్తకాలు పెన్నులు పెన్సిళ్లు అందజేత*




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం లోని చుంచుపల్లి మండలం వెంకటేశ్వర కాలనీ గ్రామపంచాయతీ ప్రైమరీ హై స్కూల్ నందు బాలల దినోత్సవ సందర్భంగా భారతదేశ మొదటి ప్రధాని చాచా నెహ్రూ గారి జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన అనంతరం అజ్మీర సురేష్ నాయక్ మాట్లాడుతూ... నేటి బాలలే రేపటి పౌరులని దేశం సస్యశ్యామలంగా మెలగాలి అంటే దేశంలోని ప్రతి పౌరుడు విద్యావంతుడు అవ్వడం వల్లనే అది సాధ్యమవుతుందని రాబోవు తరాల్లో ప్రతి ఒక్కరు విద్య పట్ల అత్యధిక ప్రత్యేక దృష్టి సారించి విద్యాబుద్ధులు నేర్చుకొని దేశానికి గర్వకారంగా నిలవాలని పిల్లలకి తెలియజేయడం జరిగింది.అంతేకాకుండా చిన్నతనం నుండే దేశం పట్ల ప్రేమతో సమాజం పట్ల బాధ్యతతో ఎలా మెలగాలో విద్యాలయాల్లోనే నేర్చుకుంటూ వారిని కాబట్టి ఇక్కడున్నటువంటి ఉపాధ్యాయులు విద్య కాకుండా క్రమశిక్షణతో కూడినటువంటి సామాజిక విషయాలను కూడా విద్యార్థులకు తెలియజేయాలని కోరుకున్నారు.అనంతరం విద్యార్థులందరికీ పుస్తకాలు పెన్సిళ్లు పెన్నులు అందజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ ఎన్యుఐ నాయకులు షేక్ అబ్దుల్ హమీద్, షేక్ షాను, కాటి సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ ఘన విజయం గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు



**నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని కాంగ్రెస్ ఘనవిజయం సాధించగా కామారెడ్డి నియోజకవర్గ పార్టీ ఆఫీసులో కాంగ్రెస్ ఘన విజయం సాధించగా పెద్ద ఎత్తున సంబరాలు మిఠాయిలు తినిపించుకుంటూ నృత్యాలు చేస్తూ సంబరాలు చేసుకున్న తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ,జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టి కాంగ్రెస్ పార్టీకి ఘన విజయాన్ని అందించారని మాజీ మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియా అన్నారు దొరల పాలన పోయి ప్రజాపాలన వచ్చింది. ఈరోజు కైనా ప్రజలు న్యాయం వైపు ఉన్నారు అని చెప్పారు నవీన్ యాదవ్ గారికి ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారుఈ కార్యక్రమంలో తాజా మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు,ఉర్దొండ వనిత రవి, జూలూరు సుధాకర్, తాటి ప్రసాద్, చాట్ల వంశీ, పిడుగు సాయిబాబా, మామిళ్ళ రమేష్, గడ్డమీది మహేష్, సుగుణ, రంగా రమేష్, గడ్డం సురేందర్ రెడ్డి,నరసొల్ల మహేష్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో

*- ఉల్లాసంగా ఉత్సాహంగా మొదలైన*

*- అస్మిత జిల్లా అథ్లెటిక్స్ లీగ్ కార్యక్రమం*




**పాల్వంచ, నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం శ్రీనివాస్ కాలనీ స్పోర్ట్స్ అథారిటీ స్టేడియంలో బాలికల అథ్లెటిక్స్ పోటీల కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ ఆఫీసర్ పరంధామ రెడ్డి గారు, జి ఎస్ ఎస్ రాష్ట్ర యువజన నాయకులు అరేం ప్రశాంత్, బాలికాలను ఉద్దేశించే ప్రసంగించారు.అస్మిత అథ్లెటిక్స్ అకాడమీ ఖేలో ఇండియా అస్మిత లీగ్ ముఖ్యమైన కార్యక్రమం ద్వారా యువ బాలికలను క్రీడరంగంలోకి తీసుకురావడానికి ప్రోత్సహించడానికి సాధికారత కల్పించడానికి అథ్లెటిక్స్ ఇతర క్రీడలో పోటీలో శిక్షణ క్రీడ నైపుణ్యాలను అందిస్తూ అంతర్జాతీయ స్థాయిలో బాలికలను ఈ లీగ్ ద్వారా తీర్చిదిద్దాలని లక్ష్యం అస్మిత లీగ్ అథ్లెటిక్స్ అకాడమీ ఖేలో ఇండియా కార్యక్రమం ఈ కిడ్స్ అథ్లెటిక్స్ క్రీడలు పట్ల చిన్న వయసులోనే ఆసక్తి కలుగుతుంది.నిర్వహించిన పరుగు పందెం 600 మీటర్లు, హైజంప్,షాట్ పుట్ లో విజయం సాధించిన బాలికలకు సర్టిఫికెట్స్,మెడల్స్ బహుకరించిన జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ పరంధామ రెడ్డి,జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కే మహిధర,ప్రతిభ చూపించిన బాలికలకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కోచ్ లు ఇండియా క్యాంపులకు ఎంపిక చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కనగాల అనంత రాములు,జిల్లా అథ్లెటిక్స్ కోచ్ నాగేంద్ర,పీడీలు,పీటీలు, క్రీడాకారిణిలు తదితరులు పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలిపిన మహమ్మద్ అలీ షబ్బీర్...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ని భారీ మెజారిటీతో గెలిపించిన జూబ్లీహిల్స్ ప్రజలకు కాంగ్రెస్ కార్యకర్తలకు ధన్యవాదాలు, అభ్యర్థి విజయం సాధించినందుకు శుభాకాంక్షలు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ అలీ షబ్బీర్ గారు మరియు ఎన్నికల్లో గెలుపొందిన నవీన్ యాదవ్ శుభాకాంక్షలు శుక్రవారం తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో గెలుపుకు కృషి చేసిన పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ , మంత్రులకు ఎఐసిసి ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజా సమస్యలు తీర్చి అభివృద్ధి పథంలో నడిపిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , నవీన్ యాదవ్ ద్వారా జూబ్లీ హిల్స్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి ప్రగతి పథంలో ముందు వరుసలో ఉంచుతుందని అన్నారు.

## ప్రజల సమస్యలను పరిష్కరించేదే ప్రజా దర్బార్



**యర్రగొండపాలెం నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు . ఈ సందర్భంగా ప్రజా సమస్యలను అర్జీల రూపంలో అర్జీదారుల నుండి తీసుకున్నారు. ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ ప్రజా దర్బార్ ప్రజల సమస్యలను పరిష్కరించేది కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజల శ్రేయస్సు కోసం ప్రజల సమస్యలు ఆర్థికంగా వెనుకబడిన గిరిజనలు నిరు పేద ప్రజలు కష్టాలు, వారి గృహ నిర్మాణ సమస్యలు, తాగునీటి సమస్యలు, కరెంటు సమస్యలు సీసీ రోడ్లు అర్జీల ద్వారా తెలుసుకోవడం అని ప్రజా దర్బార్ కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుంది అన్నారు. ప్రతి సమస్యను త్వరలోనే పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస రావు , మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు , తోట మహేష్ నాయుడు, వేగినాటి శీను, టౌన్ అధ్యక్షులు పేరుమాళ్ళ. మల్లికార్జున కంచర్ల సత్యనారాయణ గౌడ్, మండల టీడీపీ అధ్యక్షులు చిట్యాల వెంగళ రెడ్డి, మరియు టీడీపీ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రెయిన్బో పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు





**యర్రగొండపాలెం నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** ఎర్రగొండపాలెం మండలం త్రిపురాంతకం రోడ్డులో గల శుక్రవారం రెయిన్బో పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు నిర్వహించారు. భారత తొలి ప్రదాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని బాలల దినోత్సవం సందర్భంగా రెయిన్బో పాఠశాల నందు పండిట్ జవహర్ లాల్ నెహ్రు గారి చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఈ కార్యక్రమంలో రెయిన్బో స్కూల్ చైర్మన్ కిరణ్ గౌడ్ , ఉపాధ్యాయులు పాల్గొని పిల్లలను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడటం జరిగింది. విద్యార్దులకు బహుమతుల అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీకాంత్, చెన్నయ్య, ఈశ్వరరెడ్డి, నాగేశ్వరరావు, అరుణ,నాజీమా,ప్రసన్న, రమాకుమారి,వినతి విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసిన సర్పంచ్ గుణ్ణం రాంబాబు



**ఆలమూరు, నవంబర్ 14(అఖండ భూమి న్యూస్):** మండలంలోని గుమ్మిలేరు గ్రామ సర్పంచ్ గుణ్ణం రాంబాబు ఆధ్వర్యంలో వృద్ధులకు శుక్రవారం దుప్పట్లు పంపిణీ చేసినట్లు ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్న నేపథ్యంలో చలి తీవ్రత పెరుగుతున్న కారణంగా ఈ దుప్పట్లు పంపిణీ చేసినట్లు ఆయన తెలియజేశారు.వృద్ధులు ఇబ్బందులు పడకుండా తమ వంతు బాధ్యతగా దుప్పట్లు పంపిణీ చేయడం అభినందనీయమని పలువురు వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా వంద మంది వృద్ధులకు దుప్పట్లు అందజేశారు.

## రాష్ట్రం లో అత్యల్ప ఉష్ణోగ్రత జి.మాడుగుల



**జి.మాడుగుల, నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలో అత్యల్ప ఉష్ణోగ్రత జి.మాడుగుల మండలంలో శుక్రవారం నమోదు అయ్యింది. 6 డిగ్రీల సెల్సియస్ గా ఉష్ణోగ్రతలు నమోదు కావడం , ఈ శీతాకాలపు సీజన్ లో అల్లూరి జిల్లా లో కనిష్ట స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నట్టు, చింతపల్లి వ్యవసాయ పరిశోధన సంస్థ వాతావరణం విభాగ అధిపతి ఆళ్ల అప్పలస్వామి తెలిపారు. చలి పెరుగుతుండటంతో వృద్ధులు, బాలింతలు, పిల్లలు తాగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు తెలిపారు.అల్లూరి జిల్లాలో దుంబ్రిగూడ , కిలగడముంచంగి పుట్టు , మాసడ సింగల్ డిజిట్ కు ఉష్ణోగ్రత పడిపోయినట్టు అల్లా అప్పలస్వామి తెలిపారు. శీతాకాలం ప్రారంభంలోనే ఉష్ణోగ్రతలు ఇంత దారుణంగా పడిపోతే డిసెంబర్ నెలలో ఉష్ణోగ్రతలు మరింత కనిష్ట స్థాయి కు పడిపోయే అవకాశం ఉంది.

## ప్రశాంతంగా సర్వ సభ్య సమావేశం



**జి.మాడుగుల, నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** మండల సర్వ సభ్య సమావేశం ఎంపీపీ లోంబోరి అప్పలరాజు అధ్యక్షతన శుక్రవారం స్తానిక ఎంపిడిఓ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించారు. సమావేశంలో వైద్యాధికారిణీ ఇందిరా మాట్లాడుతూ చిన్న వయసు వారు గర్భం దాల్చిన ఘటనలు వస్తున్నాయని సంబంధిత శాఖ అధికారులు కౌన్సిలింగ్ ఇవ్వాలని సూచించారు.గ్రామ పంచాయతీ భావనలుకిల్లం కోటా, కుంబిడి సింగి పంచాయతీలకు మంజూరు అయినట్టు తెలిపారు. జి ఏం కొత్తూరు లో మరమత్తులు గురైన రహదారి వెంటనే మరమ్మతులు చేయిస్తామని ఏ ఈ మాణిక్యం తెలిపారు.ట్రైబల్ వెల్ఫేర్ రహదారి పనులలో నాణ్యత సరిగా ఉండటం లేదని స్వయంగా ఎంపీపీ ఆరోపించారు.ఉపాధ్యాయులు పాఠశాల సమయంలో తాగి వచ్చి పిల్లలకు చదువు చెప్పడం లేదని కోరాపల్లి సర్పంచి తెలిపారు. సంయమనం లేకుండా సాయంత్రం 3 గంటకే విద్యార్థులను వదిలి ఉపాధ్యాయులు పాఠశాల నుండి బయలుదేరి ఇంటికి వెళ్లిపోవుచున్నారని లువ్వసింగి ఎంపీటీసీ తెలిపారు.పాఠశాల సమీపంలో దుకాణాలు పెట్టించకుండా చర్యలు తీసు కోవలని పలువూరు సభ దృష్టి కి తీసుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాజ్ కుమార్, వైస్ ఎంపీపీ లో కళ్యాణి, సత్యనారాయణ,ఎ టీ డబ్ల్యూ ఓ నాగాశీరిష, సిడిపిఒ బాలమణి దేవి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## క్వారీలో అక్రమం లేదు.

**మైనింగ్ ఏ డి ఆనంద్.**



**జి.మాడుగుల, నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని తవ్వకాలు చేస్తున్న క్వారీలో ఎలాంటి అక్రమం లేదని పాడేరు మైనింగ్ ఏ డి ఆనంద్ తెలిపారు. శుక్రవారం జి నిట్టాపుట్టు క్వారీ ను ఆకస్మికంగా తనికిచేసిన ఆయన క్వారీ ప్రభుత్వం నిర్దేశించిన ప్రాంతం లోనే అదే స్థలం లో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అనుమతులు లేని చోటా తవ్వకాలు నిర్వహించలేదని ఆయన స్పష్టం చేశారు.క్వారీ కు అన్ని అనుమతులు ఉన్నాయని అన్నారు. ఎక్కడ తప్పిదాలు జరగ లేదని అన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

*జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు*




**కొయ్యూరు అల్లూరి జిల్లా నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** మండలంలో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులుడౌనురు రవికుమార్ ,పి మాకవరంలో ఎస్ సంధ్య, కొమ్మికలో దర్శి సత్యనారాయణ, శరభన్నపాలెం లో అప్పలనాయుడు, వై ఎన్ పాకల లో గీతాంజలి, రామణాపల్లి, మృదుభాషిని, కొయ్యూరు పాఠశాలలో దట్టం మురళి, నడింపాలెం బాలన్న,అలాగే వివిధ పాఠశాలల్లో భారతదేశ మొట్టమొదటి ప్రధాని జవహర్ నెహ్రు చిత్రపటానికి పూలమాలలు వేసి , జ్యోతి ప్రజ్వలన చేసిఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ బాలల దినోత్సవ విశిష్టతను గురించి నెహ్రు జీవిత చరిత్ర గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థి విద్యార్థినులు ఇలాంటి దేశ నాయకులు ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు అనంతరం విద్యార్థులకు చాక్లెట్లు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు

అఖండ భూమి

శనివారం 15-11-2025

## నలంద హైస్కూల్ లో ఘనంగా బాలల దినోత్సవం

విద్యార్థులు నృత్యాలతో అలరించారు







**యర్రగొండపాలెం నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని బాలల దినోత్సవం సందర్భంగా నలంద హైస్కూల్ నందు పండిట్ జవహర్ లాల్ నెహ్రు గారి చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం డైరెక్టర్ మేకల రామకృష్ణ రెడ్డి , కరస్పాండెంట్ పద్మజ ఓబులరెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడటం జరిగింది. విద్యార్థులు నృత్యాలతో అలరించారు. అనంతరం విద్యార్ధులకు బహుమతుల ప్రదానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రామకృష్ణా రెడ్డి , కరస్పాండెంట్ పద్మజ ఓబులరెడ్డి మరియు ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొనటం జరిగింది

## అప్పు చెల్లించలేదని.. ధాన్యం కాంటా ఆపారు..!

ఐకేపి నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని బాధిత గిరిజన రైతు డిమాండ్



**సూర్యాపేట, నవంబర్ 14,(అఖండ బూమి న్యూస్):** సూర్యాపేట మండలం కేసారం గ్రామంలోని ఐకేపి లో జాటోత్ తండా కు చెందిన జాటోత్ నరేష్ నాయక్ అనే రైతు కొన్ని రోజుల క్రితం వడ్లు పోశారు. రెండు రోజులుగా మయిశ్చర్ వచ్చినప్పటికి కేసారం గ్రామానికి చెందిన ఓ పలుకుబడి ఉన్న వ్యక్తి దగ్గర అప్పు తీసుకోని చెల్లించకపోవడంతో గత రెండు రోజులుగా కాంటా వేయకుండా నిలిపివేసిన ఐకేపీ నిర్వాహకులు.

## అల్లూరి జిల్లాలో అక్రమ రిజిస్ట్రేషన్.

తాసిల్దార్ కు బాధితుడు పిర్యాదు.



**అరకువాలీ,నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి జిల్లా అరకులోయ మండలంలోని శరభగుడకి చెందిన కొర్ర మధు పేరున్న భూమిని అక్రమంగా మరో వ్యక్తి పేరుకు భూ రిజిస్ట్రేషన్ మార్చిడి చేశారని ఎమ్మార్వోకు ఫిర్యాదు చేశారు. అరకు వ్యాలీ మండలంలోని అల్లూరి సీతారామరాజు పబ్లిక్ స్కూల్ వెనకాల ఖాతా నెం-441పి సర్వేనెం-179 తన భూమి విక్రయించకుండానే,తన పేరున్న రికార్డులు మరో వ్యక్తి పేరుమీద అక్రమంగా మార్చినట్లు ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేశారు. తప్పుడు రికార్డులు సృష్టించి అక్రమార్కులకు పాల్పడిన అధికారులపై కఠిన చర్యలు తీసుకొని పూర్తిస్థాయిలో విచారణ చేయాలని బాధితుడు కోరారు.

## పండిత్ జవాహర్‌లాల్ నెహ్రూ 136 వ జయంతి.



**యానం నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** స్వాతంత్ర్య భారతదేశ మొదటి ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ 136 వ జయంతి సందర్భంగా ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించిన ప్రాంతీయ పరిపాలన అధికారి అంకిత్ కుమార్ ఐ.ఎ.ఎస్, ఎస్సై-పునీత్ రాజ్,హంసాని రామలక్ష్మణుడు,కొల్లు ప్రసాద్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## చెరువును ప్రత్యేక పార్కుగా తీర్చిదిద్దుతాం

నాతవరం ఎంపీడీవో



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల చెర్లోపాలెం గ్రామంలో గల చెరువును ఒక ప్రత్యేక పార్కుగా తీర్చిదిద్దాలని గ్రామ ప్రజలు నాయకులు గ్రామ సభలో కోరగా పార్కుగా తీర్చిదిద్దడానికి గ్రామ సభలో తీర్మానించడం జరిగింది గ్రామ నాయకులతో కలిసి చెరువులు ఎంపీడీవో పరిశీలించి తక్షణమే ఇస్టిమేషన్ వేసి మాకు అందించమని ఆదేశాలు జారీ చేశారు ప్రత్యేక చొరవ తీసుకున్న అధికారులకు గ్రామ ప్రజలు నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు

## అల్లూరి జిల్లాలో పలు సమస్యలపై వినతి.

మీకోసంలో సమస్యపై పిర్యాదు చేసాం

-చుంచు రాజబాబు, గొండ్వాన దండాకారణ్య పార్టీ.



**పాడేరు, నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి జిల్లాలో నెలకొన్న పలు సమస్యలపై శుక్రవారం మీకోసంలో గోండ్వానా దండకారణ్య పార్టీ అరకు కార్యదర్శి చుంచు రాజబాబు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చారు.అందులో భాగంగా హుకుంపేటలో రోడ్డు ఆక్రమణలు,ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది సమయపాలన పాటించాలని, హుకుంపేట తహసిల్దార్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం ద్వారా వచ్చే ఫిర్యాదులను త్వరగా సమాచారం ఇవ్వాలని కొరమన్నారు, అలాగే కొయ్యూరు మండలంలో యు.చీడిపాలెం పంచాయతీకి సంబంధించిన అంగన్వాడి కార్యకర్త సక్రమంగా విధులు నిర్వహించటం లేదని, పెదబయలు మండలం బొడ్డగోంది గ్రామంలో మంచినీటి సమస్య,బీటీ రోడ్డు సమస్యలపై పిర్యాదు చేయడం జరిగిందన్నారు. అధికారులు సానుకూలంగా స్పందించారని తెలిపారు.

## గోమంగిని మండలంగా ప్రకటించాలి.

స్థానిక ప్రజల పోరాటాలకు గొండ్వానా దండకారణ్య పార్టీ సంపూర్ణ మద్దతు.



**హుకుంపేట, నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గోమంగిని మండలంను ప్రకటిస్తూ ఉత్తర్వులు వెంటనే జరీ చేయాలని అరకు నియోజకవర్గం జీడీపీ పార్టీ కార్యదర్శి చుంచు రాజబాబు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పెదబయలు మండలాన్ని కేంద్ర బిందువుగా ఉన్న గోమంగిని మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తే గోమంగి అనుకుని ఉన్న మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలు 17 పంచాయితీలు అభివృద్ధి చెందుతుందని, దశాబ్దాల కాలాల నుండి గోమంగి మండలం ఏర్పాటు చేయాలని రాజకీయ పార్టీలకు,సంఘాలకు అతీతంగా ప్రజలు పోరాటాలు నిర్వహిస్తు న్నారని, మండలం ఏర్పడితే విద్యా,వైద్యం,విద్యుత్, రోడ్లు, మరింత అభివృద్ధి చెందుతుందని,మేం కూడా ఆ ప్రాంతాల్లో అనేకమార్లు పర్యటించడం జరిగిందన్నారు. పెదబయలు మండలం ఒరిస్సా బోర్డర్ కు ఆనుకొని ఉండడంతో మండలం మొత్తం పంచాయతీలో గోమంగిపంచాయతీ వైపే ఆనుకుని ఉందని అభివృద్ధికి అమడ దూరంలో ఉన్న గోమంగి మండలం కావాలని చుట్టుపక్కల ప్రజలు చేస్తున్నా న్యాయబద్ధమైన పోరాటానికి రాష్ట్ర ప్రభుత్వం గోమంగి మండలం ఏర్పాటు చేస్తున్నట్టు ప్రతిపాదించిందని, అయితే దీన్ని అడ్డుకునే ప్రయత్నాలు కొంతమంది చేస్తున్నారు.గోమంగి మండలం రాకుండా అడ్డుకోవడం అంటే గోమంగి,లింగేటి,బొంగరం పోయిపల్లి,జంగూడ,ఇంజరి లక్ష్మీపేట,గిన్నెలకోట తదితర17 పంచాయితీల అభివృద్ధిని అడ్డుకోవడ మేనని,పార్టీలకు సంఘాలకు అతీతంగా పోరాటం చేస్తున్న గోమంగి ప్రాంత ప్రజలకు, ఆ పోరాటాలకు మద్దతిచ్చి సహకరించాలని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మండలం ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేస్తారు.

# బేతెస్థ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం

చార్లెట్ అనాధ ఆశ్రమంలో కేక్ కటింగ్,ప్యాడ్స్, కంపాక్స్ లు పంపిణి

నేటి బాలలే రేపటి పౌరులు

చార్లెట్ చారిటబుల్ ఫౌండేషన్ నిర్వాహకులు జాటోత్ డేవిడ్ రాజు రంగమ్మ లకు ఘన సన్మానం

శ్రీమతి దుర్గం కరుణ శ్రీ - ప్రభాకర్






**సూర్యాపేట, నవంబర్ 14,(అఖండ బూమి న్యూస్):** రామకోటి తండా, 4వ వార్డు సూర్యాపేట పట్టణ కేంద్రంలోని చార్లెట్ అనాధ ఆశ్రమం నందు బాలల దినోత్సవం సందర్భంగా బేతెస్థ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, పిల్లలకు స్విట్స్ పంచిపెట్టి శుభాకాంక్షలు తెలియజేశారు, అనంతరం శ్రీమతి దుర్గం కరుణశ్రీ ఆశ్రమం పిల్లలకు ప్యాడ్స్, కంపాక్స్ బాక్స్ లు పంపిణి చేసి, వారు మాట్లాడుతూ భారతదేశ మొట్ట మొదటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినోత్సవం సందర్భంగా బాలల దినోత్సవం ప్రతి సంవత్సరం నవంబర్ 14 న జరుపుకుంటారననీ, పిల్లల హక్కులు, విద్య మరియు వారి సంక్షేమంపై అవగాహన పెంచడమే దీని ముఖ్య ఉద్దేశ్యం,జవహర్‌లాల్ నెహ్రూ 1889 నవంబర్ 14న జన్మించిన నెహ్రూ స్వతంత్ర భారతదేశానికి తొలి ప్రధాని అనీ, పిల్లలంటే ఆయనకు చాలా ఇష్టం అనీ, దేశ భవిష్యత్తుగా పిల్లలను భావించేవారనీ "నేటి బాలలే రేపటి పౌరులుగా"వారు అభివర్ణించేవారననీ అందువల్ల ఆయనను ముద్దుగా "చాచా నెహ్రూ" అని కూడా పిలిచేవారనీ అన్నారు. ఈ సందర్భంగా బేతెస్థ ఫౌండేషన్ వ్యవస్థాపకులు దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ పిల్లలు మీరు బాగా చదువుకొని గొప్పవారు కావాలని అన్నారు. అనంతరం ఇంత మంది పిల్లలను చేరదీసి పోషిస్తూ, ఇప్పటికే 120 మంది పిల్లలకు పైగా ఇక్కడ చదివించి, కొంతమంది నిరుపేద పిల్లలకు వివాహాలు జరిపించి, వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణి చేసి ఇంకా ఎన్నో చారిటి కార్యక్రమాలు నిస్వార్థంగా ప్రజలకు అందిస్తూ సేవా చేస్తున్నా చార్లెట్ ఆశ్రమం నిర్వాహకులు జాటోత్ డేవిడ్ రాజు - రంగమ్మ లను శాలువా, మెమంటోతో ఫౌండేషన్ తరుపున ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమం లో యడవెల్లి చిన్న వెంకటేశ్వర్లు, టాటా లైఫ్ మరియు స్టార్ హెల్త్ మ్యానేజర్ బచ్చలకూరి విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కె. జీ .బీ. వీ.లో బాలల దినోత్సవ (నెహ్రూ జయంతి) వేడుకలు







పుల్లల చెరువు కె. జీ.బీ. వీ. ప్రిన్సిపల్ లిల్లీ ప్రకాష్ వాణి

**పుల్లల చెరువు నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** పుల్లల చెరువు కె. జీ.బీ.వీ.లో పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఏటా నవంబర్ 14 వ తేదీన నిర్వహించే బాలల దినోత్సవ వేడుకలు శుక్రవారం స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నందు ఘనంగా జరిగాయి. అనంతరం ప్రిన్సిపల్ లిల్లీ ప్రకాష్ వాణి ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు కలిసి జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి కేకు కోసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే నవంబర్ 14వ తేదీన బాలుల దినోత్సవాం వేడుకలు ప్రిన్సిపాల్ లిల్లీ ప్రకాష్ వాని విద్యార్థులతో కలిసి ఘనంగా నిర్వహించారు.. అనంతరం విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించారు. ఆట పాటలతో విద్యార్థులను ప్రోత్సహించారు. అనంతరం ప్రిన్సిపాల్ ఢిల్లీ ప్రకాష్ వాణి బాలుల గురించి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు. పిల్లలకు ఎంతటి స్వేచ్ఛ, విలువ ఇవ్వాలో అర్థం చేసుకోవడానికి. కానీ రేపటి భవిష్యత్తును తరగతి గదులకు మాత్రమే పరిమితం చేస్తూ ఉన్నారు చాలా మంది. నిజంగా పిల్లలను అర్థం చేసుకుని వారి అభిరుచులకు తగ్గట్లు ప్రోత్సహించే తల్లిదండ్రులు ఎంత మంది ఉన్నారో ఒకసారి ఆలోచించుకోవాలి. కేవలం స్కూల్లో చేర్పిస్తే తల్లిదండ్రుల పని అయిపోతుందని కొంత మంది భావిస్తున్నారు. అలాగే పిల్లలు కూడా మార్కులు ఒక్కటే లక్ష్యంగా ఉంటున్నారు. ఈ విషయంలో మార్పు రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నేటి సాంకేతిక యుగంలో చంద్రుడి మీదకు వెళ్లగలిగాం కానీ పిల్లల మనసుని అర్థం చేసుకోవడంలో విఫలం అవుతున్నాం అని మాత్రం ఒప్పుకోవాలి. అయితే.. ఇది అందరికీ కాదు కొంతమందికి మాత్రమే వర్తిస్తుంది. అలాగే జవహర్ లాల్ నెహ్రూ గురించి మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటం లో నెహ్రూ పాత్ర ఎనలేనిదని, మహాత్మా గాంధీ నేతృత్వంలో దేశం కోసం ఎన్నో త్యాగాలు చేశారని స్వతంత్ర భారత తొలి ప్రధానిగా ఎన్నో సంస్కరణలకు ఆయన శ్రీకారం చుట్టారని,ఆయన మేధస్సు,ప్రజ్ఞ పాఠవాలు మన దేశ పునాదులను బలంగా నిర్మించాయని అన్నారు.నెహ్రూ కి చిన్న పిల్లలంటే బాగ ఇష్టమని, నేటి బాలలే రేపటి పౌరులని,వారే మన దేశ భవిష్యత్తు నిర్దేశుకులని అనే వారు.అందువల్ల బాలల మీద ప్రేమ ,అభిమానం తో తన పుట్టినరోజును బాలల దినోత్సవం గా జరుకుపునేవారు.మన దేశ భవిష్యత్తు కోసం ఆయన కన్న కలలను నెరవేరుస్తూ ఆయన ఆదర్శాలను,ఆశయాలను, మనం కొన సాగించాలని అన్నారు ఈ కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపల్ లిల్లీ ప్రకాష్ వాణి ఉపాధ్యాయినిలు,విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ఘనంగా బ్రిలియంట్ హైస్కూలు లో బాలల దినోత్సవ (నెహ్రూ జయంతి) వేడుకలు



**యర్రగొండపాలెం నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఏటా నవంబర్ 14 వ తేదీన నిర్వహించే బాలల దినోత్సవ వేడుకలు శుక్రవారం స్థానిక బ్రిలియంట్ హైస్కూలు నందు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బ్రిలియంట్ హైస్కూలు కరస్పాండెంట్ బి.కుల్లాయప్ప ( కె. పి) బ్రిలియంట్ హైస్కూలు ఉపాధ్యాయులు జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి కేకు కోసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కె.పి మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటం లో నెహ్రూ పాత్ర ఎనలేనిదని, మహాత్మా గాంధీ నేతృత్వంలో దేశం కోసం ఎన్నో త్యాగాలు చేశారని స్వతంత్ర భారత తొలి ప్రధానిగా ఎన్నో సంస్కరణలకు ఆయన శ్రీకారం చుట్టారని,ఆయన మేధస్సు,ప్రజ్ఞ పాఠవాలు మన దేశ పునాదులను బలంగా నిర్మించాయని అన్నారు.నెహ్రూ కి చిన్న పిల్లలంటే బాగ ఇష్టమని, నేటి బాలలే రేపటి పౌరులని,వారే మన దేశ భవిష్యత్తు నిర్దేశుకులని అనే వారు.అందువల్ల బాలల మీద ప్రేమ ,అభిమానం తో తన పుట్టినరోజును బాలల దినోత్సవం గా జరుకుపునేవారు.మన దేశ భవిష్యత్తు కోసం ఆయన కన్న కలలను నెరవేరుస్తూ ఆయన ఆదర్శాలను,ఆశయాలను, మనం కొన సాగించాలని అన్నారు ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ హైస్కూలు ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు అబ్దుల్ కలాం ఫౌండేషన్ దుస్తులు పంపిణీ




**కర్లపాలెం నవంబర్ 14 రిపోర్టర్ వినయ్ (అఖండ భూమి న్యూస్):** కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కర్లపాలెం పంచాయతీ లోని పారిశుద్ధ్య కార్మికులు 10 మందికి నూతన దుస్తులను ఫౌండేషన్ ప్రెసిడెంట్ గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష అందజేశారు ఈ సందర్భంగా పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం నిత్యావసర సరుకులు దుప్పట్లు అనారోగ్యంగా ఉన్న వారికి ఆర్థిక చేయూత అందిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో షేక్ మస్తాన్ వలి ఆర్మీ రిటైర్డ్ టీడీపీ ఎస్టీ సెల్ అధ్యక్షులు కట్టా శ్రీనివాసరావు షేక్ ఇబ్రహీం షేక్ బాష ఉప్పలపాటి వెంకటేశ్వరరాజు తదితరులు పాల్గొన్నారు

## దశాబ్దకాలంగా నిర్మాణంలో అంగన్వాడీ భవనం

అసంపూర్తిగా ఉన్న అంగన్వాడీ భవనాన్ని పూర్తి చెయ్యాలి..

గిరిజన మహిళ సంఘం మండల అధ్యక్షురాలు, కాసులమ్మ స్వాభి



**అనంతగిరి,నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** అసంపూర్తిగా ఉన్న కితలంగి అంగన్వాడీ భవనాన్ని పూర్తిచేయాలని గిరిజన మహిళ సంఘం మండల అధ్యక్షురాలు కాసులమ్మ స్వాభి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. అనంతగిరి మండలం, కోనాపురం గ్రామ పంచాయతీ కేంద్రంలో 2015సంవత్సరంలో భవన నిర్మాణం పని మొదలు పెట్టి నేటి టివరకు పూర్తి చేయకపోవడం దారుణమని ఆమె తెలిపారు. గతంలో ఇదే తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు సుమారు రూ.12లక్షలతో అంగన్వాడీ భవన నిర్మాణానికి నిధులు వచ్చాయన్నారు, అ నిధులు పంచాయతీరాజ్ శాఖ నుండి మంజూరు అయిందని అయితే భవన నిర్మాణం పూర్తి చేయకుండా గుత్తేదారు మధ్యలోనే అసంపూర్తిగా వదిలేసారని అన్నారు.దింతో అంగన్వాడి కేంద్రంలో ఉండవలసిన పిల్లలు అద్దె భవనంలో ఉంటున్నారని అన్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్,ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారిణి,సంబంధిత అధికారులు చొరవతీసుకొని అంగన్వాడి కేంద్రం నిర్మాణాన్ని అసంపూర్తిగా వదిలేసిన గుత్తేదారుపై చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా అసంపూర్తిగా ఉన్న అంగన్వాడి భవనాన్ని పూర్తి చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

## మైనర్లు వాహనాలు నడిపితే జరిమానా తప్పదు

ఎస్ఐ ఎల్ సంపత్ కుమార్



**పుల్లల చెరువు నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎల్ సంపత్ కుమార్ ద్విచక్ర వాహనాలను నడుపుతున్న ఐదుగురు మైనర్లని గుర్తించి వారు నడుపుతున్న ద్విచక్ర వాహనాలని పోలీస్ స్టేషన్ కి తీసుకువచ్చి ద్విచక్ర వాహన యజమానులను మైనర్ల యొక్క తల్లిదండ్రులని పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి, వారికీ మొదటిసారి కనుక ఒక్కొక్క ద్విచక్ర వాహన యజమానికి %=०%.5035/- రూపాయలు జరిమానా చొప్పున 5 వాహనాలకి %=०%.20,175/- విధించడమైనది. ఇకపై పుల్లలచెరువు మండల ప్రజలు ఎవరైనా మైనర్లకి వారి యొక్క వాహనాలు నడుపుటకు అనుమతించిన ఎడల అటువంటి వాహనాలను సీజ్ చేసి కేసు నమోదు చేసి కోర్టు కు హాజరు పరుస్తామని, వారిపై కఠినమైన చర్యలు తీసుకోబడతాయని తెలియజేయుడమైనది

## ముద్రగడ పద్మనాభం తో వైసీపీ నేతల భేటీ



**ప్రత్తిపాడు నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** మాజీమంత్రి వైసీపీ పిఏసి సభ్యులు ముద్రగడ పద్మనాభం తో వైసీపీ నాయకులు మాజీ మంత్రి చెల్లుబోయిన వేణు, రాజమహేంద్రవరం వైసీపీ పార్లమెంట్ ఇంచార్జ్ గూడూరి శ్రీనివాస్, గోపాలపురం మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు భేటీ అయ్యారు. వైసీపీ నాయకులకు ముద్రగడ గిరిబాబు స్వాగతం పలికారు. రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిస్థితులపై చర్చించారు. మాజీ మంత్రి చెల్లిబోయిన వేణు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ను ఆపే వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. డాక్టర్ గూడూర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు చేస్తున్న మోసాలను ప్రజల్లోకి తీసుకువెళ్తామని రాష్ట్రానికి మళ్లీ సీఎం గా వైయస్ జగన్ ను గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో తోటరామకృష్ణ పాల్గొన్నారు.

## సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు




**యర్రగొండపాలెం నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం మండలం మెయిన్ రోడ్ లో ట్రాఫిక్కుకు అంతరాయం చేసిన సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తప్పవు అని సీఐ కే. అజయ్ కుమార్, ఎస్సై పీ చౌడయ్య హెచ్చరించారు. లైసెన్సు లేకుండా మద్యం సేవించిన, త్రిబుల్ రైడింగ్ చేసిన వాహనాలను నడిపిన మైనార్టీ తీరకుండా చిన్నపిల్లలు మోటార్ సైకిల్లు నడిపితే కఠినమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. వారిపై కేసు నమోదు చేసి బండి సీజ్ చేసి చలానా విధించడం జరుగుతుంది అన్నారు. బండి తోలుతున్న చిన్నపిల్లలు ఆపి వారికి కౌన్సిలింగ్ ఇచ్చి జరిమానా విధించారు . అదేవిధంగా రోడ్లు ఆక్రమించిన దుకాణాలపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది.

### రోడ్డు మార్జిన్ను ఆక్రమిస్తే చర్యలు తప్పవు

యర్రగొండపాలెం ప్రధాన రహదారిపై రోడ్డుకు ఇరువైపులా స్థలాన్ని ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని సిఐ కే అజయ్ కుమార్ , ఎస్ఐ పి. చౌడయ్య హెచ్చరించారు. రహదారుల్లో రోడ్డు మార్జిన్ స్థలాన్ని ఆక్రమించి చిరు వ్యాపారాలు, తోపుడు బండ్లు నిలిపి వ్యాపారులు నిర్వహిస్తున్న వారిని హెచ్చరించారు. ఫుట్ పాత్ కు అవతల వైపు మాత్రమే పెట్టుకొని వ్యాపారాలు చేసుకోవాలి కానీ ఫుడ్ పాతులను ఆక్రమించి వాహనదారులను, ప్రజలను ఇబ్బంది పెట్టి ట్రాఫిక్ కి అంతరాయం కలిగిస్తే ఉపేక్షించేది లేదని అన్నారు.

## దివ్యాంగుడికి ట్రై సైకిల్ అందజేసి మానవత్వం చాటుకున్న ఎరిక్షన్ బాబు



**యర్రగొండపాలెం నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలోని శుక్రవారం ప్రజా దర్బార్ లో పట్టణానికి చెందిన షేక్ మాబు సుభాని అనే దివ్యాంగుడికి పక్షవాతంతో బాధపడుతున్నానని, తనకు ట్రై సైకిల్ అందించాలని యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు కి అర్జీ అందజేశారు. దీంతో వెంటనే స్పందించి పంచాయతీ సెక్రెటరీ రామసుబ్బయ్య కి చెప్పి అందుబాటులో ఉన్న ట్రై సైకిల్ ను తెప్పించి ఎరిక్షన్ బాబు దివ్యాంగుడైన షేక్ మాబు సుభాని కి అందజేశారు. ఈ సందర్భంగా అతనికి తక్షణమే సమస్య పరిష్కారం చేసినందుకు ఎరిక్షన్ బాబు కి ధన్యవాదములు తెలిపారు. ఎరిక్షన్ బాబు తక్షణ సాయంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ రామ సుబ్బయ్య, యంపి టిసి గుమ్మా. యల్లయ్య,మ్యాక్స,చిట్యాల. వెంగళ్ రెడ్డి,పమిడి మర్రి. కిశోర్, కంచర్ల సత్యనారాయణ,మంత్రు నాయక్, వేగినాటి. శ్రీను తదితరులు పాల్గొన్నారు

## అఖిల్ స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు











**ప్రత్తిపాడు, నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** బాలలు బావి భారతావని స్వప్నాలని అఖిల్ స్కూల్ అధినేత ఇనకోటి గంగాధర్ అన్నారు.కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం అఖిల్ స్కూల్లో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ప్రిన్సిపాల్ ఇనకోటి సునీత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాలలోని చిన్నారులకు ఆటల పోటీలు,పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రత్తిపాడు ఎక్సైజ్ ఎస్ఐ వంశీ రామ్ చేతుల మీదగా బహుమతులు ప్రధానం చేశారు.విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించారు.ఈ సందర్భంగా అధినేత అఖిల్ స్కూల్ అధినేత ఇనకోటి గంగాధర్ మాట్లాడుతూ భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం పురస్కరించుకొని ప్రతి ఏటా నవంబర్ 14న బాలల దినోత్సవం జరుపుకుంటామని విద్యార్థులకు తెలియజేశారు.నేటి బాలలే రేపటి పౌరులంటూ విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ఇంచార్జి నాగశ్రీ,,కాలేజీ ప్రిన్సిపాల్ పిడుగు హరికృష్ణ, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల దేవస్థానా అన్న ప్రసాద వితరణకు పోరుమామిళ్ల కడప జిల్లా వాస్తవ్యులు లక్ష రూపాయలు డొనేట్



**శ్రీశైలం నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైల దేవస్థానం అన్న ప్రసాద వితరణకు,వి. పెద్ద సుబ్బారెడ్డి, పోరుమామిళ్ళ, కడప జిల్లా వారు అన్నప్రసాద వితరణ పథకానికి విరాళం రూ. 1,00,000 /-లను అందజేశారు. ఈ మొత్తాన్ని డిప్యూటీ కార్యనిర్వహణాధికారి ఆర్. రమణమ్మ, పర్యవేక్షకులు పి. దేవికకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం వీరికి,,అందజేయబడ్డాయి.

## వాగ్దేవి బాలికల జూనియర్ కళాశాలలో జవహర్ లాల్ నెహ్రూ జన్మదిన వేడుకలు





**పుల్లల చెరువు నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం మండలంలోని వాగ్దేవి బాలికల జూనియర్ కళాశాలలో బాలల దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. చైర్మన్ కరస్పాండెంట్ కే . అంకమ్మ రావు ఏ. వో. పి. బాలు నాయక్ ఆధ్వర్యంలో పాఠశాలల్లో భారతదేశ మొట్టమొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రు చిత్రపటానికి పూలమాలలు వేసి,జ్యోతి ప్రజ్వలన చేసిఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వాగ్దేవి బాలికల జూనియర్ కళాశాల చైర్మన్ కరస్పాండెంట్ కె అంకమ్మరావు. ఏ వో. పి బాలు నాయక్ మాట్లాడుతూ.. బాలల దినోత్సవ విశిష్టతను, నెహ్రు జీవిత చరిత్ర గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థి విద్యార్థినులు ఇలాంటి దేశ నాయకులును ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు,అనంతరం పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి గెలిపొందిన వాళ్ళకు బహుమతులు ఇచ్చారు. అనంతరం విద్యార్థులకు చాక్లెట్లు బిస్కెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో చైర్మన్. ఏవో. ఉపాధ్యాయులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## నగరం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ను ఆకస్మికంగా తనిఖీలు



అసిస్టెంట్ కమిషనర్ కే విజయ

**చెరుకుపల్లి నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** స్టేషన్ పరిధిలో నమోదైన కేసులను పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారిని కే విజయ అన్నారు. శుక్రవారం నగరం ఎక్సైజ్ శాఖ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలో రికార్డులు పరిశీలించారు. పెండింగ్ ఇన్వెస్టిగేషన్, పెండింగ్ ట్రైల్, ఎన్ బి డబ్ల్యు మరియు లోక్ అదాలత్ కేసులు పరిశీలించి సంబంధిత వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆదాలత్ కేసులను పరిశీలించి త్వరగా క్లియర్ అయ్యేవిధంగా పూర్తి చేయాలని స్టేషన్ సిబ్బందికి, అధికారులకు సూచించారు.

## రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ధర్మవరం శ్రీ ప్రతిభ విద్యాలయ విద్యార్థిని ఎంపిక



**ప్రత్తిపాడు, నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లాలో ఇటీవల జిల్లా వ్యాప్తంగా ఉన్న పలు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల నుండి జిల్లా స్థాయిలో బ్యాడ్మింటన్ పోటీల ఎంపిక పోటీలు నిర్వహించారు.ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో గల శ్రీ ప్రతిభ విద్యాలయ ఇంగ్లీష్ మీడియంలో 8వ%ఎ%తరగతికి చెందిన మట్టం వీర దుర్గా లక్ష్మి ప్రతిభ కనబరిచి,జిల్లా స్థాయి పోటీలకు ఎంపికై,ఆంధ్ర రాష్ట్ర స్థాయికి సెలెక్ట్ అయ్యిందని శ్రీ ప్రతిభ విద్యాలయ అధినేత దాసం శేషారావు తెలియచేసారు.రాష్ట్రస్థాయి బ్యాట్మెంటన్ పోటీలకి ఎంపిక అయిన మట్టం వీర దుర్గా లక్ష్మిని అధినేత శ్రీ దాసం శేషారావు,ఏవో నాగేశ్వరరావు,ప్రధానోపాధ్యాయులు దాకే సత్యనారాయణ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు శ్రీనివాస్ జువ్వల స్వామి,తోటి విద్యార్థులతో పాటు పలువురు అభినందించారు.

## కస్తూర్బా గాంధీ విద్యాలయంలో చిల్డ్రన్స్ డే సెలబ్రేషన్స్ ప్రిన్సిపాల్ యస్.తిరుమల దేవి ఆధ్వర్యంలో బహుమతులు పంపిణీ



**యర్రగొండపాలెం నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం ఎర్రగొండపాలెం నందు చిల్డ్రన్స్ డే సెలబ్రేషన్స్ లో భాగంగా ప్రిన్సిపాల్ యస్.తిరుమల దేవి అధ్యక్షతన విద్యార్థులకు "కాలిగ్రఫీ" నందు పోటీలు నిర్వహించడం జరిగినది. ఈ పోటీలలో0. నిక్కి. 1000 రూపాయలు ప్రథమ బహుమతి పి. సువర్ణ రాణి 500 రూపాయలు ద్వితీయ బహుమతి.వి. హర్షిని- 300 రూపాయలు తృతీయ బహుమతి పొందడం జరిగినది అదేవిధంగా "వాటర్ బెల్" యొక్క ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించడం జరిగినది "త్రాగునీరు"అనే అంశముల గురించి విద్యార్థులకు వివరించడం జరిగినది. ఈకార్యక్రమంలో భాగంగా త్రాగునీటి ప్రాధాన్యతను గురించి తెలియజేయడంతో పాటుగా ప్రతి విద్యార్థినికి ఒక్కొక్క వాటర్ బాటిల్ ను బహుమతిగా అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమములో జవహర్లాల్ నెహ్రూ గారి యొక్క జీవిత విశేషాలను గురించి విద్యార్థినులకు వివరించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిహెచ్ గురమ్మ సక్కుబాయి పి మేరీ సుజా త పి పద్మాభాయ్ జ్యోతి లారెన్స్ పావని నాగమణి స్వాతి భాయ్ మస్తాన్ బి అనిత మరియు విద్యార్థినులు పాల్గొనడం జరిగినది.

## బాలికల పాఠశాల-2లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు

విద్యార్థులు దేశ నాయకులను ఆదర్శంగా తీసుకోవాలి -హెచ్ఎం,బి. మంగమ్మ.





**అనంతగిరి,నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** అనంతగిరి మండలం కేంద్రంలో గల ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల-2లో బాలల దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు బి.మంగమ్మ ఆధ్వర్యంలో పాఠశాలల్లో భారతదేశ మొట్టమొదటి ప్రధాని జవహర్ నెహ్రు చిత్రపటానికి పూలమాలలు వేసి,జ్యోతి ప్రజ్వలన చేసిఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పాఠశాలల ప్రధానోపాధ్యాయురాలు బి.మంగమ్మ మాట్లాడుతూ.. బాలల దినోత్సవ విశిష్టతను, నెహ్రు జీవిత చరిత్ర గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థి విద్యార్థినులు ఇలాంటి దేశ నాయకులును ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు,అనంతరం పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి గెలిపొందిన వాళ్ళకు బహుమతులు ఇచ్చారు. అనంతరం విద్యార్థులకు చాక్లెట్లు బిస్కెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు, వార్డెన్ రాజ్యలక్ష్మి,సిబ్బంది, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## స్టార్ కిడ్స్ పాఠశాలలో బాలల దినోత్సవం వేడుకలు





**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల పట్టణంలోని స్టార్ కిడ్స్ పాఠశాలలో బాలల దినోత్సవం వేడుకలను ప్రిన్సిపాల్ కోటేశ్వరమ్మచిన్నారులతో కలిసి ఘనంగా నిర్వహించారు భారత తొలి ప్రదాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని బాలల దినోత్సవం సందర్భంగా స్టార్ కిడ్స్ పాఠశాల నందు పండిట్ జవహర్ లాల్ నెహ్రు చిత్రపటానికిప్రిన్సిపాల్ కోటేశ్వరమ్మ పూలమాల వేసినివాళి అర్పించారు విద్యార్దులకు బహుమతుల అందజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయు ప్రియా సాహిత్య గాయత్రి లహరి స్వప్న రహీన శాంతి పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## లోకేశ్ విస్తృత ప్రచారమే ఎన్డీయే విజయంలో కీలక పాత్ర పోషించింది : ప్రత్తిపాటి

బిహార్ ఎన్నికల ప్రచారంలో లోకేశ్ అడుగుపెట్టినప్పుడే ఎన్డీయే విజయపరంపర మొదలైంది.

ఏపీని పెట్టుబడులకు గేట్ వేగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు, లోకేశ్ లదే.

జనవరి నాటికి 22 ఏ(1) సీ సమస్య పరిష్కించాలని ప్రభుత్వం గట్టి పట్టుదలతో ఉంది.

సుప్రీంకోర్టు నిర్ణయమైనందున మున్ముందు న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా సమస్య పరిష్కరించాలనే ఆలోచనలో ముఖ్యమంత్రి ఉన్నారు.

2019 ఎన్నికల్లో సమస్య పరిష్కరిస్తానన్న జగన్ చివరకు రైతుల్ని మోసగించాడు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) నిర్వహించి, విలేకరులతో మాట్లాడిన మాజీమంత్రి ప్రత్తిపాటి.





**చిలకలూరిపేట నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** టీడీపీ జాతీయప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ ఎక్కడ అడుగుపెడితే అక్కడ విజయపరంపర కొనసాగుతుందని చెప్పడానికి బిహార్లో ఎన్డీయే కూటమి విజయమే నిదర్శనమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఏపీని పెట్టుబడులకు గేట్ వే గా మార్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు, లోకేశ్ లకే దక్కుతుందని ఆయన స్పష్టంచేశారు. శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కారవేదిక (గ్రీవెన్స్)లో భాగంగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ప్రత్తిపాటి... వాటి పరిష్కారంపై అధికార యంత్రాంగానికి సూచనలుచేసి, అర్జీదారులకు భరోసా ఇచ్చారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. బిహార్ ఎన్నికల ఫలితాలు, విశాఖ సీఐఐ సమ్మిట్ నిర్వహణ, 22 ఏ (1) సీ సమస్య పరిష్కారం. 167 ఏ బైపాస్ అంశాలపై స్పందించారు. ఏపీని పెట్టుబడులకు గేట్ వే గా మార్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ లకే దక్కుతుందని, విశాఖ సీఐఐ సదస్సు ప్రారంభానికి ముందే వారిద్దరి సమక్షంలో 3.50 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంఓయూలు జరగడం వారిపై పారిశ్రామికవేత్తలకు ఉన్న అపారమైన నమ్మకానికి నిదర్శనమని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. సదస్సు జరిగే రెండు రోజుల్లో రాష్ట్రానికి పెట్టుబడుల వరద పారుతుందన్న ఆయన, రెన్యూ పవర్ చైర్మన్ సుమంత్ సిన్హా వ్యాఖ్యలే అందుకు నిదర్శనమన్నారు. చంద్రబాబు, లోకేశ్ లు పారిశ్రామికవేత్తల్ని ఒప్పించి, మెప్పించే విధానం అద్భుతంగా ఉంటుందన్న సిన్హా వ్యాఖ్యలతో ప్రపంచ పారిశ్రామిక విప్లవంలో ఏపీ విశేష పాత్ర పోషించబోతోందని స్పష్టమవుతోందన్నారు. పనిచేసే ప్రభుత్వం ఉంటే ప్రజలకు, రాష్ట్రానికి ఎలాంటి మేలు జరుగుతుందో చెప్పడానికి చంద్రబాబు, లోకేశ్, పవన్ కల్యాణ్ ల నాయకత్వమే నిదర్శనమన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ వల్లే పారిశ్రామికవేత్తల చూపు ఏపీవైపు మరలిందన్నారు. చంద్రబాబు వంటి అనుభవజ్ఞుడి పనితీరుతో విశాఖ సదస్సు పలు కీలక ఒప్పందాలకు, లక్షలకోట్ల పెట్టుబడులకు కేంద్రగా మారడం యావత్ తెలుగుజాతికే గర్వకారణమని ప్రత్తిపాటి తెలిపారు. ప్రభుత్వ వేగం చూస్తుంటే రాబోయే రెండేళ్లలోనే 20లక్షల ఉద్యోగాల హామీ నెరవేరే అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు.

**జనవరి నాటికి 22 ఏ(1) సీ సమస్య పరిష్కించాలని ప్రభుత్వం గట్టి పట్టుదలతో ఉంది**

ప్రజలు ఎదుర్కొంటున్న అతి ప్రధాన సమస్య అయిన 22 ఏ(1) సీ పరిష్కారంపై గతంలో టీడీపీ ప్రభుత్వమే దృష్టిపెట్టిందని, 2014-19లో నాటి చంద్రబాబు ప్రభుత్వం కేబినెట్ ఆమోదముద్ర వేసి, బిల్లును రాష్ట్రపతికి పంపడం జరిగిందన్నారు. తర్వాత ప్రభుత్వం మారడం.. ఎన్నికల సమయంలో సమస్య పరిష్కరిస్తానని చెప్పిన జగన్.. అధికారంలోకి రాగానే తన పబ్బం గడుపుకొని, ప్రజల్ని మోసగించారని ప్రత్తిపాటి చెప్పారు. 22 ఏ(1) సీ సమస్య అనేది ఏ వ్యక్తో, ప్రభుత్వమో సృష్టించింది కాదని, కొందరు సుప్రీంకోర్టును ఆశ్రయించడం వల్ల ఉత్పన్నమైందన్నారు. కూటమిప్రభుత్వం ఈ సమస్య పరిష్కారంపై కేబినెట్ సబ్ కమిటీ వేసిందన్నారు. జనవరి నాటికి సమస్య పరిష్కారం చేయాలనే గట్టి పట్టుదలతో ముఖ్యమంత్రి ఉన్నారని ప్రభుత్వం ఆదిశగా పనిచేస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 5 లక్షల మంది 22ఏ(1) సీ సమస్య వల్ల ఇబ్బందులు పడుతున్నారని, అలానే పట్టణంలో సగం మంది బాధపడుతున్నారని ప్రత్తిపాటి చెప్పారు. సుప్రీంకోర్టు నిర్ణయమైనందున భవిష్యత్ లో ఎలాంటి న్యాయపరమైన సమస్యలు లేకుండా ప్రజలకు మేలు చేయాలనే ఆలోచనలో చంద్రబాబు ఉన్నట్టు ప్రత్తిపాటి తెలిపారు.

**రైతులకు గత అవినీతి మంత్రి అన్యాయం చేశారు**

నియోజకవర్గం నుంచి గతంలో ప్రాతినిధ్యం వహించిన అవినీతి మంత్రి అనాలోచిత నిర్ణయాల వల్ల 167 ఏ బైపాస్ కు భూములిచ్చిన రైతులకు తీవ్ర నష్టం జరిగిందని, ఇప్పటికీ చాలామంది రైతులకు ప్రభుత్వ పరిహారం అందలేదని ప్రత్తిపాటి తెలిపారు. తక్కువ ధర నిర్ణయించిన రైతులు న్యాయం కోసం ఆర్బిట్రేషన్ ను సంప్రదిస్తున్నారన్నారు. తాముకూడా వారికి అదే చెబుతున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. పూర్వీకుల నుంచి వారసత్వంగా వచ్చిన ఆస్తులు, భూములు కోల్పోయిన రైతులకు న్యాయం జరగకపోతే చాలా సమస్యలు ఏర్పడతాయన్నారు. నేడు గ్రీవెన్స్ లో ఈ సమస్యపై రైతులు తనను సంప్రదించారని, వారికి న్యాయం చేసే ఆలోచనలో ఉన్నామని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, బీజేపీ నాయకులుశివనాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, ప్రధాన కార్యదర్శి మద్దుమలా రవి, టీడీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది...

ఆదర్శ దివ్యాంగుల ఆశ్రమం నందు ఉపకరణములు అందజేసిన ఎమ్మెల్యే గోరంట్ల...







**రాజమహేంద్రవరం నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని రూరల్ శాసనసభ్యులు శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. ఈరోజు నామవరంలో ఉన్న ఆదర్శ దివ్యాంగుల ఆశ్రమం వార్షికోత్సవం సందర్భంగా జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం వారిచే దివ్యాంగులకు ఏర్పాటుచేసిన 3వీల్ చైర్స్, 5క్రాచ్చేస్, 5చేతి కర్రలు అర్హులైన వారికి ఎమ్మెల్యే గోరంట్ల అందజేశారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగులను ఆదుకునేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళుతుందని, అర్హులైన వారికి 6000 నుండి 15 వేల రూపాయల వరకు ప్రతినెల పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుందని, వారి నైపుణ్యానికి తగ్గట్టుగా ఉద్యోగ కల్పన కల్పించే విధంగా రోజుల్లో ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అందులకు, బధిరులకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించి వారికి కూడా తగిన పరికరాలు అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నిచ్చని కోళ్ల సత్తిబాబు, పెంకే కోటేశ్వరరావు, యర్ర ఉమా మహేశ్వరి, అంకం గంగరాజు, అవ్వ లక్ష్మి, వర్రె రవి, చిక్కాల దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## "58"వజాతీయ గ్రంథాలయ వార్షికోత్సవంలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ పి. శ్రీ హరి బాబు



**చిలకలూరిపేట నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** "58"వ "జాతీయ గ్రంథాలయ వార్షికోత్సవంలో.ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ పి. శ్రీ హరి బాబు మాట్లాడుతూ పూర్వంలో స్వతంత్ర ఉద్యమాలలో గ్రంథాలయాలు ముఖ్య పాత్ర పోషించాయి అని,ఆ రోజులలో రేడియో లు కూడా ఉండేవికావునీ, స్వాతంత్ర ఉద్యమాలు గురించి తెలియాలి అంటే గ్రంథాలయలలోనే తెలిసేవి. ఆ గ్రంథాలయాలలో ఎక్కడ ఏమి జరిగింది, స్వాతంత్ర ఉద్యమాలలో ఎలా ముందుకు కొనసాగాలి అని గ్రంథాలయాలకు వెళ్లి చదువుకోని ఉద్యమలు కొనసాగిచేవారనీ 'పూర్వం రోజులలో 'బీద విద్యార్థులు' ఉన్నత చదువులు చదువుకోవడం లో" గ్రంథాలయాలు ఎంతో తోడ్పడ్డాయని ఎంతోమంది ఉన్నత స్థానాల్లో అధిరోహించుటకు గ్రంథాలయాలు ముఖ్య పాత్ర పోషించాయి. రాను రాను గ్రంథాలయాల ప్రాధాన్యత తగ్గిపోతుంది అని రాబోవు తరాల వారికి గ్రంథాలయం ప్రాముఖ్యతను తెలియజేయాలని గ్రంథాలయాలు మనగడలో ఉంచాలని భవిష్యత్తు తరాల వారికి గ్రంథాలయలా విలువ తెలియజేయాలని ' "బాలల దినోత్సవం సందర్భంగా " నేటి విద్యార్థులే భవిష్యత్ లో దేశాన్ని అభివృద్ధి లోనీకి తీసుకువచ్చే వారు అని " పిల్లలకి విద్య ఎంతో అవసరం అన్ని " విద్యార్థులకు చదువు విలువ, గ్రంథలయాలు ప్రాముఖ్యత ' ఉపాధ్యాయులు తెలిచేయాలి అని మునిసిపల్ కమీషనర్ పేర్కొన్నారు

## రావులపాలెం రూరల్ సీఐ విద్యాసాగర్ ఆధ్వర్యంలో రహదారి భద్రతపై అవగాహన, డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు.





**ఆలమూరు, నవంబర్?14(అఖండ భూమి న్యూస్):** రావులపాలెం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సీహెచ్ విద్యాసాగర్ తమ సిబ్బందితో కలిసి శుక్రవారం రహదారి భద్రతపై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాల్సిన ఆవశ్యకతపై విస్తృత అవగాహన కల్పించారు. రహదారి ప్రమాదాల నివారణలో హెల్మెట్ ఎంత ముఖ్యమైన పాత్ర పోషిస్తుందో వివరించారు.అదేవిధంగా డ్రంకెన్ డ్రైవ్ (మద్యం సేవించి వాహనం నడపడం) నిరోధక చర్యల్లో భాగంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ముగ్గురిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు.?అనంతరం వాహనాల పత్రాలను తనిఖీ చేయగా, సరైన రికార్డులు లేని 20 మంది వాహనదారులపై మోటారు వాహనాల చట్టం (ఎంవి యాక్ట్) ప్రకారం చలానాలు విధించారు. ఈ కార్యక్రమం ప్రజల్లో ట్రాఫిక్ నిబంధనల పట్ల మరింత బాధ్యత పెంచడానికి దోహదపడుతుందని సీఐ విద్యాసాగర్ తెలిపారు.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన నాతవరం ఎస్సై కు ప్రశంస పత్రం









**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** ఉత్తమ ప్రతిభ కనబరిచిన నాతవరం మండలం ఎస్సై వై తార్కేశ్వరరావుకు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ప్రశంస పత్రంతో పాటు అభినందించారు అనకాపల్లి జిల్లాలో జరిగే నేర సమీక్ష సమావేశం లో అక్టోబర్ నెలలో శాంతిభద్రతలకు పరిరక్షణలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను ఈ ప్రశంసా పత్రం అందుకున్నారు ఈ సందర్భంగా ఎస్సై తారకేశ్వరరావును పలువురు అభినందించారు

## యుటిఎఫ్ ప్రత్తిపాడు మండల ఎన్నిక ఏకగ్రీవం

అధ్యక్ష కార్యదర్శులుగా కోడి శ్రీనివాస్,ఎంవి రమణ



**ప్రత్తిపాడు, నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** యుటిఎఫ్ ప్రతిపాడు మండలం ఎన్నిక ఏకగ్రీవం అయింది.అధ్యక్ష కార్యదర్శులుగా కోడి శ్రీనివాసరావు,ఎన్వి రమణలను ఎన్నుకున్నారు.శుక్రవారం యుటిఎఫ్ నూతన కార్యవర్గ ఎన్నిక మండల వనరుల కేంద్రం వద్ద నిర్వహించడం జరిగింది.ఎన్నికల అధికారిగా జిల్లా కార్యదర్శి ఎస్. వీరబాబు పరిశీలకులుగా,జిల్లా గౌరవాధ్యక్షులు సాయిరాం వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ వి. వి. రమణ, జిల్లా కుటుంబ సంక్షేమ డైరెక్టర్ రామలింగేశ్వర రావు, జిల్లా మెంబర్ సిహెచ్. ఐ గణేష్, శేషు కుమారి మండల కార్యవర్గ సభ్యులు మండలం యుటిఎఫ్ కార్యకర్తలు ఈ ఎన్నికల్లో హాజరయ్యారు.నూతనంగా గౌరవ అధ్యక్షులుగా జి ఎస్ ప్రసాద్ బాబు ఎన్నికయ్యారు.అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసరావు, రమణలు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల పెరుగుదల జరిగేటట్లు భవిష్యత్తు కార్యాచరణ చేస్తామని అదేవిధంగా ప్రభుత్వ పాఠశాల్లో నాణ్యమైన విద్యని అందించడానికి ప్రత్యేక ఉపాధ్యాయులకు కృషి చేస్తారని వారి సమస్యల పట్ల భరోసాగా ఉంటామని తెలిపారు.

## బాలుల దినోత్సవం వేడుకలు

రామసముద్రం ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ సిహెచ్ రమేష్ బాబు



**పుల్లల చెరువు నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం మండలంలోని రామసముద్రం గ్రామంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శుక్రవారం జవహర్ లాల్ నెహ్రూ జన్మదిన వేడుకలనీ ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సిహెచ్ రమేష్ బాబు ఆధ్వర్యంలో జరిగిన నవంబర్ 14న జవహర్ లాల్ నెహ్రూ జన్మదిన సందర్భంగా బాలల దినోత్సవం జరుపుకుంటామని అన్నారు అనంతరం ప్రిన్సిపల్ సిహెచ్ రమేష్ బాబు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు కలిసి జవహర్ లాల్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.అలాగే పిల్లలకి ఆటపాటలు పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. అనంతరం ప్రిన్సిపల్ సిహెచ్ రమేష్ బాబు మాట్లాడుతూ బాలల దినోత్సవ విశిష్టతను నెహ్రూజీ చరిత్ర గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థి విద్యార్థినిలు ఇలాంటి దేశ నాయకులను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల ప్రిన్సిపల్ సిహెచ్ రమేష్ బాబు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వజ్రకూటంలో లక్ష్మీ సమేత వెంకటేశ్వర స్వామి పెళ్ళికొడుకాయానే

నేడు వైభవంగా స్వామివారి దివ్య కళ్యాణ మహోత్సవం

ఏర్పాట్లన్నీ పూర్తి చేసిన కమిటీ సభ్యులు





**ప్రత్తిపాడు నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా శంఖవరం మండలం వజ్రకూటం గ్రామంలో ఈ నెల 15 శనివారం జరగనున్న శ్రీ లక్ష్మీ సమేత వెంకటేశ్వర స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని గ్రామ మాజీ సర్పంచ్ కీర్తి వెంకట సుభాష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం కోలా వెంకటేష్,గోపికశ్రీ దంపతులచే,ఆలయ ధర్మకర్తలు కీర్తి సూర్యనారాయణ సత్యవతి దంపతుల ఆధ్వర్యంలో అర్చకులు శ్రీ లక్ష్మీ సమేత వెంకటేశ్వర స్వామి వారికి పంచామృత అభిషేకాలు, మంగళ స్నానములు చేయించిన అనంతరం పెండ్లి కుమారుని,పెండ్లి కుమారుని పెండ్లి కుమార్తెని చేసే కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కీర్తి వెంకట సుభాష్ మాట్లాడుతూ స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవాన్ని తిలకించడానికి భక్తులు అధిక సంఖ్యలో తరలి రావాలని, కళ్యాణం అనంతరం ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ ప్రజల సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో సకురు విష్ణు మూర్తి,కోలా ఈశ్వరుడు,చిన్నారి దొరబాబు,కీర్తి శ్రీనివాస్,కేళంగి బుచ్చిరాజు,కీర్తి రాము,కీర్తి రాజు,వాసంశెట్టి సూర్యనారాయణ,సూరంపూడి శ్రీను అధిక,సంఖ్యలో భక్తులు పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు

## జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**పుల్లల చెరువు నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండలం లోని స్థానిక జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్లో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ప్రిన్సిపాల్ వెంకట ప్రభుజి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు కలిసి జవహర్ లాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాలలోని చిన్నారులకు ఆటల పోటీలు,పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి చైర్మన్ కొలుకులూరి కృష్ణయ్య చేతుల మీదగా బహుమతులు ప్రధానం చేశారు.విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించారు.ఈ సందర్భంగా జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ చైర్మన్ కొలుకులూరి కృష్ణయ్య మాట్లాడుతూ భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం పురస్కరించుకొని ప్రతి ఏటా నవంబర్ 14న బాలల దినోత్సవం జరుపుకుంటామని విద్యార్థులకు తెలియజేశారు.నేటి బాలలే రేపటి పౌరులంటూ విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ కొలుకులూరి కృష్ణయ్య ప్రిన్సిపల్ వెంకట ప్రభు జి ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కందికుప్ప లో సహకార వారోత్సవాలు



**కాట్రేనికోన నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** అఖిల భారత సహకార వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం కందికుప్ప పీ ఏ సి ఎస్ కార్యాలయం వద్ద సహకార పతాకం సంఘ చైర్ పర్సననూకల వి వి ఎస్ ఎన్ వి ప్రసాద్ ( మూర్తి) ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పర్సన్స్ కాలాడి వీరబాబు, బొంతు శివకుమార్ సంఘ సీఈఓ యర్రంశెట్టి రామచంద్రరావు, సిబ్బంది. సీనియర్ సంఘ సభ్యులు సంఘం, నూకల కొండలరావు,పాలెపు ధర్మారావు,ఉదయ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భం గా చైర్ పర్సన్ మూర్తి మాట్లాడుతూ, సంఘ బకాయిలు చెల్లించి సంఘ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. అలాగే డిపాజిట్లు సంఘ లో ఎక్కువగా చేయాలని కోరారు.

# ఎమ్మెల్యే గారు ..చిల్లర రాజకీయాలు మానుకొని ప్రజాసమస్యల మీద దృష్టిపెట్టండి

ఇటీవల లిక్కర్ సిండికేట్ ఆడియో టేప్ తో రెడ్ హ్యాండెడ్ గా బుక్కై , పరువు పోగొట్టుకుని నువ్వు చేస్తున్న డైవర్షన్ పాలిటిక్స్ ని నమ్మడానికి రాజమండ్రి ప్రజలు అమాయకులు కాదు.



**రాజమహేంద్రవరం నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** అజ్ఞాత వ్యక్తి ప్రెస్ మీట్ కు వస్తాడని ఈవీఎం ఎమ్మెల్యే పీఏ ప్రెస్ క్లబ్ కు ఫోన్ చేసి చెప్పాడు అంటే ప్రజల సొమ్ము కాజేసి పత్తా లేకుండా పారిపోయి,అజ్ఞాతంలో ఉంటున్న రామ శర్మ కు రెడ్ కార్పెట్ వేసి ,రాజమండ్రికి తీసుకువచ్చి, నా మీద లేనిపోని ఆరోపణలు చేసి నా పరువు ప్రతిష్టలు భంగం కలిగించిన రామశర్మ పైన అతనికి సహకరించిన వారి పైన డిఫామేషన్ కేసు వేయడం జరుగుతుంది. దురుద్దేశ్యంతో అతనితో చేయించిన ఒక్క ఆరోపణైనా రుజువు చేయగలవా ? అతని ఆరోపణలు అవాస్తవం.కేవలం ఈవీఎం ఎమ్మెల్యే ప్రోద్భలంతోనే నా పై అసత్య ఆరోపణలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. మాజీ ఎంపీగా, ప్రతిపక్ష నేతగా, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధిగా వివిధ గౌరవప్రదమైన హోదాలలో ఉన్న నా పై అధికారంలో ఉన్న ఈవీఎం ఎమ్మెల్యే అండతో ,కుట్రపూరితంగా ఆరోపణలు చేసిన రామశర్మ పై చట్టపరంగా చర్యలు తీసుకుంటాను. నా వల్ల ప్రాణహాని ఉంది అని అతనితో చెప్పించడం ఈవియం ఎమ్మెల్యే కుటిల నీచ రాజకీయానికి పరాకాష్ట! ఈవీఎం ఎమ్మెల్యే కావాలనే ఇటువంటి బురద జల్లే చర్యలకు పాల్పడుతున్నాడు . రాజకీయంగా ఎదుర్కోలేక ఇటువంటి చిల్లర రాజకీయాలు చేయడం సిగ్గుచేటు. ఒక ఎంపీగా రాజమండ్రి నగర అభివృద్ధికోసం ,అవినీతికి తావులేకుండా విశేషంగా కృషి చేశాను. ఆ విషయం రాజమండ్రి ప్రజలందరికీ తెలుసు. రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కాలేజ్ లను ప్రైవేటు పరం చేసేందుకు కుట్ర పన్నుతోందని, దానికి నిరసనగా మొన్న చేపట్టిన ప్రజా ఉద్యమం రాజమండ్రిలో విజయవంతం కావడాన్ని జీర్ణించుకోలేక ఈవీఎం ఎమ్మెల్యే ఇటువంటి చౌకబారు ట్రిక్కులకు పాల్పడుతున్నాడు. అవినీతిలో నిండా మునిగి ప్రజలదృష్టిలో చులకనైపోయి , నా మీద పగతో ,కక్ష్య సాధించాలనే దురుద్దేశ్యంతో రామశర్మతో నా మీద బురదజల్లే ప్రయత్నానికి పాల్పడుతున్నాడు. టీడీపీ నేతలు..ముఖ్యంగా ,ఈవీఎం ఎమ్మెల్యే కు చెప్పేదొకటే. ఇటువంటి ఆరోపణలు, విమర్శలు ఎన్ని చేసినా..ప్రజా క్షేత్రంలో నీ అవినీతి ,అక్రమాలను ఎండగడుతూనే ఉంటాను . నువ్వెన్ని కుట్రలు పన్నినా,ఎన్ని అక్రమ కేసులు పెట్టినా ,కూటమి ప్రభుత్వం వైఫల్యాలపై ,సీ.ఎం చంద్రబాబు ప్రజా వ్యతిరేక పాలనపై ఈ పోరాటాన్ని ఆపేది లేదు.వెనకడుగు వేసే ప్రసక్తే లేదని ఈ ప్రెస్ నోట్ ద్వారా రాజమండ్రి ప్రజలకు తెలియజేస్తున్నాను ..

# విద్యార్థుల భవిష్యత్ కు బలమైన పునాదులు వేసేలా విద్యారంగాన్ని లోకేశ్ తీర్చిదిద్దారు : ప్రత్తిపాటి







బాలబాలికలు తమ విద్యాభ్యాసం ముగించే సమయానికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఎదురు చూసేలా ప్రభుత్వం పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తోంది

చిన్నారుల మనస్సు తెల్లకాగితం లాంటిది..

జాతీయ బాలల దినోత్సవ కార్యక్రమంలో మాజీమంత్రి ప్రత్తిపాటి

**చిలకలూరిపేట నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** జాతీయ బాలల దినోత్సవానికి ఎంతో ప్రత్యేకత ఉందని, చిన్నారుల మనస్సు తెల్ల కాగితం లాంటిదని, కల్మషం లేని వారి మనసుల్లానే సమాజం, రాష్ట్రం కూడా ఎల్లప్పుడూ ఐక్యంగా ముందుకు సాగాలని మాజీమంత్రి , శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పట్టణంలోని శారదా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన ప్రత్తిపాటి, ముందుకు మాజీ ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం ఇటీవల నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థుల చదువుతో పాటు వారిలోని ప్రతిభ, నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు స్థానిక ఎన్ఆర్ఐ లు పాఠశాలలో ఏర్పాటు చేయించిన ఫోటో ఎగ్జిబిషన్ ను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థుల్ని ఉద్దేశించి ప్రసంగించారు.

**లోకేశ్ కు చిన్నారులు.. వారి ఆటపాటలంటే ఎంతో మక్కువ..**

రాష్ట్ర విద్యాశాఖ మంత్రిగా లోకేశ్ బాధ్యతలు చేపట్టాక విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు అమలవుతున్నాయని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వారి బంగారు భవిష్యత్ కు బలమైన పునాదులు వేసేలా లోకేశ్ కృషిచేస్తున్నారని ప్రత్తిపాటి తెలిపారు. నెహ్రూ మాదిరిగానే లోకేశ్ కు పిల్లలన్నా, వారి ఆటపాటలు, విద్యాబుద్ధులన్నా ఎంతో మక్కువ, ఎనలేని ప్రేమని ప్రత్తిపాటి తెలిపారు. కేవలం సంవత్సరం న్నరలోనే రాష్ట్రంలో నూతన విద్యావ్యవస్థకు అంకురార్పణ చేసిన ఘనత లోకేశ్ కే దక్కుతుందన్నారు. విద్యార్థులు తమ విద్యాభ్యాసం పూర్తి చేసుకునే సమయానికి వారికి అవసరమైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రాష్ట్రంలోనే లభించేలా ప్రభుత్వం, రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తోందన్నారు. ఎన్ఆర్ఐలు గోరంట్ల వాసుబాబు, బొప్పన సుబ్బారావు సైన్స్ పాఠ్యాంశాలకు సంబంధించిన వివిధ చిత్రాలను పాఠశాలకు అందించడం వారి సామాజిక స్ఫూర్తికి నిదర్శనమని ప్రత్తిపాటి కొనియాడారు.

**కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు,**

జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు పిల్లి లెనిన్, గెరా రాము, మున్సిపల్ కౌన్సిలర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. రత్న జ్యోతి, కమిటీ చైర్మన్ పిల్లి ధనలక్ష్మి, టీడీపీ నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కార్తిక మాసోత్సవాలని ఘనంగా నిర్వహించి రుద్ర పార్క్ నందువనభోజన ఏర్పాట్లు నిర్వహించిన శ్రీశైల దేవస్థానం









**శ్రీశైలం నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** కార్తీక వనభోజనాలు కార్తీకమాసోత్సవాల నిర్వహణలో భాగంగా దేవస్థానం కార్తీక వనసమారాధన కార్యక్రమాన్ని కార్తీకవనభోజనాలు నిర్వహించింది. ఆలయ ఈశాన్యభాగంలోని రుద్రవనంలో రుద్రాపార్కులో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.ఈ వనసమారాధనలో వనభోజనాలలో శ్రీశైలదేవస్థానం అన్నీ విభాగాల అధికారులు, పలువురు సిబ్బంది కుటుంబసమేతంగా పాల్గొన్నారు. అదేవిధంగా పలుస్థానిక ప్రభుత్వశాఖల అధికారులు, స్వామి మాల ధరించిన యుగంధర్ రెడ్డి,సిబ్బంది కూడా పాల్గొన్నారు. కార్యక్రమములో ముందుగా సంప్రదాయాన్ని అనుసరించి రుద్రవనములోని ఉసిరిచెట్టుకు సంప్రదాయబద్దంగా పూజాదికాలు జరిపించబడ్డాయి. ఈ కార్యక్రమములో దేవస్థాన ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీపోతుగుంట రమేష్నాయుడు, దేవస్థానం కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు మరియు పలువురు ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు. తరువాత ధర్మకర్తల మండలి అధ్యక్షులు, కార్యనిర్వహణాధికారి వారు మాట్లాడుతూ వైదికసంస్కృతీ సంప్రదాయాల పరిరక్షణలో భాగంగా మరియు ఆలయ సంప్రదాయాలపై అందరికి అవగాహన కల్పించాలనే భావనతో ఈ వనసమారాధన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సంప్రదాయబద్ధంగా వనభోజనాలు చేయడం వలన విశేషఫలితం లభిస్తుందని పురాణాలు పేర్కొంటున్నాయన్నారు. ఇంకా వారు మాట్లాడుతూ శ్రీశైలమహాక్షేత్రంలో వనభోజనాలు ఆచరించడం వల్ల మరింత ఫలితం లభిస్తుందన్నారు. శ్రీశైలాన్ని క్షేత్రంగానే కాకుండా గొప్పతీర్థంగా కూడా మన పురాణాలు పేర్కొన్నాయన్నారు. ఈ క్షేత్రం ఎన్నో తీర్థాలకు నిలయమన్నారు. శ్రీశైల మహాక్షేత్రానికి అనాది క్షేత్రం అనే ప్రసిద్ధి ఉందన్నారు. యుగయుగాలుగా ఈ క్షేత్రం ఎంతో ప్రసిద్ధి చెందిందన్నారు. భూ మండలానికి నాభిస్థానంగా ఈ క్షేత్రం పేర్కొనబడిందని, అందుకే మనం ఆచరించే వైదిక కార్యక్రమాలు, పూజాదికార్యక్రమాలలో చెప్పే సంకల్పంలో మన ఉనికిని శ్రీశైలక్షేత్రాన్ని కేంద్రంగా చేసుకుని చెప్పడం జరుగుతుందన్నారు.

## సిరిపురం గ్రామంలో దానం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీపీ లా సంక్షేమ సంఘం అధ్యక్షులు ఏలేశ్వరం మండల ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి



**ఏలేశ్వరం నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** ఏలేశ్వరం మండలం సిరిపురం లో ప్రత్తిపాడు శాసన సభ్యులు వరుపుల సత్య ప్రభ రాజా ఆదేశాలు మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రం ను ప్రారంభించిన కాకినాడ జిల్లా ఎంపీపీ లా సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీపీ ఏలేశ్వరం మండలం గొల్లపల్లి బుజ్జి ఏలేశ్వరం టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు జోతుల పెదబాబు నగరపంచాయితి కౌన్సిలర్ అలమండ చలమయ్యా లింగపర్తి సొసైటీ చెర్మన్ పెంటకోట మోహన్ తిరుమలి ఎంపీటీసీ పసల సూరిబాబు గ్రామ సర్పంచ్ పీతల నూకరాజు టీడీపీ సీనియర్ నాయకులు ధనేకుల భద్రం కూటమి నాయకులు పాలొగొన్నారు

## యానం అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో ప్రభుత్వానికి సంబంధం లేని వ్యక్తి ఉడతా నాని దందా??




**యానం నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** యానం అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో అసిస్టెంట్ మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ అండదండలతో కార్యాలయమునకు(ప్రభుత్వానికి)సంబంధంలేని వ్యక్తి కార్యాలయంలో ఒక ప్రభుత్వఉద్యోగిలా ఉంటూ ఉడతానాని దందా నిర్వహిస్తున్నాడని కార్యాలయముకు వెళ్లిన వాహనదారులు వాపోతున్నారు.. ఉడతానాని ఇన్స్పెక్టర్ కార్యాలయంలో ఉంటూ వాహనదారుల లైసెన్స్ రెన్యువల్,15 సంవత్సరాల దాటిన వాహనాల రెన్యువల్, కొత్త వాహనాల రిజిస్ట్రేషన్ తదితర విషయాలకు సంబంధించిన మోటారు వాహనాల పత్రాలపై అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంతకం పెట్టాలంటే నాని ఎంతచెబితే అంత డబ్బులు ఇవ్వాల్సి వస్తోందని కార్యాలయంకు వెళ్లిన వాహనదారులు వాపోతున్నారు.. అలాగే అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రోడ్లపై వాహనాల పత్రాలు తనిఖీ చేయడానికి నానిని వెంటబెట్టుకుని వెళ్లి దందా నిర్వహిస్తున్నారని, ఇన్స్పెక్టర్కు అన్నీతెలిసి ప్రభుత్వ కార్యాలయముకు సంబంధంలేని వ్యక్తిని ఇన్స్పెక్టర్ ఎందుకు తీసుకు వెళుతున్నారని బహిరంగంగా చర్చించుకుంటున్న వాహనదారులు,ఏది ఏమైనా ఇన్స్పెక్టర్ కార్యాలయంలో ఒక సాధారణ వ్యక్తి దందా నిర్వహిస్తున్న నాని పైన మరియు అన్నీ తెలిసి నానిని వెంటబెట్టుకుని తీసుకు వెళుతున్న ఇన్స్పెక్టర్ పైన యానం ప్రాంతీయ పరిపాలన అధికారి వారు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని యానాం ప్రజలు కోరుతున్నారు...

అఖండ భూమి

శనివారం 15-11-2025

# బీహార్‌లో ఎన్డీఏ అఖండ విజయంపై గోకవరంలో సంబరాలు

## కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ర్యాలీలు, బాణసంచా, స్వీట్ల పంపిణీ










**గోకవరం, నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం లో బీహార్‌లో ఎన్డీఏ కూటమి ఘనవిజయం సాధించడంతో గోకవరం పట్టణం ఉత్సాహంతో మారుమోగింది. విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి విజయోత్సవాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ "బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏ సాధించిన విజయమే ప్రజలు ప్రధాని నరేంద్ర మోడీ పరిపాలనపై ఉంచిన విశ్వాసానికి నిదర్శనం" అని పేర్కొన్నారు. మోడీ, ఎన్డీఏ కూటమి, అలాగే అన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అలాగే బీహార్ ఎన్నికల్లో బీజేపీపై తప్పుదారి పట్టించే ప్రచారం చేసిన వారికి ఈ ఫలితాలు గట్టి బదులుగా నిలిచాయని వ్యాఖ్యానించారు. దేశంలో అత్యధిక ప్రజాభిమానం కలిగిన పార్టీగా బీజేపీ మరింత బలపడుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి బీహార్‌లో వచ్చిన తక్కువ సీట్లు ప్రజల తిరస్కరణకు ప్రతీకగా నిలిచాయని పేర్కొన్నారు. దేశాన్ని విభజించే విధానాలతో రాజకీయాలు చేయడం కాంగ్రెస్ గత కాలపు అలవాటు అని విమర్శించారు. బీహార్‌లోని ఎన్డీఏ విజయాన్ని దేశవ్యాప్తంగా ప్రజలు ఆనందోత్సవంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. తరువాత సీఎండీ లే అవుట్ నుంచి దేవి చౌక్ మీదుగా గోకవరం ప్రధాన కేంద్రంలోని బీజేపీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బాణసంచా పేల్చి, కేక్ కటింగ్ చేసి, ప్రజలకు, వాహనదారులకు స్వీట్లు పంచి పండుగ వాతావరణం సృష్టించారు. ఈ కార్యక్రమంలో వరసాల ప్రసాద్, దాసరి ధర్మరాజు, బత్తుల నానాజీ, పెద్దాడ వెంకన్న దొర, అచ్చరావు, నాగ రమేష్, మణికంఠ, బత్తిన వీరాంజనేయులు, జాజుల నరసింహమూర్తి, చింతల కన్నారావు, నెల్లి శ్రీను, కేబుల్ రాజు, హర్ష తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిన్నకండ్లేరు చెరువు గండి తో రైతుల్లో ఆందోళన అధికారులు నిర్లక్ష్యం!







చెరువు కట్ట మరమ్మతు పనులు తక్షణమే ప్రారంభించాలని రైతుల డిమాండ్.

అధికారుల నిర్లక్ష్యం కొనసాగితే పెద్ద ఎత్తున ధర్నా తప్పదు రైతు సంఘం నాయకులు.

**పుల్లల చెరువు నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** పుల్లల చెరువు మండల పరిధిలోని చిన్నకండ్లేరు చెరువులో ఇటీవల లీకేజీ సంభవించి నీరు వృథా అవుతున్న విషయం స్థానిక రైతులను తీవ్రంగా కలవరపెడుతోంది. చెరువు నీరు పొలాలకు చేరకముందే లీకు మరియు ఊటలు చిందిస్తూ వృథా అవుతుండటంతో రైతాంగం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా చిండ్ల కండ్లేరు చెరువును పరిశీలించిన పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ తీగలేరు (టీ 5) సాధన సమితి సభ్యులు. రైతు సంఘం నాయకులు జీవి గురునాథం, కె జానకి రఘు, కోటిరెడ్డి, మాట్లాడుతూ మన ప్రకాశం జిల్లాలోని కంభం చెరువు తర్వాత రెండవ అతిపెద్ద చెరువు చిన్న కండ్లేరు చెరువు అని అన్నారు. ఇటీవల కురిసిన వర్షానికి చెరువు నిండుకుండ లాగా ఉందని కానీ చెరువుకి రెండు కెనాల్ వున్నాయి లెఫ్టు కెనాల్ నుంచి నీరు వృధాగా వెళుతుందని వారన్నారు.. ఈ లెఫ్ట్ కెనాల్ నుంచి వాటర్ బయటకు వెళ్లకుండా అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని అన్నారు, గతంలో ఇదే విధంగా నీరు వృధాగా వెళుతుంటే తూతూ మంత్రంగా మరమత్తులు చేశారని వారు అన్నారు.. ఈసారి తూతూ మంత్రంగా కాకుండా శాశ్వత పరిష్కారం గా పనులు చేపట్టాలని అధికారులను కోరారు వారు కోరారు. చెరువు కట్టకు ఇరువైపులా ముల్లకంపచ్చెట్లు,జంగిల్ తో నిండి ఉన్నదని వాటిని తొలగించిన పాపాన పోలేదన్నారు , గత వారం నుండి చెరువు కట్ట దిగువ భాగంలో ఉన్న లెఫ్ట్ కెనాల్ నుంచి భారీగా నీరు చెరువు కట్ట అంతర్భాగంలో గండి పడిందని , ఈ విషయం సంబంధిత నీటిపారుదల శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. చేరువు ఆయకట్టు కింద ఇప్పటికే వరి,మిరప,మొక్కజొన్న, వివిధ రకాల పంటలు సాగు చేస్తున్నారు,చెరువులో ఉన్న నీరు ఇలా వృథా అయితే రబీ పంటల సాగు దెబ్బతినే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. "ప్రతి సంవత్సరం ఇదే సమస్య ఎదురవుతోంది. చెరువు పునరుద్ధరణకు ప్రతిసారీ హామీలు ఇస్తారు కానీ ఆచరణలోకి రాకుండా పోతుంది తెలిపారు. చిన్న కండ్లేరు చెరువులో నీరు ఉన్నట్లయితే దాదాపు ఉమ్మడివరం , గారపెంట,చెన్న పాలెం, అక్కపాలెం,శతకోడు, తెల్ల గట్ల, వివిధ గ్రామాలకు భూగర్భ జలాలు పెరిగి నీటికి కొర త లేకుండా వ్యవసాయం సాగు చేసుకునే పరిస్థితి నెలకొంటుంది కావున చెరువు కట్ట మరమ్మతు పనులు తక్షణమే నిర్వహించాలని డిమాండ్ చేశారు చేయకపోతే రైతు లను సమీకరించుకొని ధర్నాకు దిగుతామని" హెచ్చరించారు...

# ఏజెన్సీలో నాన్ ట్రైబల్స్‌కు విద్యుత్ మీటర్ల జారీకి ఆంక్షలు విధించండి పాడేరు కలెక్టర్‌కి ఆదివాసి సంక్షేమ పరిషత్ ఫిర్యాదు






**రంపచోడవరంనియోజకవర్గం, నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా పూర్తిగా ఐదవ షెడ్యూల్ పరిధిలోకి వస్తుందని, చట్టపరంగా నాన్ ట్రైబల్స్‌కు ఏజెన్సీ ప్రాంతంలో విద్యుత్ మీటర్లు జారీ చేయడం నిషేధమని గుర్తుచేస్తూ ఆదివాసి సంక్షేమ పరిషత్ పాడేరు కలెక్టర్ గ్రీవెన్స్‌లో శుక్రవారం ఫిర్యాదు చేసింది. ఇప్పటివరకు చట్ట విరుద్ధంగా జారీ చేసిన మీటర్లను వెంటనే రద్దు చేయాలని, భవిష్యత్తులో కూడా ఎటువంటి పరిస్థితుల్లోనూ నాన్ ట్రైబల్స్‌కు విద్యుత్ కనెక్షన్లు ఇవ్వొద్దని బృందం విజ్ఞప్తి చేసింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను మాట్లాడుతూ "అల్లూరి జిల్లా మొత్తం 1/59 %-% 1/70 ఏజెన్సీ చట్టాల పరిధిలో ఉండగా, పంచాయితీ మరియు రెవెన్యూ అధికారులు అనుమానాస్పదంగా ఇచ్చిన ఎన్‌ఓసీల ఆధారంగా విద్యుత్ అధికారులు నాన్ ట్రైబల్స్‌కు మీటర్లు జారీ చేస్తున్నారు. ఇది పూర్తిగా చట్ట విరుద్ధం" అని విమర్శించారు.

**అయన మరింతగా మాట్లాడుతూ**

"ఏజెన్సీలో నాన్ ట్రైబల్స్ అక్రమ నిర్మాణాలు, వ్యాపారాలు కొనసాగడంలో ప్రధాన భరోసా విద్యుత్. అందుకే వారికి మీటర్ల జారీ ఆపగలిగితే ఏజెన్సీ భూములపై నాన్ ట్రైబల్ వలసలను పెద్ద ఎత్తున నియంత్రించవచ్చు" అన్నారు. బయట ప్రాంతాల నుండి వచ్చే నాన్ ట్రైబల్స్‌కు సదుపాయాలు కల్పించడం ప్రభుత్వం తక్షణమే ఆపాలని, ఏజెన్సీ చట్టాలను ఉల్లంఘించి ఆక్రమణలు జరుపుతున్న వారికి విద్యుత్, తాగునీరు, రోడ్లు, గుర్తింపు కార్డులు ఇవ్వడం ఆదివాసుల హక్కులపై పెద్ద దెబ్బ అని ఆవేదన వ్యక్తం చేశారు.

**అతను పేర్కొంటూ**

"ఏజెన్సీ గ్రామాల్లో ప్రజలు ఇప్పటికీ రోడ్డు, తాగునీరు, విద్యుత్, వైద్యం, విద్య వంటి కనీస సౌకర్యాల కోసం పోరాడుతున్నారు. కానీ వలసవాదులకు మాత్రం అన్ని రకాల సదుపాయాలు ప్రభుత్వం అందిస్తోంది. ఇది రాజ్యాంగ విరుద్ధం" అని మండిపడ్డారు. ఇకపై ఏజెన్సీ ప్రాంతాల్లో నాన్ ట్రైబల్స్‌కు ఏ విధమైన విద్యుత్ మీటర్లు జారీ చేయకూడదని, ఇప్పటికే జారీ చేసిన వాటిని రద్దు చేసి చర్యలు తీసుకోవాలని కుంజా శ్రీను అధికారులను, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కూడాబిజెపి ఏకపక్షంగా విజయాలు సాధించాలి





**రాజమహేంద్రవరం నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ దాని మిత్రపక్షాలు ఎన్డీఏ గా ఏర్పడి ఘనవిజయం సాధించిన సందర్భంగా ఈరోజు భారతీయ జనతా పార్టీ తూర్పుగోదావరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్థానిక క్వారీ మార్కెట్ సెంటర్ నందు బీజేపీ శ్రేణులు అందరూ కలిసి బీహార్ విజయోత్సవాలను జరుపుకోవడం జరిగినది ముందుగా బాణాసంచా కాల్చి హాజరైన కార్యకర్తలకు మిఠాయిలు పంచి బిజెపి వర్ధిల్లాలి నరేంద్ర మోడీ నాయకత్వం వర్ధిల్లాలి అని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ఆనందాన్ని పంచుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి శ్రీ బొమ్మల దత్తు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ అడబాల రామకృష్ణారావు, శ్రీమతి నర్సిపల్లి హారిక లు పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శ్రీ పిక్కి నాగేంద్ర గారు మాట్లాడుతూ బీహార్ లో ఏకపక్షంగా 243 స్థానాలకు గాను 203 స్థానాలలో బిజెపి కూటమి సునామీగా విజయ ప్రభంజనం సాధించడం బీహార్ ప్రజలు నరేంద్ర మోడీ నాయకత్వానికి ఇస్తున్న మద్దతుగా అభివర్ణించడం జరుగుతుంది. బీహార్లో ప్రతిపక్ష కూటమి ఎన్ని అవాంచితమైనటువంటి అపనిందలు బిజెపి కూటమిపై వేసినప్పటికీ నరేంద్ర మోడీ గారి నాయకత్వం పట్ల నితీష్ కుమార్ గారి నాయకత్వం పట్ల ప్రజలు నమ్మకాన్ని చూపిస్తూ ఇంతటి ప్రభంజనమైన విజయాన్ని అందించడం జరిగిందని ప్రతిపక్ష ఇండియా కూటమికి ఇది ఒక చంప పెట్టని రాహుల్ గాంధీ నరేంద్ర మోడీ పై ఎన్ని కుట్రలు పన్నినా దేశ ప్రజలుబీహార్ ప్రజలు విశ్వాసంతో ఉన్నారన్న దానికి ఈ ఎన్నికల ఫలితాలే ప్రత్యక్ష నిదర్శనం అని మన రాష్ట్రంలో మన జిల్లాలో కూడా రాగల స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలలో బిజెపి పట్ల ఉన్న మక్కువను అర్థం చేసుకుని కార్యకర్తలు కష్టించి కృషి చేసినట్లయితే ఇక్కడ ఎక్కువ స్థానాలను కైవసం చేసుకోవచ్చని కార్యకర్తలు ఆ విధంగా కృషి చేయాలని కోరుతున్నాను అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి శ్రీ బొమ్మల దత్తు గారు మాట్లాడుతూ ఎంతటి ఘన విజయాన్ని అందించినటువంటి బీహార్ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని ఈ విజయాన్ని స్పూర్తిగా తీసుకుని మన కార్యకర్తలందరూ ప్రశ్నించే పని చేస్తే ఈ రాష్ట్రంలో కూడా బిజెపి ఏకపక్షంగా విజయాలు సాధించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో యానాపు ఏసు, మోధి సత్తిబాబు, పడాల నాగరాజు, మద్దిపాటి స్వర్ణ రజిని, పేరిచర్ల సూర్య ప్రభావతి, పాతూరి చిరంజీవి రవిశంకర్, బండి ప్రసాద్, స్వామి సూర్య కిరణ్, సుంకర శ్యాంబాబు క్షత్రియ బాలసుబ్రమణ్య సింగ్, గుర్రాల వెంకట్రావు, కాలేపు సత్య సాయిరాం, కందుకూరి మనోజ్, కమలేష్ జైన్ , నాగవల్లి శివ, కర్రీ నాగిరెడ్డి,కుమార్ యాదవ్, మన్నె ఉమాదేవి, కాకరాల పవన్ కుమార్, నిల్లా ప్రసాద్, సత్యనారాయణ, సుబ్బలక్ష్మి, మాధవి, మీనాక్షి రెడ్డి, చాగంటి నరసింహారావు, కొల్లా శీను, రాము, నల్లమల్లి సుబ్బారావు, సాయికుమార్, గుంటూరు వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 17న కామారెడ్డి ఎక్సైజ్ కార్యాలయంలో వాహనాల వేలం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా ప్రొహిబిషన్ , ఎక్సైజ్ అధికారి బి. హన్మంతరావు ఆదేశాల మేరకు కామారెడ్డి ప్రోహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ ఆధ్వర్యంలో పట్టుబడిన పలు వాహనాలను వేలం వేస్తున్నట్లు కామారెడ్డి ఎక్సైజ్ సీఐ సిహెచ్, సంపత్ కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. 1). పేషన్ ప్రో బైక్ నెంబర్. బియరింగ్ నెంబర్ ఏపీ 25, ఏజీ 8743, 2). హీరో స్ప్లెండర్ బైక్ నెంబర్ . %యూ-17-దీ%-2369, 3). హీరో హెూండా స్ప్లెండర్ బైక్ నెంబర్. %ఇూా-25-ూజు%-2875, 4). ఆటో. నెంబర్, %యూ-17-ు%-2199, 5). హీరో ఫ్యాషన్ ప్రో బైక్ నెంబర్ . %యూ-16-ూ౧-ు/=% 0241, 6). బజాజ్ పల్సర్ బైక్ నెంబర్.%యూ-16-జుజీ%-3222, 7) హీరో హెూండా స్ప్లెండర్ బైక్ నెంబర్. %ఇూా-25-ూ%5-0092, 8). యమహా ఎఫ్ జెడ్, బైక్ నెంబర్. %యూ-16-జుజు%-5103, 9) వ్యాగన్‌ఆర్ కార్, నెంబర్ %యూ-08-జీ%-0025, 10). పల్సర్ 150, బైక్ నెంబర్. %యూ-17-ఱ-3205, ఖఅ౧% 11). హెూండా యాక్టివా బైక్ నెంబర్. %యూ-17-జు%-3644. తేదీ 17.11.2025 నా ఉదయం 11:00 గంటలకు కామారెడ్డి నరసన్న పల్లి వద్ద గల ప్రోహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ కార్యాలయము లో వేలం పాట నిర్వహించబడునని కామారెడ్డి ఎక్సైజ్ సీఐ , సిహెచ్, సంపత్ కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. 18 శాతం జీఎస్టీ ఉంటుందన్నారు. ఆసక్తి గలవారు ముందుగా ఎక్సైజ్ కార్యాలయం పేరిట 5,000 రూపాయల డిపాజిట్ చేసి తమ పేరు నమోదు చేసుకోగలరని కామారెడ్డి ఎక్సైజ్ సీఐ ప్రకటనలో తెలిపారు.

# తెలంగాణ గిరిజన సంక్షేమ డిగ్రీ కళాశాల లైబ్రరీ లో గ్రంథాలయ వారోత్సవాలు






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** జాతీయ గ్రంథాలయలా వరోత్సవలా సందర్భంగా కామారెడ్డి పట్టణంలోని సరం పల్లి రోడ్డులో గల తెలంగాణ గిరిజన సంక్షేమ డిగ్రీ కళాశాల లైబ్రరీ అద్వర్యంలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు.ఈ ప్రదర్శన లో కళాశాల లైబ్రరీ లోని ముఖ్యమైన, ప్రసిద్ధి రచయితలా అరుదైన రిఫరెన్స్ పుస్తకాలను ప్రదర్శించరు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మట్లాడుతు పుస్తక పఠనం వల్ల మనలోని సృజనాత్మకథ, నైపుణ్యం పెరుగుతుందని అన్నారు. కొంత సమయం కేటాయించి పుస్తక పఠనం చేయాలని కొరారు.ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ శ్రీనివాస స్వామి , కళాశాల లైబ్రేరియన్ ఆంజనేయులు, అధ్యాపకులు ఇతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# "ది ప్రెస్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట" కమిటీ ఏకగ్రీవం



**సూర్యాపేట,నవంబర్ 14,(అఖండ బూమి న్యూస్):** ది ప్రెస్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రం కలెక్టరేట్ కార్యాలయం రోడ్డులో గల (ఆర్ ఆర్ ఆర్) ఫంక్షన్ హాలులో నిర్వహించిన కార్యక్రమంలో సుమారుగా 30 మంది జర్నలిస్టులు పాల్గొని ప్రధాన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షునిగా సీనియర్ పాత్రికేయులు న్యూస్ 24 అవర్స్ టీవీ చైర్మన్ నాయిని శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా సీనియర్ పాత్రికేయులు "భారత శక్తి" సూర్యాపేట జిల్లా స్టాఫ్ రిపోర్టర్ కందుకూరి యాదగిరి, కోశాధికారిగా సీనియర్ పాత్రికేయులు సూర్య సేన తెలుగు దినపత్రిక ఎడిటర్ పాల్వాయి జానయ్య,సీనియర్ ఉపాధ్యక్షులుగా సీనియర్ పాత్రికేయులు ఆంధ్రజ్యోతి సూర్యాపేట రిపోర్టర్ సుంకర బోయిన వెంకటయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి ప్రెస్ క్లబ్ ప్రధాన కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న జర్నలిస్టు మిత్రులు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రెస్ క్లబ్ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా సోమవారం రోజు పూర్తి కమిటీని ప్రకటిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో సుమారు 30 మంది జర్నలిస్టులు పాల్గొన్నారు

# ప్రతి శుక్రవారం ఎలికట్ట అంబాభవాని ఆలయంలో ఘనంగా పంచామృతాభిషేకం



**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** చల్లని చూపులు ప్రజలందరిపై ఉండాలి. షాద్ నగర్ నియోజకవర్గం ఎలికట్ట అంబాభవాని మాత దేవాలయంలో ప్రతి శుక్రవారం జరిగే అభిషేకంలో భాగంగా దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ ముత్యాలరాజు ఆధ్వర్యంలో అయోధ్యపూర్ తండా గ్రామ వాస్తవ్యులు లింబ్యా నాయక్ దంపతులు అభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నారం వెంకట్రాంరెడ్డి, బోయినపల్లి ఆంజనేయులు గౌడ్ మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.ఉదయం నుంచి ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.దేవాలయ అర్చకులు శ్రీనివాసాచార్యులు నేతృత్వంలో పంచామృతాలతో అభిషేకం, కుంకుమార్చన, హారతి సహా ప్రత్యేక పూజలు నిర్వహించారు. లింబ్యా నాయక్ దంపతులు స్వయంగా అమ్మవారికి పాలు, పెరుగు, తేనె, గంగాజలం, పంచదారలతో అభిషేకం చేశారు. కమిటీ చైర్మన్ ముత్యాలరాజు మాట్లాడుతూ...అమ్మవారి ఆశీస్సులతో ఎలికట్ట గ్రామం సుభిక్షంగా ఉండాలని, ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయడానికి భక్తుల సహకారం అవసరమని పేర్కొన్నారు. కమిటీ సభ్యుడు నారం వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ...ప్రతి శుక్రవారం ఇలాంటి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు అన్నదానం కార్యక్రమం కూడా చేపడుతున్నామని తెలిపారు.షాద్ నగర్ నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు

# అండర్వేర్ ఇన్నర్ వేర్ దుస్తులకు కేరాఫ్ అడ్రస్ జాకీ

- పేటలో రుద్ర ఎంటర్ప్రైజెస్ వారి జాకీ షోరూం ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర్ రావు




**సూర్యాపేట, నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** నాణ్యమైన లో దుస్తులకు కేరాఫ్ అడ్రస్ గా జాకీ బ్రాండ్ ఉందని జాకి బ్రాండ్ అండర్వేర్ ఇన్నర్ వేర్ షోరూం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయడం హర్షనీయమని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వర్ రావు పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్ నుంచి నిర్మల హాస్పిటల్ రోడ్డుకు వెళ్లే మార్గంలో రుద్ర ఎంటర్ప్రైజెస్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన జాకీ షోరూం ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. జాకీ కంపెనీ లోదుస్తులు ఎంతో నాణ్యమైనవిగా పేరు పొందాయన్నారు. జాకీ బ్రాండ్ స్త్రీ పురుషుల అండర్వేర్ ఇన్నర్ వేర్లను అందరికీ అందుబాటులో ఉండేలా సూర్యాపేటలో నూతనంగా షోరూం ప్రారంభించడం అభినందనీయమన్నారు. సూర్యాపేట జిల్లా పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జాకీ బ్రాండ్ అండర్వేర్ ఇన్నర్ వేర్లకు షో రూమ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు హేమంత్ రెడ్డి శ్రావణి, బైరెడ్డి వెంకట్ రెడ్డి, పందిరి వీరారెడ్డి, వీరాచారి, అబిద్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ ఘన విజయం గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని కాంగ్రెస్ ఘనవిజయం సాధించగా కామారెడ్డి నియోజకవర్గ పార్టీ ఆఫీసులో కాంగ్రెస్ ఘన విజయం సాధించడంతో పెద్ద ఎత్తున సంబరాలు, మిఠాయిలు తినిపించుకుంటూ నృత్యాలు చేస్తూ సంబరాలు చేసుకున్నారు. తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ,జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టి కాంగ్రెస్ పార్టీకి ఘన విజయాన్ని అందించారని మాజీ మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియా అన్నారు. దొరల పాలన పోయి ప్రజాపాలన వచ్చింది. ఈరోజు కైనా ప్రజలు న్యాయం వైపు ఉన్నారు అని చెప్పారు. నవీన్ యాదవ్ కి ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో తాజా మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు,ఉర్దొండ వనిత, రవి, జూలూరు సుధాకర్, తాటి ప్రసాద్, చాట్ల వంశీ, పిడుగు సాయిబాబా, మామిళ్ళ రమేష్, గడ్డమీది మహేష్, సుగుణ, రంగా రమేష్, గడ్డం సురేందర్ రెడ్డి,నరసొల్ల మహేష్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

అఖండ భూమి

శనివారం 15-11-2025

## ప్రారంభోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి..!






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా పలు మండలాల్లో కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి ఆయన సొంత నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు ప్రారంభోత్సవాలు శుక్రవారం నిర్వహించారు. దోమకొండ మండలం సంగమేశ్వర్ గ్రామంలో ముదిరాజ్ సంఘం భవనంతో పాటు, కళ్యాణ మండపంను ప్రారంభించారు. అనంతరం భిక్కనూరు మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలతో పాటు జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో పలు అభివృద్ధి పనుల ఏర్పాటు కోసం పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం ఎమ్మెల్యే తనిఖీలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఉన్నత విద్య అందించడంలో ఉపాధ్యాయుల కృషి ఎంతైనా అవసరం ఉందని అన్నారు. బావి తరాలకు బాట వేసే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని అన్నారు. బాలుర పాఠశాలలో కంప్యూటర్ వితరణ స్వచ్ఛంద సంస్థను అభినందించారు. కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి,క్యాసం పల్లి, దేవి పేట మండలాల్లో పలుకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు నిర్వహించారు, కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో సమావేశం




**బెల్లంపల్లి నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ మంచిర్యాల జిల్లా కార్యదర్శి జాడి పోశం అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో వారితోపాటు జిల్లా ఉపాధ్యక్షులు కొంకుల రాజేష్, టియుసిఐ జిల్లా గౌరవ అధ్యక్షులు దేవరాజు లు మాట్లాడుతూ... సి ఎస్ సీ హెల్త్ టెస్టులను రద్దు చేయాలని,వెల్ఫేర్ బోర్డు స్కీములను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చిన అనుమతిని ఉప సంహరించాలని,సహజ మరణానికి ఐదు లక్షలు ఇవ్వాలని,రెన్యువల్ కానీ 13 లక్షల వెల్ఫేర్ బోర్డు కార్డులను వెంటనే రెన్యువల్ చేయాలని,పెండింగ్ క్లెయిమ్స్ కు నిధులు విడుదల చేయాలనీ పెట్టిన తీర్మానాన్ని అన్ని సంఘాలు బలపరుస్తూ మాట్లాడి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపాయన్నారు.అలాగే నవంబర్ 25న జిల్లా కలెక్టరేట్ల వద్ద జేఏసీ ధర్నాలు డిసెంబర్ 5న చలో లేబర్ కమిషన్ ఆఫీస్ హైదరాబాద్ అన్ని రకాల నిర్మాణరంగా కార్మికులు కర్షకులు అన్ని యూనియన్లు కలిసి సంయుక్తంగా ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని జేఏసీ నాయకులు కోరినారు.ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అగ్గు మహేష్,తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి యోసేపు,బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆవునూరి రాజు, అధ్యక్షులు రామగిరి వెంకన్న, ఉపాధ్యక్షులు లింగంపల్లి లింగన్న, జగదీష్,తదితరులు పాల్గొన్నారు...

## పిఎం శ్రీ చిన్న మల్లారెడ్డి బాలుర ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం ...




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** బాలల దినోత్సవం సందర్భంగా పిఎం శ్రీ చిన్న మల్లారెడ్డి బాలుర ఉన్నత పాఠశాలలో గత రెండు రోజులుగా విద్యార్థులకు ఆటలు ఆడిపించడం జరిగింది. శుక్రవారం బాలల దినోత్సవ సందర్భంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమావేశం అనంతరం వచ్చినటువంటి తల్లిదండ్రులు సమక్షంలో పిల్లలకు బహుమతి ప్రధానం చేశారు. గ్రామ పెద్దలు తల్లిదండ్రులను ఉద్దేశించి ఉపాధ్యాయుల కృషిని అభినందిస్తూ ఇంటి వద్ద పిల్లలు చదువుకునేట్లు పిల్లల తల్లిదండ్రులు ప్రోత్సాహం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు మాజీ సర్పంచులు ఆనంద్ రావు, రామా గౌడ్, ఎక్స్ ఎంపిటిసి రాజ గౌడ్, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.. గ్రామ పెద్దలు తల్లిదండ్రుల ఉద్దేశించి ఉపాధ్యాయుల కృషిని అభినందిస్తూ ఇంటి వద్ద పిల్లలు చదువుకునేట్లు ప్రోత్సాహం ఇవ్వాలని కోరడమైనది.

## భవన నిర్మాణ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో సమావేశం...




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** బెల్లంపల్లి నవంబర్ 14(అఖండ భూమి న్యూస్):మంచిర్యాల జిల్లా కేంద్రంలోని భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ మంచిర్యాల జిల్లా కార్యదర్శి జాడి పోశం అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో వారితోపాటు జిల్లా ఉపాధ్యక్షులు కొంకుల రాజేష్, టియుసిఐ జిల్లా గౌరవ అధ్యక్షులు దేవరాజు లు మాట్లాడుతూ... సి ఎస్ సీ హెల్త్ టెస్టులను రద్దు చేయాలని,వెల్ఫేర్ బోర్డు స్కీములను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చిన అనుమతిని ఉప సంహరించాలని,సహజ మరణానికి ఐదు లక్షలు ఇవ్వాలని,రెన్యువల్ కానీ 13 లక్షల వెల్ఫేర్ బోర్డు కార్డులను వెంటనే రెన్యువల్ చేయాలని,పెండింగ్ క్లెయిమ్స్ కు నిధులు విడుదల చేయాలనీ పెట్టిన తీర్మానాన్ని అన్ని సంఘాలు బలపరుస్తూ మాట్లాడి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపాయన్నారు.అలాగే నవంబర్ 25న జిల్లా కలెక్టరేట్ల వద్ద జేఏసీ ధర్నాలు డిసెంబర్ 5న చలో లేబర్ కమిషన్ ఆఫీస్ హైదరాబాద్ అన్ని రకాల నిర్మాణరంగా కార్మికులు కర్షకులు అన్ని యూనియన్లు కలిసి సంయుక్తంగా ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని జేఏసీ నాయకులు కోరినారు.ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అగ్గు మహేష్,తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి యోసేపు,బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆవునూరి రాజు, అధ్యక్షులు రామగిరి వెంకన్న, ఉపాధ్యక్షులు లింగంపల్లి లింగన్న, జగదీష్,తదితరులు పాల్గొన్నారు...

## విద్యాభారతి పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు






**సూర్యాపేట, నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** జవహర్‌లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా బాలల దినోత్సవ వేడుకలు శుక్రవారం విద్యభారతి పాఠశాలలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చిన్నారులు వివిధ జాతీయ నాయకులు, దేవతామూర్తుల అవతారాలతో తయారై వేడుకలకు వన్నె తెచ్చారు. చాచా నెహ్రూ, భరతమాత, తెలంగాణ తల్లి రూపాలు వేడుకల కే ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను, తల్లిదండ్రులను అలరించాయి. ఈ వేడుకలలో పాఠశాల కరస్పాండెంట్ , విద్యార్థులను అభినందించారు.

## కెనడి పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం

- విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపల్




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి పట్టణంలోని కెనడి పాఠశాలలో శుక్రవారం ఘనంగా బాలల దినోత్సవం నిర్వహించారు. దినోత్సవం సందర్భంగా విద్యార్థులు పాఠశాల ఆవరణంలో పిల్లలు చేసిన నృత్యాలు పలువుర్నిఆకరించాయి. భారతదేశపు మొదటి ప్రధానమంత్రి చాచా నెహ్రూ చిత్రపటానికి పాఠశాల ప్రిన్సిపల్ సురేష్ డేనియల్ పూలమాలలు వేసిన నివాళులు అర్పించారు. పాఠశాలలోని విద్యార్థులకు కసంస పత్రాలను మించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ప్రతి సంవత్సరం నవంబర్ 14న బాలల దినోత్సవాన్ని ఎంతో ఉత్సాహంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈ రోజు భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పిల్లల పట్ల ఆయనకు ఉన్న అపారమైన ప్రేమ, ఆప్యాయతల కారణంగా, ఆయన మరణానంతరం ఆయన పుట్టిన రోజును 'బాలల దినోత్సవం'గా జరపాలని భారత ప్రభుత్వం నిర్ణయించిందనీ పేర్కొన్నారు. చాచా నెహ్రూగా ప్రసిద్ధి చెందిన నెహ్రూ పిల్లలను 'జాతి సంపద'గా భావించేవారనీ, "పిల్లలే దేశ భవిష్యత్తు" అని, వారి సరైన అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన తరచుగా చెప్పేవారు. పిల్లల అమాయకత్వం, స్వచ్ఛత, అపరిమితమైన శక్తిని ఆయన ఎంతగానో అభిమానించే వారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజపేటలో కాంగ్రెస్ సంబరాలు....



**రాజాపేట నవంబర్ 14. (అఖండభూమి న్యూస్):** హైదరాబాదులోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉపా ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయంతో యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. చప్పుల్లతో బాణాసంచా కాల్చి సంబరాలునిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిలే మహేందర్ గౌడ్, బుడిగే పెంటయ్య, ఇంజ నరేష్, తాజా మాజీ ప్రజాపతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....,

## జుబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విజయం పట్ల కాంగ్రెస్ సంబరాలు ...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యే స్థానాన్ని కాంగ్రెస్ గెలుచుకోవడం పట్ల దోమకొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సీతారాం మధు ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం సంబరాలను నిర్వహించుకున్నారు. గాంధీ చౌరస్తా వద్ద టపాకాయలు కాల్చి, మిఠాయిలు పంచుకొని సంతోషం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు తమ పార్టీ అభ్యర్థిని గెలిపించాయని వారన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు ఉప ఎన్నిక ఫలితాలు శుభ సూచకమని అన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యుడు తిరుమల్ గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ , డీసీసీ కార్యదర్శి అబ్రబోయిన స్వామి, , కదిరి గోపాల్ రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ నర్సారెడ్డి, మాజీ ఎంపీటీసీ నల్లపు శ్రీనివాస్, సొసైటీ డైరెక్టర్ శంకర్ రెడ్డి, నాయకులు షమ్మీ, పులబోయిన రమేష్, బాల్ రాజు నాగారపు లింగం, బట్టి రాములు, మహ్మద్, రసూల్, అంజయ్య, నయీం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారతదేశ తొలి ప్రధాని జన్మదిన వేడుకలు...




**గట్టుప్పల్ నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** గట్టుప్పల్ మండలం వెల్మకన్న గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్ వెల్మకన్న స్వతంత్ర సమరయోధుడు భారతదేశ తొలి ప్రధాని శ్రీ పండిత్ జోహార్ లాల్ నెహ్రూ జన్మదిన సందర్భంగా వారికి నివాళులు అర్పిస్తూ చిల్డ్రన్స్ డే సందర్భంగా వెల్మకన్న జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు గ్రామ పెద్దలు యువకులు చాలా ఘనంగా జరపడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆర్.బి రాములు,ఎన్ లింగయ్య,ఎ. దేవదాస్ గారు,డి.వి చారి,బి మల్లయ్య, జగన్నిసా బేగం,బి మల్లేష్,యు.సుమ,ఉపాధ్యాయుడు కె.పరమేష్, గ్రామ యువకులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది...

## జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ హస్తగతం....



**హైదరాబాద్ నవంబర్ 14. (అఖండభూమి న్యూస్):** హైదరాబాదులోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి నవంబర్ 11న జరిగిన ఎన్నికల ఫలితాలు శుక్రవారం నాడు వెలువడ్డాయి. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో విజయం సాధించగా, విజయం తమదేనని ముందు నుండి విస్తృత ప్రచారం చేసిన గులాబీ దళం ద్వితీయ స్థానంతో సరిపెట్టుకుంది. దేశవ్యాప్తంగా మోడీ, అమిత్ షా ల హవా కొనసాగుతున్న తరుణంలో బిజెపి అభ్యర్థికి డిపాజిట్ గల్లంతవ్వడం కోస మెరుపు. బిజెపి నుండి కేంద్ర మంత్రులుగా ప్రాతినిధ్యం వహిస్తున్న కిషన్ రెడ్డి, బండి సంజయ్, రాష్ట్రానికి చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానంలోని వివిధ స్థానాలలో ఇంచార్జిలుగా పనిచేసి, గెలుపు పై ధీమాతో ఉన్న కమలం దళానికి ప్రజల తీర్పు దిమ్మ తిరిగిపోయేలా ఉంది. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం అభివృద్ధి కోసం ప్రజలు అధికార పార్టీ అభ్యర్థికి పట్టం కట్టారని కొందరు ఉంటుండగా, అధికార పార్టీ నాయకులు రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే గెలిపించాయని చెప్పారు. బిఆర్ఎస్ నాయకులు అధికార దుర్వినియోగానికి, గుండాయిజంతో విజయం సాధించారని ఆరోపిస్తున్నారు......

## సమాచార హక్కు ప్రచార్ సమితి నల్లగొండ జిల్లా నూతన కమిటీ...!!!






**నల్గొండ నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** ఈరోజు నల్గొండ పట్టణంలో స్థానిక ఎన్జీ కాలేజ్ ఆర్టిఐ సమాచార హక్కు ప్రచార్ సమితి నల్లగొండ జిల్లా లో నూతన కమిటీ సమావేశంలో నల్గొండ వివిధ నియోజకవర్గాలు మరియు మండల అధ్యక్షులు నియమించడం జరిగింది కావున సమాచార హక్కు ప్రచార్ సమితి రాష్ట్ర అధ్యక్షులు కాట్రావత్ రాజు నాయక్ చేతుల మీదుగా నియామక పత్రం అందుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నారమోని హరీష్ యాదవ్,మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులుగా చండూరు మండలం గుండ్రపల్లి గ్రామానికి చెందిన తరి సురేష్ ను నియమించడం జరిగింది..మునుగోడు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పొంగువల రమేష్,తిప్పర్తి మండల అధ్యక్షులు బొల్లెద్దు దుర్గాప్రసాద్, మునుగోడు మండల అధ్యక్షులు దొడ్డి శ్రీహరి, కట్టంగూరు మండల అధ్యక్షుడు మన్యం చంద్రశేఖర్, మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షులు మేరావత్ నరేష్,నల్గొండ జిల్లా కార్యదర్శి కేతావత్ చందు నాయక్ తదితరులు పాల్గొనడం జరిగింది...

# ఎస్సీ కాలనీ నుండి అంగన్వాడి కేంద్రాన్ని తరలించే ప్రతిపాదనను విరమించుకోవాలి

స్లాబ్ పెచ్చులు కొడుతున్న అంగన్వాడీ కేంద్రానికి వెంటనే మరమ్మత్తులు చేపట్టాలి....

సిపిఎం రాష్ట్ర నాయకులు కొండమడుగు డిమాండ్....






**భువనగిరి నవంబర్ 14. (అఖండభూమి న్యూస్):** అనాజిపురం గ్రామంలోని ఎస్సీ కాలనీ నుండి అంగన్వాడీ కేంద్రాన్ని మార్చాలని ప్రతిపాదనలను వెంటనే విరమించుకోవాలని సిపిఎం రాష్ట్ర నాయకులు కొండమడుగు నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని అనాజిపురం గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటికి సర్వే కార్యక్రమం రెండవ రోజుకు చేరుకున్న సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అంగన్వాడి భవన స్లాబ్ పెచ్చులు కొడుతున్న అధికారమాట్లాడుతూ ప్రతినిధులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. వెంటనే అంగన్వాడి భవన నిర్మాణానికి మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు. సర్వే సందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సామాజిక, ఆర్థిక సమస్యలు తమ దృష్టికి వచ్చాయని అన్నారు. దళిత వాడలో దళిత పిల్లలు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పౌష్టిక ఆహారం అందించడానికి, ఆరు సంవత్సరాల లోపు విద్యార్థులకు ఉచిత విద్యను అందించడానికి అందరికీ అందుబాటులో, ప్రజల మధ్యన ఏర్పాటు చేసిన అంగన్వాడీ కేంద్రాన్ని, వివిధ కారణాలు, కుంటి సాకులు చెప్పి మార్చాలని చూస్తున్న అధికారుల ప్రతిపాదనలను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే దళితులు విద్య, వైద్య, ఉపాధి, ఆర్థికపరంగా వెనుకబాటుకు గురవుతున్న పరిస్థితి ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్న దళితుల బతుకుల స్థితిగతులలో ఎలాంటి మార్పు రాలేదని అన్నారు. నేటికీ అనేక రంగాలలో వెనుకబాటు తనానికి గురవుతున్న దళితుల అభ్యున్నతి కోసం పాలక ప్రభుత్వాలు, అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమని చెప్పారు. అనాజిపురం గ్రామంలో దళిత వార్డులో ఉన్న అంగన్వాడీ కేంద్రం దళిత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. అలాంటి కేంద్రాన్ని మార్చాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. అంగన్వాడి కేంద్రం 2017 సంవత్సరంలోనే నిర్మాణం చేశారని ప్రస్తుతం అక్కడక్కడ బిల్డింగ్ సంబంధించిన స్లాబ్ పెచ్చులు ఊడుతున్నాయని వివరించారు. స్లాబ్ కు వెంటనే మరమ్మత్తులు చేపట్టేందుకు తక్షణమే నిధులు కేటాయించి, మరమ్మత్తు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యేలు స్పందించి, నిధులు కేటాయించి మరమ్మతు చర్యలు చేపట్టాలని కోరారు. మరమ్మత్తు చేపట్టకుండా అంగన్వాడి కేంద్రాన్ని వేరే ప్రాంతానికి మార్చాలని చూస్తే కాలనీ ప్రజలతో కలిసి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చర్యలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు గునుగుంట్ల శ్రీనివాస్, మండల నాయకులు అబ్దుల్లాపురం వెంకటేష్, కొండపురం యాదగిరి, బొల్లెపల్లి లీల, శాఖా కార్యదర్శి ఏదునూరి వెంకటేష్, నాయకులు, గ్రామ ప్రజలు బోల్లేపల్లి స్వామి, అంజయ్య, వెంకటస్వామి, బోల్లేపల్లి పద్మ, శారద, బుచ్చమ్మ, మొగిలి పాక స్వరూప, చేగూరి అండాలు, తదితరులు పాల్గొన్నారు....

## పాలకులు మారుతున్న ప్రజల బ్రతుకులలో మార్పులు రాలేదు

సిపిఎం జిల్లా కార్యదర్శి వారికి సభ్యులు బాలరాజు....



**మోటకొండూర్ నవంబర్ 14. (అఖండభూమి న్యూస్):** పాలక ప్రభుత్వాలు మారుతున్న ప్రజల బ్రతుకులలో మాత్రం ఎలాంటి మార్పులు రావడం లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు గౌడ్ అన్నారు. శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా మోట కొండూరు మండలంలోని ఆరెగూడెం గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో ఇంటింటికి గ్రామీణ సర్వే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన గ్రామంలోని ఇంటింటికి వెళ్లి, ప్రజలను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో అనేక రకాలుగా సమస్యలు నెలకొని, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ప్రజా ప్రతినిధులు గ్రామాలలో లేక అభివృద్ధి కుంటుపడిందని ఆరోపించారు. స్థానిక సంస్థలకు ప్రజాప్రతినిధులు లేక ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా గ్రామాలలో అభివృద్ధి నిలిచిపోయిందని తెలిపారు. గ్రామాలలో మౌలిక వసతులు కల్పించక, గ్రామంలోని అన్ని వార్డులలో అంతర్గత మురుగు కాలువలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో ప్రజలకు అందించకుండా అధికారులు, ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. డంపింగ్ యార్డ్ ను పూర్తిస్థాయిలో కొనసాగించాలని డిమాండ్ చేశారు. గ్రామంలో సేకరించిన చెత్తను ప్రైవేటు భూములలో కోయరాదని అన్నారు. నూతనంగా నిర్మించిన వైకుంఠధామం, స్మశాన వాటికను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వే ఆధారంగా ప్రజా సమస్యల పరిష్కారానికై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, పరిష్కరించే దిశగా సిపిఎం పార్టీ నాయకత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కొల్లూరి ఆంజనేయులు, గ్రామ శాఖ కార్యదర్శి రమేష్, నాయకులు నగేష్, శ్రీహరి, నాగరాజు, రమేష్, గ్రామ ప్రజలు గాజుల జ్యోతి, మారబోయిన సత్యలక్ష్మి, గాజుల బాలమని, కొల్లూరు జ్యోతి, గాదెగాని అండాలు, అచ్చమ్మ, మౌనిక, బాలమణి, బాలమ్మ, లక్ష్మి, ఉపేంద్ర, తదితరులు పాల్గొన్నారు....

## ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వైన్ షాపులను ఊరు బయట ఉంచాలని వినతి పత్రం అందజేసిన : కాంగ్రెస్ శ్రేణులు...!!!



**చండూరు మున్సిపాలిటీ నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు వైన్స్ షాపులను ఊరు బయట చివరన ఉంచాలని చండూరు మున్సిపాలిటీ కమిషనర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది..ఈ కార్యక్రమంలో భాగంగా చండూరు మున్సిపాలిటీ ముస్లిం (మైనారిటీ) టౌన్ అధ్యక్షుడు సయ్యద్ జావిద్,మరియు రాజగోపాల్ రెడ్డి అభిమాని ఆంజనేయులు మరియు కాలనీవాసులు కలవడం జరిగింది...

# ఇంతకూ ధర్మాసనం ఎందుకు




గవర్నర్లు బిల్లుల ఆమోదంపై కాలపరిమితిని పాటించకపోవడం రాజ్యాంగ సమస్యగా మారింది. రాష్ట్రపతి 14 కీలక ప్రశ్నలతో సుప్రీంకోర్టును సందర్శించడంతో, పాలనా జాప్యాలపై చర్చ మరింత తీవ్రతరమైంది. న్యాయస్థానాల్లో పెండింగ్ కేసులు, కేంద్ర రాష్ట్ర కార్యాలయాల్లో పెండింగ్ ఫైళ్ళు, పరిపాలన సంబంధిత నిబంధనల నిర్వహణ... ఇవన్నీ ప్రజలకు తక్షణం పరిష్కారం కావాల్సిన అవసరాలు. ఇటీవల బిల్లుల ఆమోదంపై రాష్ట్రపతికి, గవర్నర్లకు కాలపరిమితిని సూచిస్తూ సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. ఇది కొత్త ఆలోచన కాదు. హోంమంత్రిత్వ శాఖ మార్గదర్శకాల్లోనే ఉంది. హోంమంత్రిత్వ శాఖే సుప్రీంకోర్టులో ఒక పిటిషన్ విచారణలో బిల్లుల ఆమోదంపై గడువును నిర్ణయించాలని అన్నది. ?ఇప్పుడు మళ్లీ సుప్రీం తీర్పుపై వివరణ కోరుతూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సుప్రీంకోర్టుకు 14 ప్రశ్నలు సంధించారు. గడువు అవసరాన్ని ప్రభుత్వమే ఒప్పుకున్న తర్వాత మరలా ఆ గడువుకు సంబంధించిన తీర్పు మీదనే సుప్రీంకోర్టుకే 14 రెఫెరెన్సులు ఎందుకు? అందుకోసం సుప్రీంకోర్టు ప్రత్యేక ధర్మాసనం ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఇటూ అటూ లాయర్లు సుదీర్ఘ కాలం నడిపిస్తారు. చివరకు సుప్రీంకోర్టు ఏ నిర్ణయం తీసుకున్నా, "మాకిష్టం లేదు. మేం ఒప్పుకోం," అనే అధికారం కేంద్ర ప్రభుత్వానికే ఉందని రాజ్యాంగంలోనే మనం రాసుకున్నాం. అలాంటప్పుడు ఇదంతా వృథా కాదా? 2024 ఏప్రిల్ 8న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులో: "మేము కేవలం హోం మంత్రిత్వ శాఖ 2016లో జారీ చేసిన మెమొరండమ్ రూపంలోని మార్గదర్శకాలను అనుసరిస్తున్నాం, అవి మూడు నెలల గడువును సూచించాయి" అని పేర్కొంది. అంటే ఈ కాల పరిమితిని మొదట కేంద్ర ప్రభుత్వమే సూచించింది. అటువంటప్పుడు మళ్ళీ సుప్రీంకోర్టు విచారణ అవసరం ఎందుకు? భారత రాష్ట్రపతి దేశ పాలనలో రాజ్యాంగ అత్యున్నత పదవిలో ఉన్నారు. రాష్ట్రపతి ఎన్నిక కార్యక్రమంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు ఓటింగ్ చేస్తారు. దేశవ్యాప్తంగా అత్యంత విశాలమైన ప్రజాతంత్ర ప్రాతినిధ్యం కలిగి ఉంటుంది. అందుకే ఆ పదవికి గౌరవం. గవర్నర్లను రాష్ట్రపతి ద్వారా ప్రధానమంత్రి, మంత్రివర్గ సిఫార్సు మేరకు నియమిస్తారు. ఇది ఎన్నిక కాదు. వారు చేసే ఎంపిక. ఆయా రాష్ట్రాల్లో గవర్నర్లకు అత్యున్నత పరిపాలనాధికారాలు ఉంటాయి. వాటిని దుర్వినియోగం చేయకూడదు. బాధ్యతాయుతంగా పనిచేయాలి. కానీ ఇది జరగటం లేదు. ఇది కేవలం తమిళనాడు సమస్యేకాదు, ఎన్డీయేతర రాష్ట్రాలన్నిటిలోనూ ఈ సమస్య ఉంది. ఆర్టికల్ 200, 201లో కాల పరిమితులు లేకపోవటం తప్పుగా పరిగణించాల్సిన అవసరం లేదు. కానీ పరిపాలనలో సమయానుకూల నిర్ణయాలు కీలకం. గవర్నర్లు ఈ బాధ్యతను విస్మరించరాదు. తాము సంప్రదాయ పరిపాలనా అధికారం కలిగినప్పటికీ, నిర్ణయాలు ఆలస్యం చేయకూడదు. సుప్రీంకోర్టు తీర్పు అందరు గవర్నర్లకు వర్తిస్తుంది. గవర్నర్ ముఖ్యమంత్రుల మధ్య ప్రతి రాష్ట్రంలోనూ గొడవ ఉండదు. కేంద్రంలో రాష్ట్రాల్లో వేరే పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు ఈ ఆలస్యాలు కావాలని చేస్తున్నట్టు కనపడుతూనే ఉంది. ఈ కారణంగా రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలు చేసుకోలేక పరిపాలన స్తంభించిపోతున్నది. తమిళనాడు వెర్సస్ గవర్నర్ ఆఫ్ తమిళనాడు (2025) కేసులో గవర్నర్ 'పాకెట్ వీటో' వాడుతున్నారని తీవ్ర విమర్శలు వచ్చాయి. 'పాకెట్ వీటో' అంటే బిల్లులను నిరవధికంగా పెండింగ్‌లో ఉంచటం. రాష్ట్రపతి వేసిన ఐదు కీలక ప్రశ్నలు ఇవే: 1) ఆర్టికల్ 200 ప్రకారం గవర్నర్ అధికారాలు న్యాయపరంగా పరిశీలించదగినవేనా? 2) ఆర్టికల్ 361 ప్రకారం గవర్నర్/ రాష్ట్రపతి పూర్తిగా న్యాయ సమీక్షకు అతీతమా? 3) రాజ్యాంగ కాలపరిమితి లేకపోతే గవర్నర్ బిల్లుపై నిర్ణయం తీసుకోవడం ఏ విధంగా జరగాలి? 4) ఆర్టికల్ 201 ప్రకారం రాష్ట్రపతి చేసే నిర్ణయాలు న్యాయపరంగా సమీక్షించదగినవేనా? 5) ఆర్టికల్ 201 ప్రకారం బిల్లులపై రాష్ట్రపతికి గడువు విధించవచ్చా? ఉందనుకుంటే సుప్రీంకోర్టు గడువులు ఇవ్వవచ్చా? రకరకాల అనుమానాలు: 1) ఆర్టికల్ 200 ప్రకారం గవర్నర్‌కి నిర్ణయాల విచక్షణాధికారాలు ఉన్నాయా? గవర్నర్ రాష్ట్ర కేబినెట్ సలహా మేరకే పనిచేయాలా? అప్పుడు రాష్ట్రపతి సుప్రీంకోర్టు సలహా తీసుకోవచ్చా? 2) ఆర్టికల్ 142 ప్రకారం కోర్టులు గవర్నర్/ రాష్ట్రపతిని తొలగించే ఆదేశాలు ఇవ్వగలవా? 3) గవర్నర్ అంగీకారం లేకుండా రాష్ట్ర శాసనసభ ఆమోదించిన చట్టం చట్టబద్ధమా? 4) ఈ అంశంపైన ఆర్టికల్ 145(3) ప్రకారం కనీసం ఐదుగురు న్యాయమూర్తులతో రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటు చేయాల్సిన అవసరముందా? 5) ఆర్టికల్ 131 ప్రకారం ఒరిజినల్ సూట్ లేకుండా కేంద్రం రాష్ట్రాల మధ్య విభేదాలను సుప్రీంకోర్టు పరిష్కరించగలదా? న్యాయమూర్తి పార్థివాలా అభిప్రాయం ప్రకారం గవర్నర్‌కు ఒక బిల్లు వచ్చాక... మూడు మార్గాలు మాత్రమే ఉంటాయి. ఒకసారి బిల్లు తిరిగి శాసనసభకి పంపి, అదే రూపంలో తిరిగి వస్తే రాష్ట్రపతికి పంపించే హక్కు గవర్నర్‌కు ఉండదు. ఆయన సూచనల మేరకే మార్పులు జరిగితే తప్ప. గవర్నర్ లేదా రాష్ట్రపతి బిల్లులపై జాప్యం చేస్తే ఆ ప్రభుత్వాలు కోర్టులో మాండమస్ రిట్ వేయవచ్చు. బిల్లుల ఆమోదంపై సుప్రీంకోర్టు తీర్పు దిశను సూచించినప్పటికీ, తుది స్పష్టత కోసం రాజ్యాంగ ధర్మాసనం అవసరమే. కానీ ఆర్టికల్ 143 ప్రకారం, సుప్రీంకోర్టు ఇచ్చే సలహాను ప్రభుత్వం పాటించాల్సిన అవసరం లేదు. ఈలోగా మంత్రిత్వ శాఖల ఆమోదానికి పంపిన బోలెడు బిల్లులు ఎక్కడివక్కడే ఆగిపోతాయి. ఇది ప్రజల పాలనపై హక్కును దారుణంగా ఉల్లంఘించటమే.

# సత్యాసత్యాలుజి




పాకిస్తాన్‌పై భారత్ చేసిన దాడిలో భారత వైమానికదళానికి కూడా నష్టం జరిగిందని చౌహాన్ ఒప్పుకున్నారు. విమానాలు కోల్పోయిన విషయంపై స్పష్టత ఇవ్వకపోయినా, వ్యూహాలను మెరుగుపరచామంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్‌పై ఇటీవల జరిపిన దాడిలో భారత వైమానికదళానికి కూడా నష్టం వాటిల్లిందని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) అనిల్ చౌహాన్ అంగీకరించారు. భారత్‌కు చెందిన ఆరువిమానాలను కూల్చేశానని పాకిస్థాన్ చెప్పడం శుద్ధ అబద్ధమని అంటూనే, ఎన్ని విమానాలను భారత్ కోల్పోయిందో ఇదమిత్థంగా చెప్పకుండా త్రిదళాధిపతి ఈ యుద్ధానికి సంబంధించి కొన్ని వ్యాఖ్యలు చేశారు. విమానాలు కోల్పోవడం కంటే, ఎందుకు, ఎలా జరిగిందన్న కారణాలు తెలుసుకోవడం ముఖ్యం కనుక, వ్యూహాత్మక తప్పిదాలను సరిదిద్దుకొని, వ్యూహాలను మెరుగుపరుచుకొని అమలు చేశామని అన్నారాయన. ఆదిలో వేసిన ఈ తప్పటడుగులవల్ల ఒనగూరిన నష్టమెంతో చెప్పలేదు కానీ, సరిదిద్దుకున్న అనంతరం పాకిస్థాన్‌ను అద్భుతంగా దెబ్బతీయగలిగామన్నారు. ఎంతో కచ్చితత్వంతో పాక్ స్థావరాలపై దాడులు చేయడంతో వాటిని ఆపాల్సిందిగా ఆ దేశం ప్రాధేయపడిందని ఆయన వివరించారు. చైనా చేయూతతో భారత్‌ను పాకిస్థాన్ గట్టిదెబ్బ కొట్టిందన్న ప్రచారం ఉధృతంగా జరిగిన నేపథ్యంలో, అసలు చైనా సమకూర్చిన రక్షణవ్యవస్థలు సరిగా పనిచేయనేలేదని కూడా ఆయన గాలి తీసేశారు. విపక్షాలకు చౌహాన్‌వ్యాఖ్యలు మంచి మందుగుండు సమకూర్చాయి. మోదీ సర్కారు దేశాన్ని తప్పుదోవపట్టిస్తున్నదనీ, గుట్టు విప్పడం లేదు, నిజం చెప్పడం లేదు అంటూ ఆదినుంచీ ఆగ్రహిస్తున్న విపక్షాలు ఇప్పుడు మళ్ళీ పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలను డిమాండ్ చేస్తున్నాయి. ఎన్ని విమానాలు?, ఏమిటవి అన్న ప్రశ్నలతో పాటు చాలా అనుమానాలు నివృత్తిచేసుకోవాలని, అమెరికా అధ్యక్షుడు ఒకటికి పదిసార్లు వాణిజ్యం బూచి చూపి తానే యుద్ధం ఆపానంటూ బల్లగుద్దుతున్న సంగతీ మాట్లాడుకోవాలని అవి అంటున్నాయి. కాల్పుల విరమణ ఒప్పందంలో ఉన్నదేమిటో జనానికి తెలియనక్కరలేదా? అన్నది మంచిప్రశ్న. ఇప్పటివరకూ పొరుగుదేశం చెబుతున్న గొప్పలను, లెక్కలను సహజంగానే నమ్మకపోవడంతో పాటు, అంతర్జాతీయ మీడియానూ, రక్షణరంగ విశ్లేషణలను సైతం భారతీయులు అనుమానించారు. పాక్‌మీద ప్రేమతో పాశ్చాత్యదేశాలన్నీ అసత్యాలు ప్రచారం చేస్తున్నాయని భావించారు. కానీ, యుద్ధం ముగిసిన మూడువారాల తరువాత చౌహాన్ చేసిన వ్యాఖ్యలు ఆశ్చర్యంతో పాటు కీలకమైన ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. యుద్ధం అన్నాక నష్టాలు సహజం అని అప్పట్లో ఎయిర్‌మార్షల్ భారతి, ఇప్పుడు చౌహాన్ ప్రత్యేకంగా ఉద్ఘాటించాల్సిన అవసరం ఏమీ లేదు. పోరాటంలో నెగ్గడంతో పాటు, పోగొట్టుకోవడం కూడా ఉంటుందని సామాన్యుడికి సైతం తెలుసు. అయితే, ఐదువిమానాలను కూల్చినట్టుగా పాక్ తొలిరోజునే చేసిన ప్రకటనను వమ్ముచేయడానికి కాబోలు, వాయుసేన పైలట్లందరూ సురక్షితంగా తిరిగివచ్చారని చెప్పి వైమానిక నష్టాలేమీ జరగలేదన్నట్టుగా ఎయిర్‌మార్షల్ దేశప్రజలకో అభిప్రాయాన్ని కలిగించారు. సరికొత్త ఒప్పందంతో, ఫ్రాన్స్‌నుంచి మరింత ఖరీదుకు కొనుక్కున్న రాఫెల్‌కు అప్రదిష్ట రాకూడదన్న జాగ్రత్త అందులో ఉండివుండవచ్చు. ఇప్పుడు సీడీఎస్ చౌహాన్ పాకిస్థాన్ అంటున్న స్థాయిలో కాకున్నా నష్టం అధికంగానే సంభవించిందని తేల్చేశారు. యుద్ధకాలంలో పాక్ పని అయిపోయిందంటూ ఎన్నిరకాల ప్రచారాలు జరిగాయో, అందులో బీజేపీ నాయకులు ఎంత ముందున్నారో అందరికీ తెలుసు. ఆ ఉద్వేగాల మధ్య, మరోపక్క పాకిస్థాన్ దీనికి ప్రతిగా, ప్రతీకారంగా మరింత విషప్రచారం సాగించిన నేపథ్యంలో, వాస్తవిక స్థితిని చెప్పడానికి సైన్యం కత్తిమీద సాముచేయాల్సివచ్చింది. అయితే, సత్యాన్ని దాచడంవల్లనో, అర్ధసత్యాలు చెప్పడం వల్లనో అసత్యప్రచారాలను వమ్ముచేయడం సాధ్యంకాదు. దేశం కోసం ప్రాణాలకు తెగించిపోరాడే సైన్యానికి రాజకీయాలతో నిమిత్తం లేదు కనుక, ఉన్నదివున్నట్టు చెప్పడానికి ఏ దశలోనూ సందేహించనక్కరలేదు. ఈ యుద్ధంలో పాకిస్థాన్‌కు తీరని నష్టం చేశామని, ఉగ్రస్థావరాలను కుప్పకూల్చి ఒక కొత్త లక్ష్మణరేఖ గీశామన్నది వాస్తవం. జాగ్రత్తగానైనా కొన్ని నిజాలు విప్పినందుకు చౌహాన్‌ను అభినందించాల్సిందే. అయితే, మూడువారాల తరువాత కూడా అది 145కోట్లమంది దేశప్రజల సమక్షంలో గాక, కఠినమైన ప్రశ్నలు, విశ్లేషణలు ఎదుర్కొనే సందర్భంలో, ఒక విదేశీ వేదికమీద జరగడం కాస్తంత అసంతృప్తిని కలిగిస్తున్న మాట నిజం.

# అనుమానాస్పద మరణం వెనుక ప్రేమ తగాధ నేనా...?



పురుగుల మందు తాగాడా? లేక ప్రియురాలే తాపిందా?



**వెల్దుర్తి నవంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** వెల్దుర్తి మండల పరిధిలోని గుంటుపల్లె రైతు గొల్ల సుధాకర్ (40) శుక్రవారం ఉదయం హైవే%-%44 లద్దగిరి క్రాస్ సమీపంలోని పొలాల్లో అనుమానాస్పద పరిస్థితుల్లో మృతిచెందాడు. ఘటన తీరు, ప్రియురాలి హాజరు, కుటుంబ సభ్యుల అనుమానాలతో కేసు మరింత క్లిష్టతరమవుతోంది. అక్రమ సంబంధమే మరణానికి కారణమా?సుధాకర్‌కు గ్రామానికే చెందిన ఒక మహిళతో అక్రమ సంబంధం ఉండేదని గ్రామస్తులు, పోలీసులు తెలిపారు. అదే మహిళ పోలీస్ స్టేషన్కు వెళ్లి "సుధాకర్ హైవే దాటి గోకులపాడు రోడ్డువైపు కొన ఊపిరితో ఉన్నాడు"అని పిర్యాదు చేయడంతో పోలీసులు సంఘటనాస్థలికి చేరుకున్నారు. బనియన్ డ్రాయర్ తోనే పొలాల్లో పడి ఉన్న స్థితి సుధాకర్‌ను బనియన్, డ్రాయర్‌తోనే పొలాల్లో పడి ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. 108 వాహనంలో సీహెచ్సీకి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కుటుంబ సభ్యుల తీవ్ర ఆరోపణలు భార్య, ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్న సుధాకర్ మృతదేహాన్ని చూసి బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు. "ఆ మహిళ పిలిపించకపోయి ఉంటే ఇలా జరిగేదే కాదు" అని వారు సందేహాలు వ్యక్తం చేశారు. ప్రియురాలి వివరణలో అంతుచిక్కని అంశాలు సుధాకర్‌తో చివరిసారిగా ఉన్న ఆ మహిళ ఆసుపత్రి వద్ద కనిపించడం, "బ్యాంకు పనిమీద వెల్దుర్తికి వచ్చాను ఆయన ఫోన్ చేసి పిలిచాడు" అని చెప్పడం గ్రామంలో మరింత చర్చకు దారితీసింది. తగాదా తరువాత పురుగుల మందు తాగాడా? లేక ప్రియురాలి 'తాపీ' మరణానికి దారితీసిందా? సంధర్భ వివరాలు, శరీరంపై గాయాలు లేకపోవడం, ఒక్కసారిగా కుప్పకూలిన తీరు పోలీసులకు కొత్త అనుమానాలు కలిగిస్తున్నాయి. పురుగుల మందు విష ప్రభావమా? గుండెపోటా? లేక వేరే కారణమా? ప్రియురాలితో జరిగిన వాదన ఈ మరణానికి దారితీసిందా? అన్నది దర్యాప్తు ఫోకస్‌గా మారింది. పోస్టుమార్టమే కీలకం మృతదేహాన్ని పోస్టుమార్టంకు పంపిన పోలీసులు 'రసాయన పరీక్షలతో అసలు కారణం వెలుగులోకి వస్తుంది. ప్రతి కోణంలో విచారణ కొనసాగుతోంది" అని తెలిపారు. గ్రామంలో చర్చలు ఆగడం లేదు ఈ మరణం ప్రేమ సంబంధం నేపథ్యంలో చోటు చేసుకోవడంతో గ్రామంలో అనుమానాలు మరింత గా పెరిగాయి "ఇది సహజ మరణం కాదు ఏదో జరిగిందే" అని గ్రామస్తుల అభిప్రాయం. సుధాకర్ మృతి వెనుక ఉన్న నిజం ఏమిటన్నది పోస్టుమార్టం నివేదికే తుది సమాధానం ఇవ్వనుంది.

## శ్రీ భాషితలో చిల్డ్రన్స్ డే సంబరాలు

-అకాడమిక్ ఎక్స్ లెన్స్ అవార్డ్స్ ప్రధానోత్సవం, సంస్కృతిక కార్యక్రమాలు..

-క్షత్రియ ఫంక్షన్ హాల్ లో..







**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణంలోని క్షత్రియ ఫంక్షన్ హాల్ లో శ్రీ భాషిత పాఠశాల కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ ఆధ్వర్యంలో శుక్రవారం బాలల దినోత్సవం, మరియు ఒలంపియాడ్, అకాడమిక్ ఎక్సెన్స్ మెడల్స్ ను విద్యార్థులకు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బాలల దినోత్సవం పిల్లల సృజనాత్మకత, మరియు అభ్యసన పట్ల ఆసక్తిని వేడుకగా జరుపుకునే రోజని, విద్యార్థుల విజయాలు పాఠశాలకు గర్వకారణం అన్నారు. పాఠశాల కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ మాట్లాడుతూ బాలల దినోత్సవం (చిల్డ్రన్స్ డే) ను నెహ్రూ జన్మదినం రోజు జరుపుకుంటామని అన్నారు. చిల్డ్రన్స్ డే కాకుండా 2024-25 అకాడమిక్ ఎక్స్లెన్స్, ఒలంపియాడ్ మెడల్స్ విద్యార్థులకు ఇవ్వడం జరిగిందన్నారు. విద్యార్థులలో ఆనందం, ఉల్లాసం కలిగించడానికి, సృజనాత్మకను బయటకి తీయడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. శ్రీ భాషిత విద్యార్థులు ఒలంపియార్డులో సాధించిన విజయాలు పాఠశాల ప్రతిష్టను మరింత పెంచాలని, అంతే కాకుండా ప్రతి విద్యార్థి తమలక్షాలను చేరుకోవడానికి నిరంతరం ప్రోత్సహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అనాధగా మారిన భార్య ముగ్గురు పిల్లలు

-మృతిపై వ్యక్తమవుతున్న పలు అనుమానాలు..?

-జార?ండ్ నుండి వచ్చి-ఆర్మూర్లో మృతి చెంది..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో నిర్మాణం అవుతున్న ఇంట్లో పని చేస్తుండగా అల్యూమినియం పట్టి హై వోల్టేజ్ పవర్ ఉన్న కరెంటు తీగలకు తగలడంతో కరెంట్ షాక్ కు గురయ్యాడు వెంటనే ప్రభుత్వాసుపత్రికి తరలించే లోగా మార్గమధ్యంలో జార?ండ్ రాష్ట్రానికి చెందిన డైలీ లేబర్ పాలిత కుమార లహరి (35) గురువారం మృతి చెందాడు. ఇతనికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. వివరాల్లోకి వెళితే హౌసింగ్ బోర్డ్ లో ఇంటి నిర్మాణం సమయంలో విద్యుత్ శాఖ అధికారుల అనుమతి తీసుకొని హై పవర్ ఓల్టేజీ తీగలకు పవర్ను హాఫ్ చేయించి పనులు చేయాలి. బిల్డర్ తగు జాగ్రత్త చర్యలు తీసుకోకుండానే పనులు చేయడంతో ఒక కుటుంబం వీధిన పడింది. దీంతో భార్య ముగ్గురు పిల్లలు అనాధగా మారారు.

**బిల్డర్ను తప్పించేందుకు హైడ్రామ**

కరెంట్ షాక్కు గురైన బంధువులతో మాట్లాడి బిల్డర్ను తప్పించేందుకు యత్నిస్తున్నట్లు తెలిసింది..? మృతుడు కుమార లహరి బంధువులకు బిల్డర్ ఎర వేసి ఎలాగైనా కేసులో నుండి బయటపడాలని చూస్తున్నట్లు సమాచారం.

## సిద్దెల రవి కి ఉత్తమ లెక్చరర్ అవార్డు




**భద్రాచలం, నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** మైనార్టీ గురుకుల సొసైటీ అందిస్తున్న జాతీయ విద్య దినోత్సవం 2025 వేడుకల సందర్భంగా స్థానిక భద్రాచలం మైనారిటీ గురుకులంలో కామర్స్ లెక్చరర్ గా విధులు నిర్వర్తిస్తున్న ప్రముఖ విద్యావేత్త , అంబేద్కర్ జాతీయ ఫెలోషిప్ అవార్డ్ గ్రహీత సిద్దెల రవి కి 2025 ఉత్తమ లెక్చరర్ (బెస్ట్ లెక్చరర్) అవార్డు రావడం జరిగింది.విధుల పట్ల అంకితభవం, చక్కని క్రమశిక్షణ, సమయపాలన పాటిస్తూ, విద్యార్థులతో మమేకమై సరళమైన మార్గంలో పాఠాలు బోధిస్తూ, విధులలో చేరిన నాటి నుండి వంద శాతం ఉత్తీర్ణత అందించడంతో పాటు, తల్లిదండ్రులతో స్నేహ సంబంధం పెంచుకుంటు ప్రతి సంవత్సరం కొత్తగా విద్యార్థులను అడ్మిషన్ చేయించడంలో కీలక పాత్ర పోషించి, అన్ని విషయాల్లో సొసైటీ సెక్రటరీ మరియు అధికారుల ఆదేశాలకు అనుగుణంగా తాను పనిచేస్తున్న కాలేజీకి, మంచిపేరు ,గుర్తింపు రావడంలో చేసిన కృషికి గాను, తెలంగాణ మైనార్టీ గురుకుల సొసైటీ సెక్రటరీ ఆదేశాల మేరకు 2025 మైనారిటీ డే మరియు 2025 జాతీయ విద్య దినోత్సవం సందర్భంగా బెస్ట్ లెక్చరర్ అవార్డు రావడం జరిగింది.భద్రాచలం మైనారిటీ గురుకులంలో జరిగిన వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే, తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా మైనారిటీ పెద్దలు, ప్రిన్సిపాల్ రాజ సమ్మయ్య ,తల్లిదండ్రుల సమక్షంలో సిద్దెల రవి కి ఈ అవార్డు అందించి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ అధ్యక్షులు మునాఫ్, సెక్రటరీ జానీ, అబ్దుల్ రహమాన్, వజీర్, బాబా అబ్దుల్లా, భాజీ, మహమూద్, దావూద్, గౌస్ పాషా, రఫీ, హస్సేన్, తల్లిదండ్రులు,లెక్చరర్స్ ,టీచర్స్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని సిద్దెల రవి కి శుభాకాంక్షలు తెలిపారు.తమ సేవలను గుర్తించి, ఈ అవార్డు అందించిన సెక్రటరీ షఫీ ఉల్లా, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి సంజీవ రావు, ప్రాంతీయ స్థాయి పర్యవేక్షకులు (ఆర్. ఎల్. సి) ఏం జే అరుణ కుమారి, ప్రిన్సిపాల్ రాజ సమ్మయ్య లకు సిద్దెల రవి తన వినమ్ర కృతజ్ఞతలు తెలిపారు.

## స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయం వారోత్సవాలు...!!



**నల్గొండ నవంబర్ 14 (అఖండ భూమి న్యూస్):** ఈరోజు నల్లగొండ జిల్లా కేంద్రం కేంద్రం లో నీ స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయం వారోత్సవాలు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ రంగనాథన్ గారికి పండిత్ జవహర్లాల్ నెహ్రూ గారికి పూలమాలవేసి ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయం చైర్మన్ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు గుమ్మలమోహన్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూడి రమేష్,ఒంగోలు లక్ష్మయ్య మాజీ జెడ్పిటిసి,పెరికి అంజయ్య కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికారం ప్రతినిధి,పిల్లి రమేష్,తదితరులు పాల్గొన్నారు...

## అంగన్వాడీ కేంద్రంలో బాలల దినోత్సవ వేడుకలు....



**ఆలేరు నవంబర్ 14. (అఖండభూమి న్యూస్):** అభం శుభం తెలియని పసి మనసులు పూతోటలో అప్పుడే పరిమళించిన పువ్వులు అని ఆలేరు అంగన్వాడి ఉపాధ్యాయురాలు మోరిగాడి అను శ్రీ అన్నారు. శుక్రవారం నాడు జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా పాలేరు మున్సిపల్ కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలలో బాలల దినోత్సవ వేడుకలను జరుపుకొని చిన్నారులకు శుభాకాంక్షలు తెలపడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. మనదేశంలో ప్రతి సంవత్సరం నవంబర్ 14న బాలల దినోత్సవాన్ని జరుపుకుంటామని తెలిపారు. నేటి విద్యార్థులే రేపటి భవిష్యత్తు నిర్మాతలు అని చెప్పారు. బాలల దినోత్సవ వేడుకల సందర్భంగా చిన్నారులను వివిధ రూపాలలో తయారు చేయడం కనువిందుగా మారింది....

## వాహనాల తనిఖీ...



**వెల్దుర్తి నవంబర్ 15 (అఖండ భూమి న్యూస్):** వెల్దుర్తి పట్టణ సమీపాన జాతీయ రహదారి 44 నందు శుక్రవారం సిఐ యుగంధర్, ఎస్సై నరేష్ లతో కలిసి వాహనాలను తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైవింగ్ లైసెన్స్, ఓవర్ లోడింగ్, ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు. జాతీయ రహదారి నందు స్పీడ్ బ్రేకర్ల దగ్గర నెమ్మదిగా వెళ్లాలని సూచించారు. లేనిపక్షంలో తటపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. ఈ తనిఖీలలో భాగంగా ద్విచక్ర వాహనాలకు జరిమానా విధించారు. ద్విచక్ర వాహనదారులు ట్రాఫిక్కు ఇబ్బందులు కలిగించి ప్రమాదాలకు గురి చేస్తే చట్టపరమైన కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559